# సూర్య

జాతీయ తెలుగు దినపత్రిక

తెలుగు

CIRCLEATED IN KURNOOL HYDERABAD AMARAVATHI, TIRUPATI, SPSR NELLORE PRAKASHAM, YSR KADAPA, PRAKASAM,ANANTAPUR ,VIJAYAWADAGUNTUR ,VISAKHAPATNAM,EASTGODAVARI, | ఎడిటర్ : యన్.మహేశ్వరరెడ్డి | శనివారం 03 మే, 2025 | సంపుటి : 04 / సంచిక : 90/ పేజీలు : 8 / వెల : రూ.5/-




భారత్‌పై పాక్ భారీ కుట్ర! యుద్ధం చేతకాక.. సైబర్ ఎటాక్‌తో..

## అమరావతి.. రాష్ట్రానికే కాదు.. దేశానికే..

# తలమానికం..!!

- దివిసీమ తుపానులా అమరావతిని వైకాపా తుడిచేసింది
- అమరావతి రైతులు గత ఐదేళ్లుగా నలిగిపోయి.. లాఠీ దెబ్బలు తిన్నారు
- అమరావతి ఐదు కోట్ల మందికి సంబంధించిన హబ్...
- దేశమే తన కుటుంబంగా మోదీ భావిస్తున్నారని కొనియాడారు
- అమరావతి పునఃప్రారంభానికి విచ్చేసిన ఆయనకు చేతులెత్తి నమస్కరిస్తున్నా..
- ధర్మయుద్ధంలో అమరావతి రైతులే విజయం సాధించారు
- రాజధాని రైతుల పోరాటానికి శిరస్సు వంచి నమస్కరిస్తున్నా..
- అమరావతి రైతుల త్యాగాలను మరిచిపోలేం..
- రాజధాని నిర్మించి అమరావతి రైతుల రుణం తీర్చుకుంటాం..
- అమరావతి ప్రపంచ స్థాయి సర్వశ్రేష్ఠ రాజధానిగా ఆవిర్భవిస్తుంది
- అమరావతికి సహకరిస్తున్న మోదీకి ధన్యవాదాలు
- భవానీ మాత మోదీని మరింత శక్తిమంతున్ని చేయాలి : పవన్

**అమరావతి:** అమరావతి రైతులు గత ఐదేళ్లుగా నలిగిపోయి.. లాఠీ దెబ్బలు తిన్నారని డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్ అన్నారు. అమరావతి పునఃనిర్మాణం సభలో ఆయన ప్రసంగించారు. గతంలో రైతులను కలిసిన పుడు 'మా కన్నీళ్లు తుడిచేదెవరు' అని అడి



గినట్లు గుర్తు చేసుకున్నారు. అమరావతి ఐదు కోట్ల మందికి సంబంధించిన హబ్ అని అభివర్ణించారు. దేశమే తన కుటుంబంగా మోదీ భావిస్తున్నారని కొనియాడారు. అమరావతి పునఃప్రారంభానికి విచ్చేసిన ఆయనకు చేతులెత్తి నమస్కరిస్తున్నట్లు చెప్పారు. "దివిసీమ తుపానులా గత ప్రభుత్వం అమరావతిని తుడిచేసింది. ధర్మయుద్ధంలో అమరావతి రైతులే

..2వ పేజీలో

## వంద పాకిస్థాన్‌లు వచ్చినా భారత్‌ను

# ఏమీ చేయలేరు

### భారత్ వద్ద మోదీ అనే మిస్సైల్ ఉంది

- నమో కొట్టే దెబ్బకు పాకిస్థాన్ దిమ్మ తిరగడం ఖాయం
- భారత గడ్డపై గడ్డి మొక్క కూడా పీకలేరు
- మోదీకి ఏపీ అంటే ప్రత్యేక అభిమానం
- ఏపీ ప్రాజెక్ట్‌లకు ఆమోదం చెబుతూ మద్దతు ఇస్తున్నారు
- 2014లో మనల్ని మెడపట్టి గెంటేశారు
- రాజధాని కూడా లేకుండానే విడిపోయాం
- చంద్రబాబు ఆత్మస్థైర్యం కోల్పోకుండా రాష్ట్రాన్ని నిలబెట్టారు
- చంద్రబాబుపై కోపంతో కొందరు రాజధానిని పక్కనబెట్టారు
- అమరావతికి అండగా ఆంధ్రా ప్రజలంతా నిలబడ్డారు
- ఎన్ని నిర్బంధాలు ప్రయోగించినా తగ్గేదేలే అన్న అమరావతి రైతులు
- గత ప్రభుత్వం దొంగ కేసులు పెట్టి ఎన్ని కుట్రలు చేసినా జై అమరావతి నినాదాలను మాత్రం ఆపలేకపోయింది
- ఆపేదానికి.. పీకేదానికి అమరావతి ఎవరి ఇంట్లోనో పెంచుకున్న మొక్క కాదు..
- జనం గుండెల్లో దాచుకున్న ప్రజా రాజధాని
- రైతులకు శిరస్సు వంచి నమస్కరిస్తున్నా..: లోకేశ్

2లో



**అమరావతి :** ఒక్క పాకిస్థాన్ కాదు.. వంద పాకిస్థాన్‌లు వచ్చినా భారత్‌ను ఏమీ చేయలేరని మంత్రి నారా లోకేశ్ అన్నారు. భారత్ వద్ద మోదీ అనే మిస్సైల్ ఉందన్నారు. అమరావతి పునఃనిర్మాణ సభలో అమరావతి నమో నమః అని రెండు సార్లు అంటూ తన ప్రసంగాన్ని ప్రారంభించారు. "నమో కొట్టే దెబ్బకు పాకిస్థాన్ దిమ్మ తిరగడం ఖాయం.

## అమరావతి.. ఐదు కోట్ల మంది ప్రజల..

# సెంటిమెంట్

ఒక స్వప్నం సాకారం కాబోతోంది : ప్రధాని మోదీ

ఒక స్వప్నం సాకారం కాబోతోందని ప్రధాని మోదీ అన్నారు. అమరావతి పునఃనిర్మాణ పనులు ప్రారంభించిన అనంతరం ఆయన మాట్లాడారు. ఇవి కేవలం శంకుస్థాపలు కావని.. ఏపీ ప్రగతికి, వికసిత్ భారత్‌కు నిదర్శనాలని అన్నారు.

### అమరావతిని ప్రపంచస్థాయి రాజధానిగా నిర్మిస్తాం

### ట్రిపుల్ ఐఆర్ఆర్, ఓఆర్ఆర్‌తో రాజధాని అభివృద్ధి చేస్తాం..

గ్రీన్‌ఫీల్డ్ ఎయిర్‌పోర్టులతో ప్రపంచంలోని అన్ని నగరాలకు అనుసంధానం.

- అమరావతిని ఎడ్యుకేషన్ హబ్‌గా మారుస్తాం...
- బిట్స్ పిలానీ, రతన్‌టాటా ఇన్నోవేషన్ హబ్స్ వస్తున్నాయి.
- అమరావతిని ఏఐ హబ్‌గా మారుస్తాం.
- కేంద్రం సహకారంతో 2027 నాటికి పోలవరం ప్రాజెక్టు పూర్తి.
- నదుల అనుసంధానం పూర్తిచేస్తాం.
- వచ్చే ఏడాదికి భోగాపురం ఎయిర్‌పోర్టు పూర్తి చేస్తాం.
- అమరావతి రైతులు లాఠీదెబ్బలు తిన్నారు..జైలుకు వెళ్లారు
- అమరావతి ఉద్యమకారులందరికీ నా సెల్యూట్.
- 2024 ఎన్నికల్లో ప్రజాతీర్పుతో అమరావతి మళ్లీ ఊపిరి పీల్చుకుంది
- అమరావతి నిర్మాణాన్ని మళ్లీ పట్టాలెక్కించాం.
- 5 కోట్లమంది ప్రజలు నారాజధాని అన్ని గర్వంగా చెప్పుకునేలా చేస్తాం
- వచ్చే మూడేళ్లలో అమరావతి రాజధాని పనులు పూర్తి చేస్తాం.
- ప్రధాని మోదీ ఒక మోడల్
- సంక్షేమం, అభివృద్ధి, స్వయం ఉపాధితో భారత్ వికాసం.
- ప్రధాని మోదీకి వ్యక్తిగతం కన్నా దేశమే ముఖ్యం.
- కులగణన దేశంలో బిగ్ గేమ్‌ఛేంజర్ కాబోతోంది.
- మోదీ నాయకత్వంలో భారత్ గొప్ప దేశంగా అవతరించబోతోంది.
- వైసీపీ పాలనలో ఏపీ పరిస్థితి అగమ్యగోచరం.
- వెంటిలేటర్‌పై ఉన్న ఏపీ ఆర్థిక వ్యవస్థకు..కేంద్రం ఆక్సిజన్ ఇచ్చి ఊపిరిపోసింది
- గత ఐదేళ్లు రాజధాని లేని రాష్ట్రంగా ఏపీని మార్చారు..: చంద్రబాబు

2లో



**అమరావతి:** ఏపీ కలల రాజధాని అమరావతి కేవలం ఒక నగరం మాత్రమే కాదు.. ఐదు కోట్ల మంది ప్రజల సెంటి మెంట్ అని సీఎం చంద్రబాబు అన్నారు. రాష్ట్ర



ప్రజల ఆత్మగౌరవం, ఆత్మవిశ్వాసం, ఆశలు, ఆకాంక్షలకు ఈ నగరమే ప్రతిరూపమన్నారు. ప్రపంచంలో ఎక్కడాలేని విధంగా 29 వేల మంది రైతులు ఏకంగా 34వేల ఎకరాల భూమిని



రాజధానికి పూలింగ్ కింద ఇచ్చారంటే.. దేశానికే కాదు.. ప్రపంచానికే ఇదో చరిత్ర అన్నారు. అలాంటి అమరావతి నగర నిర్మాణం తలపెడితే..

## క్రీడాకారులకు ఏపీ ప్రభుత్వం మరో...

# గుడ్ న్యూస్..!!

### స్పోర్ట్స్ కోటా కింద 421 ప్రభుత్వ పాఠశాల ఉద్యోగాలకు దరఖాస్తులకు ఆహ్వానం

- పలు విద్యాసంస్థల్లో ఉద్యోగాలను ప్రభుత్వం భర్తీ చేయనుంది
- సీనియర్ క్రీడా విభాగంలో మెరిట్ ఆధారంగా ప్రభుత్వం ఎంపిక ప్రక్రియ చేపట్టనుంది
- జిల్లా స్థాయి స్క్రీనింగ్ కమిటీ, రాష్ట్ర స్థాయి ఫైనల్ కమిటీల ద్వారా తుది జాబితాకు ఆమోదం
- క్రీడాకారులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని సూచన
- క్రీడాకారుల 30 ఏళ్ల కల ఈ రోజుతో సాకారమవుతుంది : శాప్ చైర్మన్ రవినాయుడు

**అమరావతి:** మెగా డీఎస్సీలో భాగంగా స్పోర్ట్స్ కోటా కింద 421 ప్రభుత్వ పాఠశాల ఉద్యోగాలకు దరఖాస్తులను ఏపీ ప్రభుత్వం ఆహ్వానించింది. ఈ మేరకు మండల పరిషత్, జిల్లా పరిషత్, మున్సిపల్ కార్పొరేషన్, ఏపీ మోడల్, ఏపీ రెసిడెన్షియల్, ట్రైబల్, సోషల్ వెల్ఫేర్ విద్యాసంస్థల్లో ఉద్యోగాలను ప్రభుత్వం భర్తీ చేయనుంది. క్రీడాకారుల నుంచి దరఖాస్తుల స్వీకరణకు వెబ్‌సైట్‌ను ఏపీ స్పోర్ట్స్ అథారిటీ అధికారులు ప్రారంభించారు. ఇవాళ (మే 2) నుంచి మే 31వ తేదీ వరకూ దరఖాస్తుల స్వీకరణకు ఏపీ ప్రభుత్వం గడువు విధించింది. క్రీడాకారులకు ఈరోజు 10గంటల నుంచి దరఖాస్తులు అందుబాటులో ఉండనున్నాయి. sports.ap.gov.in / sports dsc.apcfss.in వెబ్‌సైట్‌లో దరఖాస్తు చేసుకోవాలని సూచించింది. సీనియర్ క్రీడా విభాగంలో మెరిట్ ఆధారంగా ప్రభుత్వం ఎంపిక ప్రక్రియ చేపట్టనుంది. జిల్లా స్థాయి స్క్రీనింగ్ కమిటీ, రాష్ట్ర స్థాయి ఫైనల్ కమిటీల ద్వారా తుది జాబితాకు ఆమోదం తెలపనుంది. ఈ సందర్భంగా శాప్ చైర్మన్ రవినాయుడు మీడియాతో మాట్లాడారు. క్రీడాకారుల 30 ఏళ్ల కల ఈ రోజుతో సాకారమవుతుందని శాప్ చైర్మన్ రవినాయుడు తెలిపారు. ఏపీలో క్రీడాకారులకు రాత పరీక్ష లేకుండా 3శాతం హారిజంటల్ రిజర్వేషన్‌ను ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు కల్పించారని చెప్పారు. క్రీడాకారులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. క్రీడాకారుల కలను సాకారం చేసిన సీఎం నారా చంద్రబాబునాయుడు, డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్, నారా లోకేష్, మంత్రులకు శాప్ చైర్మన్ రవినాయుడు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు.



క్రీడాకారులకు ఏపీ ప్రభుత్వం మరో గుడ్ న్యూస్ తెలిపింది. మెగా డీఎస్సీలో స్పోర్ట్స్ కోటా కింద ఉద్యోగాలను భర్తీ చేయనుంది. క్రీడాకారుల నుంచి ఉద్యోగాలకు దరఖాస్తులను ఏపీ ప్రభుత్వం ఆహ్వానించింది.

## ప్రధాని మోదీకి మనఃపూర్వక స్వాగతం..

# కేంద్రం సాయం మరువలేనిది

- ఈమేరకు ఆయన 'ఎక్స్' వేదికగా పోస్టు చేశారు
- ఏపీలో ప్రతి పౌరుడికీ ఉద్యోగ, ఉపాధి అవకాశాలు సృష్టించే
- ప్రజా రాజధానిగా అమరావతి ఆవిష్కృతం అవుతుంది
- సంపద సృష్టితో రాష్ట్రానికి ఒక చోదక శక్తిగా నిలబడుతుంది
- ఇందుకు సహకరిస్తున్న ప్రధాని మోదీకి రాష్ట్ర ప్రజల తరఫున కృతజ్ఞతలు

**అమరావతి :** ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర రాజధాని అమరావతి నిర్మాణ పనుల పునః ప్రారంభోత్సవానికి విచ్చేసిన ప్రధాని నరేంద్ర మోదీకి మనఃపూర్వకంగా స్వాగతం పలికిన సీఎం చంద్రబాబు... ఈమేరకు ఆయన 'ఎక్స్' వేదికగా పోస్టు చేశారు. రాష్ట్ర ప్రజల కలల రాజధాని నిర్మాణాన్ని సాకారం చేసేందుకు కేంద్ర ప్రభుత్వం అందిస్తున్న సహకారం మరువలేనిదన్నారు. ఏపీలో ప్రతి పౌరుడికీ ఉద్యోగ, ఉపాధి అవకాశాలు సృష్టించే ప్రజా రాజధానిగా అమరావతి ఆవిష్కృతం అవుతుందని.. సంపద సృష్టితో రాష్ట్రానికి ఒక చోదక శక్తిగా నిలబడుతుందని పేర్కొన్నారు. ఇందుకు సహకరిస్తున్న ప్రధాని నరేంద్ర మోదీకి రాష్ట్ర ప్రజల తరఫున కృతజ్ఞతలు తెలిపారు. ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ప్రజా రాజధాని అమరావతి నిర్మాణ పనులను పునః ప్రారంభిం



చేందుకు రాష్ట్రానికి విచ్చేసిన ప్రధాని నరేంద్ర మోదీకి హృదయపూర్వక స్వాగతం పలికిన డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్... ఐదు కోట్ల ఆంధ్రుల ఆకాంక్షలకు ప్రతిరూపంగా రూపుదిద్దుకుంటున్న ప్రజా రాజధాని పునర్నిర్మాణాన్ని ప్రారంభించినందుకు హృదయ పూర్వక ధన్యవాదాలు తెలిపారు. ఈ మేరకు 'ఎక్స్'లో ఆయన పోస్ట్ చేశారు.

# అమరావతి.. ఐదు కోట్ల మంది ప్రజల సెంటిమెంట్

**(మొదటిపేజి తరువాయి)** గత ఐదేళ్లలో ఎలాంటి విధ్వంసం జరిగిందో చూశామన్నారు.

**మోదీజీ.. ఉగ్రవాదంపై పోరులో మీకు అండగా ఉంటాం...**



అమరావతి పునఃప్రారంభోత్సవ సభలో సీఎం మాట్లాడుతూ.. "ఇవాళ.. ఏపీ చరిత్రలో శాశ్వతంగా లిఖించదగిన రోజు. గతంలో మోదీయే అమరావతి పనులకు శంకుస్థాపన చేశారు. గత ఐదేళ్లు రాజధాని నిర్మాణ పనులు ఆగిపోయాయి. మళ్లీ మోదీ చేతుల మీదుగానే పునఃప్రారంభమవుతున్నాయి. గతంలో మోదీని ఎప్పుడు కలిసినా చాలా ఆహ్లాదకరంగా ఉండేవారు. ఇటీవల కలిసినప్పుడు చాలా గంభీరంగా ఉన్నారు. పహల్గాంలో అమాయక ప్రజలు ప్రాణాలు కోల్పోయారన్న బాధలో ఆయన ఉన్నారు. ఉగ్రవాదంపై పోరులో కేంద్రం తీసుకునే ప్రతి చర్యకూ అండగా ఉంటాం. మోదీకి అండగా ఉంటామని ప్రతిజ్ఞ చేస్తున్నాం. మోదీజీ.. మేమంతా మీకు అండగా ఉన్నాం. వందేమాతరం.. భారత్ మాతాకీ జై అంటూ చంద్రబాబు నినాదాలు చేశారు. ప్రజలతోనూ సీఎం నినాదాలు చేయించారు.

**కులగణనపై మోదీ నిర్ణయం గొప్పది...**

"సరైన సమయంలో.. సరైన నేత దేశాన్ని పాలిస్తున్నారు. ప్రపంచ వ్యాప్తంగా మోదీ నాయకత్వాన్ని ఆమోదిస్తున్నారు. మోదీ అధికారంలోకి వచ్చినప్పుడు భారత ఆర్థిక వ్యవస్థ పదో స్థానంలో ఉండేది. ప్రస్తుతం ఐదో స్థానానికి ఎదిగింది. త్వరలోనే మూడో స్థానానికి చేరుతుంది. 2047 నాటికి ప్రపంచంలోనే అతిపెద్ద ఆర్థిక వ్యవస్థగా భారత్ ఎదుగుతుంది. ఒకవైపు అభివృద్ధి మరోవైపు పేదరిక నిర్మూలనకు మోదీ కృషి చేస్తున్నారు. కులగణన చేయాలని ఇటీవల మోదీ నిర్ణయం తీసుకున్నారు. ఇదో గొప్ప నిర్ణయం" అని ప్రశంసించారు.

**వెంటిలేటర్ పైనుంచి బయటకు వచ్చాం..**

"2024 ఎన్నికల్లో ప్రజలంతా ఓట్లేసి గెలిపించారు. మోదీపై నమ్మకం, తెదేపా, జనసేన కలిసి పనిచేస్తే రాష్ట్రం మొత్తం తిరగబడింది. 93శాతం హిట్‌రేట్ వచ్చింది. మేం అధికారంలోకి వచ్చేసరికి ఆర్థిక వ్యవస్థ అగమ్య గోచరం. ఏం చేయాలో తెలియని పరిస్థితి. నేను నాలుగోసారి సీఎం.. కానీ, ఎటు చూసినా అగాథమే. అలాంటి సమయంలో వెంటిలేటర్‌పై ఉన్న ఆర్థిక వ్యవస్థకు కేంద్రం, వ్యక్తిగతంగా ప్రధాని మోదీ ఆక్సిజన్ ఇచ్చారు. ఇప్పుడిప్పుడే రికవరీ అవుతున్నాం. వెంటిలేటర్ నుంచి బయటకు వచ్చాం.. ఇంకా కొన్నిరోజుల పాటు సహకారం వస్తే ఒక బలమైన ఆర్థిక వ్యవస్థగా ఏపీని రూపకల్పన చేస్తామని హామీ ఇస్తున్నా" అన్నారు.

**ఉద్యమకారులకు నా సెల్యూట్...** అమరావతి కోసం రైతులు వీరోచితంగా పోరాడారు. మీ పోరాటం వల్లే అమరావతి పునః ప్రారంభమైంది. ఇది మీ అందరి విజయం. బాధలు,



అవమానాలు, లాఠీ దెబ్బలు తిన్నారు, జైళ్లకు వెళ్లారు. అయినా వెనకడుగు వేయలేదు.. హ్యాట్సాఫ్. ఇలాంటి ఉద్యమాన్ని నా చరిత్రలో ఎన్నడూ చూడలేదు. మళ్లీ చూస్తానని కూడా నమ్మకంలేదు. అలాంటి ఉద్యమం చేసిన ఉద్యమకారులందరికీ సెల్యూట్ చేస్తున్నా. 2024 ఎన్నికల్లో ఏకపక్షంగా ఇచ్చిన ప్రజాతీర్పుతో అమరావతి మళ్లీ ఊపిరి పోసుకుంది. పది నెలల్లో సవాళ్లను అధిగమించి కేంద్రం సహకారం, మోదీ ఆశీస్సులతో అమరావతి నిర్మాణాన్ని పట్టాలెక్కించాం. ఐదు కోట్ల మంది ప్రజలు నా రాజధాని అమరావతి అని చెప్పుకొనేలా నిర్మిస్తాం" అని సీఎం చంద్రబాబు అన్నారు.

## వంద పాకిస్థాన్‌లు వచ్చినా భారత్‌ను
# ఏమీ చేయలేరు

**(మొదటిపేజి తరువాయి)** భారత గడ్డపై గడ్డి మొక్క కూడా పీకలేరు. మోదీకి ఏపీ అంటే ప్రత్యేక అభిమానం. ఏపీ ప్రాజెక్ట్‌లకు ఆమోదం చెబుతూ మద్దతు ఇస్తున్నారు. 2014లో మనల్ని మెడపట్టి గెంటేశారు. రాజధాని కూడా లేకుండానే విడిపోయాం. చంద్రబాబు ఆత్మస్థైర్యం కోల్పోకుండా రాష్ట్రాన్ని నిలబెట్టారు. చంద్రబాబుపై కోపంతో కొందరు రాజధానిని పక్కనబెట్టారు. అమరావతికి అండగా ఆంధ్రా ప్రజలంతా నిలబడ్డారు" అన్నారు. "ఎన్ని నిర్బంధాలు ప్రయోగించినా అమరావతి రైతులు తగ్గేదే లే అన్నారు. గత ప్రభుత్వం దొంగ కేసులు పెట్టి ఎన్ని కుట్రలు చేసినా జై అమరావతి నినాదాలను మాత్రం ఆపలేకపోయింది. ఆపేదానికి.. పీకేదానికి అమరావతి ఎవరి ఇంట్లోనో పెంచుకున్న మొక్క కాదు.. జనం గుండెల్లో దాచుకున్న ప్రజా రాజధాని. రైతులకు శిరస్సు వంచి నమస్కరిస్తున్నా. అమరావతి అన్ స్టాపబుల్" అన్నారు.

## చంద్రబాబును చూసి నేర్చుకొన్నా..: ప్రధాని మోదీ



నవ్యాంధ్రప్రదేశ్ రాజధాని అమరావతి పునఃప్రారంభ కార్యక్రమం అద్భుతంగా జరుగు తోంది. ప్రధాని నరేంద్ర మోదీ అమరావతి పునః నిర్మాణానికి శంకుస్థాపన చేయనున్నారు. ఈ కార్యక్రమానికి రాష్ట్ర నలు మూలల నుంచి భారీ ఎత్తున ప్రజలు తరలి వచ్చారు.

## అమరావతి.. రాష్ట్రానికే కాదు.. దేశానికే..
# తలమానికం..!!

**(మొదటిపేజి తరువాయి)** విజయం సాధించారు. రాజధాని రైతుల పోరాటానికి శిరస్సు వంచి నమస్కరిస్తున్నా. అమరావతి రైతుల త్యాగాలను మరిచిపోలేం. వారి త్యాగాలకు జవాబుదారీగా ఉంటాం. రాజధాని నిర్మించి అమరావతి రైతుల రుణం తీర్చుకుంటాం. రైతులు భూములు ఇవ్వడం మాత్రమే కాదు.. రాష్ట్రానికి భవిష్యత్‌నిచ్చారు. అమరావతి ప్రపంచ స్థాయి సర్వశ్రేష్ఠ రాజధానిగా ఆవిర్భవిస్తుంది. కేంద్రం, రాష్ట్రంలో ఎన్డీయే ప్రభుత్వాలు ఉండటం వల్ల శరవేగంగా అభివృద్ధి జరుగుతుంది. భవిష్యత్తులో మన విద్యార్థులు బెంగళూరు, హైదరాబాద్ వలస వెళ్లరు. అందరం కోరుకున్నట్లే చంద్రబాబు సీఎం అయ్యారు. ఆయన పాలనా దక్షతతో అమరావతిని అద్భుత రాజధానిగా తీర్చిదిద్దుతాం. అమరావతి రాష్ట్రానికే కాదు.. దేశానికే తలమానికంగా నిలుస్తుంది. అమరావతికి సహకరిస్తున్న మోదీకి ధన్యవాదాలు. భవానీ మాత మోదీని మరింత శక్తిమంతున్ని చేయాలి"అని పవన్ ఆకాంక్షించారు.

## ఏపీ ప్రజలతో కలిసి యోగా డేలో పాల్గొంటా: మోదీ

**అమరావతి:** ఏపీకి గతం కంటే పదిరెట్లు అధికంగా నిధులు కేటాయించామని ప్రధాని మోదీ తెలిపారు. అనేక ప్రాజెక్టులు చేపట్టామన్నారు. అమరావతి పుఃనప్రారంభోత్సవ సభలో ఆయన మాట్లాడుతూ.. జూన్ 21న ఏపీ ప్రజలతో కలిసి యోగా డేలో పాల్గొంటానని చెప్పారు. వచ్చే 50 రోజుల్లో ఏపీలో యోగాకు అనుకూలమైన వాతావరణం కల్పించాలని సూచించారు.

# భారత్‌పై పాక్ భారీ కుట్ర!

### యుద్ధం చేతకాక.. సైబర్ ఎటాక్‌తో..



**పహల్గామ్ ఉగ్రదాడి తర్వాత భారత్–పాకిస్థాన్ మధ్య ఉద్రిక్తతలు పెరిగాయి. పాకిస్థాన్ ప్రేరేపించిన హ్యాకర్లు భారతీయ వెబ్‌సైట్లను లక్ష్యం గా చేసుకుని సైబర్ దాడులు చేస్తున్నారు. 'HOAX 1337', 'నేషనల్ సైబర్ క్రూ' వంటి గ్రూపులు సైనిక, ప్రభుత్వ వెబ్‌సైట్లను లక్ష్యంగా చేసుకున్నాయి.**

పహల్గామ్ ఉగ్రదాడి తర్వాత భారత్, పాకిస్థాన్ మధ్య తీవ్ర ఉద్రిక్తతలు నెలకొన్న విషయం తెలిసిందే. ఏ క్షణమైనా యుద్ధం జరగొచ్చనేలా పరిస్థితులు ఉన్నాయి. అయితే.. ఇండియాతో యుద్ధం చేస్తే కచ్చితంగా ఓడిపోతామని భావిస్తున్న పాక్.. దొంగదారిలో ఇండియాను దెబ్బ తీసేందుకు విశ్వప్రయత్నాలు చేస్తోంది. తాజాగా ఇండియన్ వెబ్‌సైట్స్‌ను హ్యాక్ చేసేందుకు పాకిస్థాన్‌కు చెందిన హ్యాకర్లు ప్రయత్నించినట్లు సంచలన విషయం వెలుగులోకి వచ్చింది. పాకిస్తాన్ ప్రేరేపిత హ్యాకర్ గ్రూపులు కీలకమైన భారతీయ వెబ్‌సైట్‌లను హ్యాక్ చేసేందుకు చేసిన ప్రయత్నాలను భారత సైబర్ భద్రతా సంస్థలు అడ్డుకున్నాయి. 'సైబర్ గ్రూప్ HOAX1337','నేషనల్ సైబర్ క్రూ' వంటి గ్రూపులు సైబర్ దాడుల వెనుక ఉన్నాయి. ఇవి ఆర్మీ పబ్లిక్ స్కూల్ వెబ్‌సైట్‌లు, సైనిక అనుభవజ్ఞుల కోసం హెల్త్‌కేర్ పోర్టల్‌తో సహా సున్నితమైన ప్లాట్‌ఫామ్‌లను లక్ష్యంగా చేసుకున్నాయి. ఈ సైబర్ దాడులతో అధికారులు మరింత అప్రమత్తం అయ్యారు. మరిన్ని సైబర్ దాడులు జరిగే అవకాశం ఉందని కూడా అధికారులు హెచ్చరిస్తున్నారు.

## రేషన్ కార్డు దారులకు గుడ్‌న్యూస్.. జూన్ 1 నుంచి పండగే..!

జూన్ 1 నుంచి రాష్ట్ర వ్యాప్తంగా అన్ని రేషన్ దుఖాణాల్లో సరుకులతో పాటు సబ్సిడీపై కందిపప్పు, ఉచితంగా రాగులు ఇచ్చేందుకు పౌరసరఫరాల శాఖ ఏర్పాట్లు చేస్తోంది. మూడు నెలలకు సరిపడా కందిపప్పు, ఏడాదికి సరిపడా రాగులను సేకరించేందుకు ప్రభుత్వం టెండర్లను ఆహ్వానించింది. రేషన్ కార్డుదారులతో పాటు అంగన్‌వాడీ కేంద్రాల ద్వారా ఐసీడీఎస్ లబ్ధిదారులకు జూన్, జూలై, ఆగస్టు నెలలకు సరిపడేలా 500 కోట్ల విలువైన 47వేల 037 టన్నుల కందిపప్పు, 100 కోట్లకుపైగా విలువైన 25 వేల టన్నుల రాగులు, 43వేల 860 టన్నుల పంచదార సేకరణకు ఈ–ప్రొక్యూర్‌మెంట్ విధానంలో ఎన్‌ఈఎంఏల్ పోర్టల్ ద్వారా టెండర్లు ఆహ్వానించింది. ప్రస్తుతం రాష్ట్రంలో 1.46 కోట్లకుపైగా రేషన్‌కార్డుదారులు ఉన్నారు. వీరందరికీ రేషన్ షాపుల ద్వారా అందించే బియ్యానికి బదులుగా రాగులను ఉచితంగా పొందే అవకాశం కూడా కల్పిస్తున్నారు. వచ్చే నెల నుంచి రేషన్ కార్డుల్లో మార్పు చేర్పులు చేసి ఏటీఎం సైజులో, క్యూఆర్ కోడ్‌తో జారీ చేసేందుకు ఏపీ సర్కారు సిద్ధమవుతోంది. ఇటీవల పౌరసరఫరాల శాఖ మంత్రి నాదెండ్ల మనోహర్ ఈ విషయాన్ని ప్రకటించారు.

# ఈ రోజు చరిత్రలో శాశ్వతంగా నిలిచిపోయే రోజు..

**గత ఐదు సంవత్సరాలు రాజధాని పనులు ఆగిపోయాయి**
**విధ్వంసం జరిగిందని అంటూ ఆవేదన వ్యక్తం**
**ఆ రోజు అమరావతి పనులకు ప్రధాని మోదీ గారు శంకుస్థాపన**
**మళ్లీ ప్రధాని మోదీ గారే పునఃప్రారంభం చేస్తున్నారంటే..**
**దీనికంటే మంచి రోజు చరిత్రలో ఇంకోటి లేదని విజ్ఞప్తి చేస్తున్నాను**
**మోదీకి అండగా ఉంటాం..**
**: ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు**

**అమరావతి రాజధాని పున:ప్రారంభోత్సవం జరిగిన రోజు చరిత్రలో శాశ్వతంగా నిలిచిపోయే రోజని ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు అన్నారు. గత ఐదు సంవత్సరాలు రాజధాని పనులు ఆగిపోయాయని, విధ్వంసం జరిగిందని అంటూ ఆవేదన వ్యక్తం చేశారు.**



అమరావతి రాజధాని పున:ప్రారంభోత్సవం జరిగిన రోజు చరిత్రలో శాశ్వతంగా నిలిచి పోయే రోజని ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు అన్నారు. గత ఐదు సంవత్సరాలు రాజధాని పనులు ఆగిపో యాయని, విధ్వంసం జరిగిందని అంటూ ఆవేదన వ్యక్తం చేశారు. రాజధాని పున: ప్రారంభోత్సవ కార్యక్రమంలో ముఖ్యమంత్రి చంద్రబాబు మాట్లాడుతూ.. ' ఈ రోజు చాలా గొప్ప రోజు. చరిత్రలో శాశ్వతంగా లిఖించదగ్గ రోజు. ఆ రోజు అమరావతి పనులకు ప్రధాని మోదీ గారు శంకుస్థాపన చేశారు. ఐదు సంవత్సరాలు విధ్వంసం జరిగింది. పనులు నిలిచిపోయాయి. మళ్లీ ప్రధాని మోదీ గారే పున:ప్రారంభం చేస్తున్నారంటే.. దీనికంటే మంచి రోజు చరిత్రలో ఇంకోటి లేదని విజ్ఞప్తి చేస్తున్నాను' అని అన్నారు.




**మోదీకి అండగా ఉంటాం..** ఉగ్రవాదం గురించి ముఖ్యమంత్రి చంద్రబాబు స్పందిస్తూ.. ' ముందుగా మీ అందరికీ ఓ విషయం చెప్పాలి. గతంలో మోదీ గారిని ఎప్పుడు కలిసినా.. చాలా ఆహ్లాదకరంగా ఉండేవారు. కానీ, మొన్న అమరావతి కార్యక్రమానికి పిలవడానికి వెళ్లాను. ఆ మీటింగ్ చాలా గంభీరంగా సాగింది. దీనికి కారణం.. 'నా దేశ ప్రజలు ఉగ్రవాదుల దాడిలో చనిపోయారు' అన్న ఆవేదన మోదీ గారిలో చూశాను. ఈ సందర్భంగా మీ అందరి తరపునా ఆయనకు నేనో విజ్ఞప్తి చేస్తున్నాను. ఉగ్రవాదాన్ని అణిచివేయడానికి మోదీ, కేంద్రం తీసుకునే నిర్ణయాలకు మేము అండగా ఉంటాం' స్పష్టం చేశారు.

## క్వాంటం వ్యాలీగా అమరావతి..
# సర్కార్ కీలక ఒప్పందం

**అమరావతిలో భారతదేశపు మొట్టమొదటి, అత్యాధునిక క్వాంటమ్ వ్యాలీ టెక్ పార్క్ నిర్మాణం కానుంది. క్వాంటమ్ కంప్యూటింగ్ మౌలిక సదుపాయాల అభివృద్ధికి ఐబీఎమ్, టీసీఎస్, ఎల్ అండ్ టీలతో ప్రభుత్వం ఎంవోయూ కుదుర్చుకుంది.**

**అమరావతి :** అమరావతిలో క్వాంటం వ్యాలీ ఏర్పాటుకు తొలి అడుగు పడింది. ఈరోజు (శుక్రవారం) ముఖ్యమంత్రి చంద్రబాబు నివాసంలో జరిగిన కార్యక్రమంలో టెక్ దిగ్గజాలు ఐబీఎమ్, టీసీఎస్, ఎల్ అండ్ టీలతో దేశంలోనే తొలి టెక్‌పార్క్‌కు ఏపీ సర్కార్ ఎంవోయూ కుదుర్చుకుంది. 2026 జనవరి 1న తొలి క్వాంటం వ్యాలీ టెక్‌పార్క్ ప్రారంభంకానుంది. క్వాంటం కంప్యూటింగ్ మౌలిక సదుపాయాల అభివృద్ధికి ఐబీఎమ్, టీసీఎస్, ఎల్ అండ్ టీలతో ఒప్పందాలపై సంతకాలు జరిగాయి. క్వాంటం పరిశోధన, ఆవిష్కరణలతో పాటు ఏపీని ప్రపంచ హబ్‌గా అభివృద్ధి చేయడమే లక్ష్యంగా సర్కార్ ముందు సాగుతోంది. అమరావతిలో భారతదేశపు



మొట్టమొదటి, అత్యాధునిక క్వాంటం వ్యాలీ టెక్ పార్క్ నిర్మాణం కానుంది. దేశంలోనే తొలిసారి ఐబీఎం అతిపెద్ద క్వాంటమ్ కంప్యూటర్ 156 క్యూబిట్ హెరాన్ ప్రాసెసర్ కలిగిన 'క్వాంటం సిస్టం 2'ని అమరావతిలో నెలకొల్పనుంది.

**భవిష్యత్ పాలనకు పునాది: చంద్రబాబు**

1990లలో దేశంలో ఐటీ విప్లవానికి ఆంధ్రప్రదేశ్ కీలకంగా నిలిచిందని, ఇప్పుడు దేశంలో క్వాంటం విప్లవానికి కూడా నాయకత్వం వహిస్తోందని సీఎం చంద్రబాబు అన్నారు. ఎంవోయూ అనంతరం సీఎం మాట్లాడుతూ... ఐబీఎం, టీసీఎస్, ఎల్ అండ్ టీతో జరిగిన ఒప్పందం 'ఈ రోజు ఆంధ్రప్రదేశ్‌కే కాదు, భారతదేశానికి కూడా చారిత్రాత్మకం' అని చెప్పుకొచ్చారు. 'క్వాంటం కంప్యూటింగ్' భవిష్యత్ పాలనకు, ఆవిష్కరణలకు పునాది అవుతుందన్నారు. సాంకేతికరంగంలో ఆర్టిఫిషియల్ ఇంటిలిజెన్స్, క్వాంటం కంప్యూటింగ్ వంటి కొత్త అవకాశాలు వస్తున్నాయని, అయితే వాటిని అందిపుచ్చుకోవడం ముఖ్యమని అన్నారు. భవిష్యత్ అవసరాలన్నీ క్వాంటం కంప్యూటింగ్‌పైనే ఆధారపడి ఉంటాయని అందుకే అమరావతిని క్వాంటం వ్యాలీ చేయాలనుకున్నట్టు వెల్లడించారు. సిలికాన్ వ్యాలీ తరహాలో క్వాంటం వ్యాలీగా అమరావతిని తీర్చిదిద్దాలని ఐబీఎం, టీసీఎస్ సంస్థల ప్రతినిధులకు ముఖ్యమంత్రి సూచించారు. హైటెక్ సిటీని 15 నెలల్లో నిర్మించిన అనుభవాన్ని గుర్తుచేస్తూ, క్వాంటమ్ వ్యాలీ తక్కువ సమయంలోనే నిర్మించవచ్చని తెలిపారు. ఇప్పటికే ఎల్ అండ్ టీకి స్థలాన్ని కేటాయించామని, మౌలిక వసతులను అత్యంత వేగంగా అభివృద్ధి చేయాలని అధికారులకు సీఎం ఆదేశించారు. ఇందుకోసం రెండు ప్రత్యేక కమిటీలను ఏర్పాటు చేస్తున్నామని చెప్పారు. ఒక కమిటీ నిర్మాణం పురోగతిని పరిశీలిస్తే, మరొక కమిటీ వ్యవస్థ అభివృద్ధిపై దృష్టి సారిస్తాయన్నారు. ప్రధాన మంత్రి నరేంద్ర మోదీకి త్వరలోనే ఈ ప్రాజెక్టును సవివరంగా తెలియజేయనున్నట్లు ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు తెలిపారు.

**కీలక ఘట్టమన్న టెక్ దిగ్గజాలు..** భారతదేశంలో ఐబీఎం క్వాంటం సిస్టం 2 స్థాపన, దేశ క్వాంటం ప్రయాణానికి కీలక మలుపు కానుందని, ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం – టీసీఎస్‌తో కలిసి పని చేయడం వల్ల క్వాంటం అల్గోరిథం అభివృద్ధి వేగవంతం అవుతుందని ఐబీఎం క్వాంటం వైస్ ప్రెసిడెంట్ జే గాంబెట్టా అన్నారు. క్వాంటం, క్లాసికల్ సిస్టమ్‌లను కలిపిన హైబ్రిడ్ కంప్యూటింగ్ ద్వారా జీవశాస్త్రం, మెటీరియల్స్, క్రిప్టోగ్రఫీ వంటి రంగాల్లో విప్లవాత్మక ఫలితాలు సాధించవచ్చని.. ఇది ఒక కీలక ఘట్టమని టీసీఎస్ సీటీవో డాక్టర్ హారిక్ విన్ అన్నారు. క్వాంటం కంప్యూటింగ్ అనేది రెండో క్వాంటం విప్లవమని, ఈవీ బ్యాటరీల నుంచి ఆర్థిక వ్యవస్థ వరకు దీని ఉపయోగాలు విస్తృతంగా ఉంటాయని ఐబీఎం వైస్ ప్రెసిడెంట్ స్కాట్ క్రౌడర్ అన్నారు. ముఖ్యమంత్రి చంద్రబాబు నాయకత్వంలో టీసీఎస్ తొలిసారి రాష్ట్రంలో డిజిటల్ గవర్నెన్స్‌కు బీజం వేసిందని టీసీఎస్ ప్రతినిధులు వి. రాజన్న, సి.వి. శ్రీధర్ గుర్తు చేశారు. క్వాంటం వ్యాలీ ద్వారా పరిశోధన, అభివృద్ధి మరింత ముందుకు సాగుతుందని చెప్పారు.

## ఏపీకి గ్రహణం వీడింది.. ప్రధాని మోదీ కీలక వ్యాఖ్యలు..

అమరావతి రీలాంచ్‌కు సర్వం సిద్ధమైంది. న్నవరం ఎయిర్‌పోర్ట్‌కు చేరుకున్న ప్రధాని మోదీ.. అమరావతి రీ–లాంచ్‌లో భాగంగా పలు శంకుస్థాపనలకు శ్రీకారం చుట్టనున్నారు. గన్నవరంలో ల్యాండ్ అయిన ప్రధాని మోదీ.. 3:30%్ఃవీ% నుంచి అమరావతి రీలాంచ్ కార్యక్రమంలో పాల్గొంటారు. గన్నవరం ఎయిర్‌పోర్ట్‌లో మోదీ కోసం హెలికాప్టర్లు సిద్దంగా ఉన్నాయి. గన్నవరం నుంచి 4 హెలికాప్టర్ల కాన్వాయ్‌తో అమరావతికి వెళ్లనున్నారు మోదీ. 3:15%్ఃవీ%కి హెలికాప్టర్‌లో అమరావతికి.. 3:25%్ఃవీ%కి సభా వేదికపైకి ప్రధాని మోదీ చేరుకోనున్నారు. ప్రధాని మోదీకి చంద్రబాబు, పవన్, మంత్రులు స్వాగతం పలకనున్నారు. గన్నవరం నుంచి అమరావతి వరకు 8వేలమంది పోలీసులతో భద్రత ఏర్పాటు చేశారు. 3:30 నుంచి 4:45%్ఃవీ% వరకు శంకుస్థాపనలు, ప్రారంభోత్సవాలు, అమరావతి పనులను పునఃప్రారంభించనున్నారు ప్రధాని మోదీ. 5:15%్ఃవీ%కి గన్నవరం నుంచి ఢిల్లీ తిరిగి బయల్దేరి వెళ్లనున్నారు ప్రధాని మోదీ.

## సామాన్యులకు చిక్కనంటున్న
# చింతచిగురు.. @1000/-

ఎన్ని ఆకు కూరలు ఉన్నా చింతచిరుగు రుచే వేరు అన్నట్టు ఉంటుంది. ప్రతి కూరలో ఇమిడిపోయి ఆ కూరకు చక్కని రుచిని అందిస్తుంది. అందుకే సమ్మర్‌లో మాత్రమే దొరికే ఈ చింతచిరుగురుకి డిమాండ్ ఎక్కువ. అందుకే ఈ చింత చిగురు వినియోగదారుల గుండెలో చింతరేపుతోంది. అవును మరి ఏకంగా కిలో చింత చిగురు వెయ్యి రూపాయలు పలుకుతోంది. ఏకంగా మటన్ రేటును దాటి పరుగులు తీస్తోంది. పల్లెల్లో అంత ధర లేనప్పటికీ.. పట్టణాలు, సిటీల్లో మాత్రం చింత చిగురు ధర మండిపోతుంది. ఖమ్మం నగరంలో ఆదివారం కేజీ చింత చిగురు



రూ.వెయ్యి పలికింది. మాములు రోజుల్లో కిలో చింతచిగురు రూ.400 నుంచి రూ.500 మధ్య ఉంటుంది. అయితే ఆదివారం మాత్రం రికార్డు రేంజ్‌లో రూ.వెయ్యి పలకడం గమనార్హం. వామ్మో అదే వెయ్యి రూపాయలు పెడితే.. కేజీ మటన్ వస్తుందిగా అంటూ చాలా మంది వెనక్కి వెటల్లిపోయారు. చింత చెట్ల ఆకులు రాలిపోయాక, కొత్తగా చిగురులు తొడుగుతాయి. తెలుగు రాష్ట్రాల్లో ప్రజలు ఈ లేలేత చింతచిగురును వంటల్లో విరివిగా వాడతారు. చిగురును పప్పులో వేయడంతో పాటు.. మాంసాహార వంటకాల్లో కూడా వేస్తారు. చింత చెట్టు కొమ్మ చివరి వరకు ఎక్కి, ప్రాణాలకు తెగించి చిగురు సేకరిస్తామని విక్రయ దారులు చెబుతున్నారు. సరైన వర్షాలు లేక చిగురు చాలా తక్కువగా దొరుకుతుందని.. అందుకే దీనికి అంత ధర అని అంటున్నారు.

## గీతాంజలి వనంలో వికసించిన
# విద్యా కుసుమాలు

**12మంది కి 500మార్కులు పై బడే**

**మండలంలో ఒక్క గీతాంజలి పాఠశాలకే అది సాధ్యం**

**భాకరాపేట గీతాంజలి కరస్పాండెంట్ గిరి కుమార్ రెడ్డి**


**చిన్నగొట్టిగల్లు మే 02సూర్య న్యూస్:** ఈసారి 2025లో వెలువడిన పదో తరగతి ఫలితాలాల్లో భాకారపేట గీతాంజలి హై స్కూల్ విద్యార్థులు 500మార్కులు పై బడి





సాధించిన 12మంది విద్యార్థులు తో చిన్నగొట్టిగల్లు మండలంలోనే ఏ పాఠశాలకు దక్కని అరుదైన రికార్డును గీతాంజలి పాఠశాల సొంతం చేస్తుందని భాకరాపేట గీతాంజలి కరస్పాండెంట్ గిరి కుమార్ అన్నారు. అంతేకాకుండా భాకరాపేట గీతాంజలి స్కూల్ రెడ్డి చంద్రిక 575 మార్కులు సాధించి మండలంలోనే థర్డ్ ర్యాంక్ ను కైవసం చేసుకుంది. 100% ఉత్తీర్ణతను సాధించి 500 ల మార్కులకు పైగా సాధించిన 12 మంది విద్యార్థులుతో భాకరాపేట గీతాంజలి హై స్కూల్ చిన్నగొట్టి గల్లు మండలంలోనే బెస్ట్ స్కూల్ గా నిలిచింది . వీరిలో, మండలంలో థర్డ్ ర్యాంక్ సాధించిన రెడ్డి చంద్రిక (575) రిత్విక శ్రీ సాయి (564 )యోగిశ్వర్ (552 )రిహాన్ (551) నుశ్రత్ (549) కావ్య (546 )లాస్య( 541) జితేంద్ర (540) సోనీ (521) పల్లవి (520) హర్షిని (514) నిఖిత (502) మార్కులను సాధించిన విద్యార్థులతో చిన్నగొట్టిగల్లు మండలంలోనే భాకరాపేట గీతాంజలి హై స్కూల్ బెస్ట్ స్కూల్ గా నిలిచింది. కరస్పాండెంట్ గిరి కుమార్ రెడ్డి మాట్లాడుతూ పదో తరగతి పరీక్షా ఫలితాలలో 100% ఉత్తీర్ణులైన విద్యార్థులను అభినందిస్తూ ఈ లక్ష్య సాధనకు కృషి చేసిన పాఠశాల యాజమాన్యానికి ఆయన తన ప్రత్యేకమైన అభినందనలు తెలియజేశారు.

## స్వర్ణ రథోత్సవములో శ్రీ స్వామి అమ్మవార్లు

**శ్రీశైలం(దేవస్థానం) మే 02 సూర్య న్యూస్** ఆరుద్ర నక్షత్రాన్ని పురస్కరించుకొని శ్రీ స్వామి అమ్మవార్లు శుక్రవారం స్వర్ణ రథోత్సవాన్ని నిర్వహించబడింది.ఆరుద్రోత్సవంలో





భాగంగా శ్రీ స్వామివారికి మహన్యాస పూర్వక ఏకాదశి రుద్రాభిషేకము, అన్నాభిషేకం విశేష పూజలు నిర్వహించబడ్డాయి. ఈ స్వర్ణ రథోత్సవం ముందుగా విశేష పూజలు నిర్వహించబడ్డాయి. అర్చక స్వాములు లోకా కల్యాణాన్ని కాంక్షిస్తూ సంకల్పాన్ని పఠించారు. అలాగే రధారూడులైన శ్రీ స్వామి అమ్మవార్లకు విశేష పూజలు నిర్వహించబడ్డాయి. అనంతరము ఉదయం ఈ స్వర్ణ రథోత్సవం గంగాధర మండపం నుండి నంది మండపం వరకు తిరిగి గంగాధర మండపం వరకు రథోత్సవాన్ని జరిపించబడ్డాయి. సంప్రదాయ కళల పరిరక్షణలో భాగంగా రథోత్సవంలో పలు కళాకారుల బృందాల కోలాటం, డోలు వాయిద్యము మొదలగు జానపద కళారూపాలు కూడా ఏర్పాటు చేయబడ్డాయి. ఈ స్వర్ణ రథోత్సవంలో డిప్యూటీ కార్యనిర్వాహణాధికారిని వీ. రమణమ్మ, సహాయ కమిషనర్ ఈ.చంద్రశేఖర్ రెడ్డి, ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ నరసింహారెడ్డి, పర్యవేక్షకులు ఎం.మల్లికార్జున, అర్చక స్వాములు, వేద పండితులు, పర్యవేక్షకులు తదితర సిబ్బంది శివసేవకులు పాల్గొన్నారు.

## శ్రీ భగవత్ రామానుజాచార్యుల
# జయంతోత్సవము

**రాయదుర్గం మే 02 సూర్య న్యూస్** దేవుడు అందరి వాడని, సామాన్యులకు స్వర్గం దొరకడానికి నేను నరకానికి పోవడానికైనా సిద్ధం అని చాటి చెప్పి సమానత్వపు





భావనలకు మొట్ట మొదటగా ప్రతిన బూనిన మహోన్నత పురుషుడు శ్రీమద్ భగవత్ రామానుజచార్యుల వారి 1008వ జయంతోత్సవ కార్యక్రమం స్థానిక సంతాన వేణు గోపాల స్వామి దేవాలయంలో శ్రీ వైష్ణవ సమాజం ఆధ్వర్యంలో జరుపుకోవడమైనది. ఈ కార్యక్రమంలో శ్రీ వైష్ణవ సమాజం అధ్యక్షులు ఏపీ శ్రీధర్, కార్యదర్శి దేవరెడ్డిపల్లి రాజేష్ , కోశాధికారి కృష్ణమూర్తి , సభ్యులు సుబ్రహ్మణ్య శర్మ , సింహాద్రి , ఆనంద్ , సంతోష్ , సత్యనారాయణ , అలాగే యాదవ సంఘం అధ్యక్షులు బంగి ఉమా శంకర్ , కార్యదర్శి కేడిమీ బాబు, వైస్ ప్రెసిడెంట్ తిమ్మరాజులు, కోశాధికారి నాగరాజు, సీనియర్ జర్నలిస్ట్ మద్దిలేటి ప్రభాకర్,మరియు శ్రీ వైష్ణవ సమాజ బంధువులు పాల్గొనడం జరిగింది.

## పేకాట శిబిరంపై పోలీసులు దాడి



**కోనసీమ /ఆత్రేయపురం మే 02 సూర్య న్యూస్:** పేకాట శిబిరంపై పోలీసులు దాడి చేశారు. పోలీసులు తెలిపిన వివరాలు ప్రకారం నార్కెట్ మిల్ పాలెం గ్రామ శివారు ఐదుగురు వ్యక్తులు పేకాట ఆడుతున్నారని సమాచారంతో స్థానిక ఆత్రేయపురం ఎస్ఐ రాము వారి సిబ్బందితో మెరుపు దాడి చేసి, అయిదుగురు వ్యక్తులను అదుపులోకి తీసుకున్నారు. అనంతరం వారి వద్ద నుండి 22,500 స్వాధీనం చేసుకుని వారిపై కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై తెలిపారు.

# రాజధాని పునఃనిర్మాణంతో బావితరాలకు బంగారు భవిష్యత్

**జిల్లా టిడిపి అధ్యక్షులు జ్యోతుల నవీన్**

**అమరావతిలో జరిగే ప్రధాని మోది సభకు బయలుదేరిన బస్సులకు జెండా ఊపి ప్రారంభించిన జిల్లా టిడిపి అధ్యక్షులు జ్యోతుల నవీన్**

**జగ్గంపేట మే 02 సూర్యన్యూస్:** రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు చాలా దూరదృష్టి ఉన్న గొప్ప నాయకుడని, ఒక ప్రత్యేకమైన ప్రణాళికలో భాగంగా రాష్ట్ర రాజధాని అమరావతి భావితరాలకు ఉపయోగపడేలా అన్ని సౌకర్యాలు, ప్రపంచ స్థాయి వసతులతో నిర్మాణం చేస్తున్నారని కాకినాడ జిల్లా టిడిపి అధ్యక్షులు జ్యోతుల నవీన్ పేర్కొన్నారు. శుక్రవారం ఉదయం జగ్గంపేట తెలుగుదేశం పార్టీ కార్యాలయం నుండి జగ్గంపేట శాసనసభ్యులు జ్యోతుల నెహ్రూ ఆధ్వర్యంలో అమరావతిలో జరిగే అమరావతి పునర్నిర్మాణ ప్రారంభ సభకు జగ్గంపేట నియోజకవర్గం నుండి 14 బస్సులలో కార్లలోను 800 మంది బయలుదేరి వెళ్లారు. ఈ బస్సులకు కాకినాడ జిల్లా టిడిపి అధ్యక్షులు జ్యోతుల నవీన్ జండా ఊపి ప్రారంభించారు. ఈ సందర్భంగా నవీన్ మాట్లాడుతూ చంద్రబాబు గతంలో హైటెక్ సిటీ వంటి నగరాలను అభివృద్ధి చేశారని తద్వారా ఎన్నో వేల కోట్ల టర్నోవర్ జరిగి వేల మందికి ఉద్యోగ, ఉపాధి కలిగిందన్నారు. మాజీ సీఎం జగన్ పెట్టుబడులు




పెట్టించేందుకు ఆసక్తి కనబరచలేదని, దీంతో రాజధాని లేని రాష్ట్రంగా మిగిలిపోయామన్నారు. అమరావతి రాజధాని అభివృద్ధికి తిరిగి ప్రాణం పోసేలా వ్యవస్థలను పునరుద్ధరించేందుకు లక్ష కోట్ల వ్యయంతో మాస్టర్ ప్లాన్ కూటమి ప్రభుత్వం రూపొందించింది అన్నారు. 65 వేల ఎకరాల్లో 217 కిలోమీటర్లకు 8 లేన్ వెడల్పు, 52 రోడ్లపై 8 వేల కోట్లు పెట్టి రాజధాని అనుసంధాన రహదారులవైపు పరుగులు తీస్తోందన్నారు. రాజధాని అభివృద్ధికి రాష్ట్ర ప్రభుత్వం తీసుకుంటున్న చొరవ అభినందనీయమన్నారు. రాజధానిలో పునర్నిర్మాణ పనులకు రూ.48 వేల కోట్ల వ్యయంతో ప్రణాళికలు రూపొందించార ని తెలిపారు. ప్రాథమికంగా, మొదటి దశలో 15 వేల కోట్ల నిధులు మంజూరు కాగా జాతీయ జర్మనీ డెవలప్మెంట్ బ్యాంకు సహకారంతో 5 వేల కోట్ల నిధులు పొందేందుకు రాష్ట్ర ప్రభుత్వం చర్యలు చేపట్టిందని తెలిపారు. అభివృద్ధిలో భాగంగా రాజధాని నిర్మాణంలో 52 రోడ్ల విస్తరణ పనులు మొదలవడం హర్షించదగ్గ విషయమన్నారు. మాజీ సీఎం జగన్ హయాంలో రాజధానికి కులముద్ర వేసి నిర్వీర్యం చేశారన్నారు. చంద్రబాబు హయాంలో నిర్మించిన అసెంబ్లీ సచివాలయంలో కూర్చుని జగన్ తప్పుడు ప్రచారం చేసేవారన్నారు. ఈరోజు ప్రధాని మోదీ అమరావతి పునర్నిర్మాణ పనులకు శంకుస్థాపన చేయడం హర్షించదగ్గ విషయమని నవీన్ తెలిపారు. ప్రపంచంలో అత్యున్నత రాజధాని నిర్మించే సత్తా ఉన్న నాయకుడు చంద్రబాబు నాయుడు అని నవీన్ ప్రసంశించారు. ఈ కార్యక్రమంలో మారిశెట్టి భద్రం, జీను మణిబాబు, దేవరపల్లి మూర్తి, పాండ్రంగి రాంబాబు, పైడిపాల సూరిబాబు, బస్వా చిన్నబాబు, సర్పంచులు బుసాల విష్ణుమూర్తి, సర్వసిద్ధి లక్ష్మణరావు, తొట్టిపూడి నాగేశ్వరరావు, ఉప్పలపాటి బుల్లి అబ్బులు, బొదిరెడ్ల సుబ్బారావు, రాయి సాయి, మండపాక అప్పన్న దొర, కోడూరి రమేష్ తదితరులు పాల్గొన్నారు.

## ఆ తల్లిదండ్రులకు...
# ఎంత కష్టమొచ్చిందో..!

**దాతల సాయం కోసం ఎదురుచూస్తున్న పేద కుటుంబం**


**ఆపద అనగానే స్పందించిన మణికర్ణిక యువజన సంఘం**

**కిర్లంపూడి మే02 సూర్య న్యూస్ :** రెక్కాడితేగాని డొక్కా డని పేదరికాన్ని అనుభవిస్తున్న ,కిర్లంపూడి మండలం జగపతినగరం గ్రామానికి చెందిన సిహెచ్ లాజర్ కుమారుడు మహేష్ తాటి చెట్టు



పైనుండి జారి కిందన పడిపోవడంతో వెన్నుముక చెయ్యి భాగములు ఇరిగి పోయి మంచానికె పరిమితమయ్యాడు. తల్లి దండ్రులకు ఒక్కడే కొడుకు కావడం వలన అల్లారు ముద్దుగా పెంచుకున్నారు. తండ్రి రిక్షా తొక్కి కుటుంబాన్ని పోసించుకుంటున్న తరుణంలో ప్రమాదం జరగడం వలన దిక్కు తోచని స్థితిలో కుటుంబ పరిస్థితి నెలకొంది, కాకినాడ ప్రైవేట్ హాస్పిటల్ నందు వైద్యం కోసం తీసుకెళ్లగా లక్షల్లో ఖర్చు అవుతుందని తెలియపరిచారు . ఆపరేషన్ చేపించి ఇంటికి తీసుకుని వచ్చారు. ఈ పరిస్థితుల దాతలను అర్థించగా పలు రకాలుగాకొందరు సహాయం అందిస్తున్నారు, విలేకరి వీరబాబు ద్వారా , సోషల్ మీడియాలో పోస్టు ప్రచారం వలన విషయం తెలుసుకున్న జగ్గంపేట గ్రామానికి చెందిన మణికర్ణిక యువజన సంఘం వారు మహేష్ కుటుంబాన్ని సందర్శించి వారికి నెలకు సరిపడా నిత్యవసర సరుకులను మరియు 5000 చెక్కును మహేష్ తల్లిదండ్రులకు అందజేశారు. ఈ సందర్భంగా మణికర్ణిక యువజన సంఘం అధ్యక్షులు గున్నా బత్తుల పూజ అనూష మాట్లాడుతూ మంచి భవిష్యత్తు ఉన్న యువకుడుకు ప్రమాదం జరగడం చాలా దురదృష్టకరమని మహేష్ కు కావలసిన మరి కొన్ని అవసరాల కోసం త్వరలోనే తగినంత సాయం దాతలు ద్వారా అందిస్తామని మణికర్ణిక యువజన సంఘ వ్యవస్థాపకులు గున్నాబత్తుల పూజా అనూష,వ్యవస్థాపక సభ్యులు మొగలంక శ్రీనివాస్ తెలియజేశారు. పూర్తిగా కోలుకునే అవకాశం కోసం వైద్యం నెలలు సంవత్సరాలు చేయించాలని డాక్టర్లు తెలిపారు అందుకోసం అయ్యే ఖర్చు భరించడం తమ బోటి వారికి కష్టమేనని బాధితుడు, కుటుంబ సభ్యులు చెబుతున్నారు. దాతలెవరైనా తమను ఆదుకోవాలనివేదనతో కోరుతున్నారు.

## శ్రీ మృత్యుంజయశ్వర స్వామి ఆలయంలో
# బ్రహ్మోత్సవాలకు అంకురార్పణ




**చౌడేపల్లి మే 02 సూర్య న్యూస్ :** స్థానిక శ్రీ మృత్యుంజయశ్వర స్వామి ఆలయంలో జరగనున్న బ్రహ్మోత్సవాలకు శుక్రవారం అంకురార్పణ జరిగింది ఆలయ ప్రధాన అర్చకుడు రాజశేఖర్ దీక్షితులు ఆధ్వర్యంలో ఉదయాన్నే స్వామివారికి విశేష అభిషేకము అలంకరణ చేసిన తర్వాత గణపతి పూజ అంకురార్పణతో బ్రహ్మోత్సవాలు ప్రారంభమయ్యాయి. స్వామివారి బ్రహ్మోత్సవాలు ఈనెల 2న మొదలై 14వ తేదీతో ముగుస్తుంది. 9వ తేదీ న రథోత్సవం నిర్వహించడం జరుగుతుంది. ఈ బ్రహ్మోత్సవాలకు వివిధ మండలాల నుండి ప్రజలు పాల్గొనున్నారు.

## అమరావతి పునః ప్రారంభోత్సవానికి...
# భారీగా తరలివెళ్లిన కూటమి నేతలు



**మాచర్ల రూరల్ మే 02 సూర్య న్యూస్ :** అమరావతి రాజధాని పునః ప్రారంభోత్సవానికి మాచర్ల మండల పరిధిలోని పలు గ్రామాల నుంచి కూటమి నాయకులు, కార్యకర్తలు భారీగా తరలి వెళ్లారు. బస్సులు, ప్రయివేటు వాహనాల్లో వందలాది మంది అమరావతికి బయలు దేరారు. ముందుగా ఆయా గ్రామాల్లో కూటమి నేతలు ర్యాలీ నిర్వహించారు. జై అమరావతి, జై చంద్రబాబు అంటూ నినాదాలు చేస్తూ కోలాహలం చేశారు. అలాగే మండల పరిధిలోని విజయపురిసౌత్ నుంచి కూటమి నాయకులు, కార్యకర్తలు బస్సులు, కార్లలో అమరావతికి భారీగా తరలివెళ్లారు. ఈ కార్యక్రమంలో విజయపురిసౌత్ టీడీపీ అధ్యక్షుడు బొల్లా వెంకటేశ్వర్లు చౌదరి, ఆడెపుకోటయ్య, సత్తిబాబు, డా.బసివిరెడ్డి, కట్టారాజు, గంటా ధనుంజయ రావు, చంద్ర శేఖర్, సీహెచ్ అప్పలరాజు, అప్పలనర్స, జనసేన కార్యదర్శి చరణ్, రామ్ చంద్, సీహెచ్ అప్పలరాజు, ఊరే మార్క్, పందు, నాగయ్య, కాశీ, బాబు, హాతీరామ్, యాకోబు తదితరులు పాల్గొన్నారు.

## నూతన చిలమత్తూరు మండల పి.డి.ఎస్.యూ
# కమిటీని ఏర్పాటు

**చిలమత్తూరు మే 02సూర్య న్యూస్ :** పిడిఎస్ యూ జిల్లా కమిటీ సభ్యుడు సాయిరాం అధ్యక్షతనశుక్రవారం చిలమత్తూరు మండలం కమిటీ సమావేశం జరిగింది ఈ సమావేశానికి




ముఖ్య అతిథులుగా పిడిఎస్ యూ జిల్లా ప్రధాన కార్యదర్శి బాబావలి జిల్లా ఉపాధ్యక్షులు పవన్ కుమార్ హాజరు కావడం జరిగింది ఈ సమావేశంలో నూతన మండల కమిటీని 15 మందితో ఏర్పాటు చేయడం జరిగింది మండల అధ్యక్ష కార్యదర్శులుగా అవినాష్ జగదీష్ మండల ఉపాధ్యక్షులుగా మంజోజ్ షాహీద్ బాబా మండల సహాయ కార్యదర్శులుగా హేమంత్ నవీన్ 9 మందితో కమిటీ సభ్యులుగా ఎన్నుకోవడం జరిగింది వారు ఈ సందర్భంగా మాట్లాడుతూ రాబోవు రోజుల్లో విద్యార్థులు ఎదుర్కొంటున్న సమస్యలు పరిష్కారానికి మండల వ్యాప్తంగా పోరాటం నిర్వహిస్తామని తెలిపారు, ఈ కార్యక్రమంలో పిడిఎస్ యూ జిల్లా ప్రధాన కార్యదర్శి బాబావలి జిల్లా ఉపాధ్యక్షుడు పవన్ కుమార్ జిల్లా కమిటీ సభ్యులు సాయిరాం పాల్గొన్నారు.

# అడ్డకొండ భూమి నిరుపేదలకు దక్కేవరకు రాజీలేని పోరాటం

**ఆపరేషన్ కగార్ ని వెంటనే ఆపాలి-ఎపి ఆర్ సి ఎస్ జిల్లా ప్రధాన కార్యదర్శి బి. రమేష్ డిమాండ్**

**జగ్గంపేట మే 02 సూర్య న్యూస్ :** మేడే వారోత్సవాల్లో బాగంగా గండెపల్లి మండలం కె గోపాలపురం గ్రామంలో ఎపి ఆర్ సి ఎస్ జిల్లా ప్రధాన కార్యదర్శి బి.రమేష్ జెండాను ఆవిష్కరించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ దేశంలో ఎర్రజెండా నాయకత్వంలో అనేక తిరుగుబాట్లు జరిగాయని భూమి సమస్య ప్రతిపాదికన దున్నే వానికి భూమి అనే నినాదంతో లక్షలాది ఎకరాల భూమిని పీడిత ప్రజలకు పంచిన చరిత్ర ఎర్రజెండాదని ఆయన కొనియాడారు. కె.గోపాలపురం-మల్లిసాల గ్రామాల మధ్యలో ఉన్న సర్వే నెంబరు 353లో గల 508 ఎకరాల ప్రభుత్వ పోరంబోకైన అడ్డ కొండ భూమిని నిరుపేదలకు పట్టాలు మంజూరు చేయాలని ఆంధ్రప్రదేశ్ రైతు కూలీ సంఘం ఆధ్వర్యంలో దశాబ్దాలుగా అనేక పోరాటాలు చేస్తూ కుట్ర కేసులు, దాడులను ఎదుర్కొంటున్న నేటికీ ఈ సమస్య పరిష్కారంలో అధికారులు-పాలకులు చొరవ చూపకపోవడం సిగ్గుచేటని ఆయన విమర్శించారు. ఇప్పటికైనా కూటమి ప్రభుత్వం తక్షణం నిరుపేదలకు పట్టాలు




కేటాయించే విధంగా చర్యలు తీసుకోవాలని ఆయన డిమాండ్ చేశారు.బిజెపి అధికారం చేపట్టాక దేశభక్తి ముసుగులో మెజార్టీ ప్రజలను రెచ్చగొట్టి మైనార్టీ, దళిత,గిరిజనులపై దాడులు చేయిస్తూ,అటవీ సంపదను, ఆదివాసులను కాపాడుతున్న ప్రజా ఉద్యమకా రులపై ఉక్కు పాదం మోపుతూ ఆపరేషన్ కగార్ పేరుతో అడవుల్లో ఆదివాసులను ఊచకోత కోస్తూ అటవీ సంపదను కార్పొరేట్ కంపెనీలకు కట్టబెట్టే ఆలోచనను విరమించుకోవాలని అలాగే ఆపరేషన్ కగార్ ని నిలిపి వెసి మావోయిస్టు పార్టీతో శాంతి చర్చలు జరపాలని ఆయన డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో %ుణుఖ(జ%)రాష్ట్ర కార్యదర్శి కె. సతీష్ ఎపి ఆర్ సి ఎస్ నాయకులు డి. సురేష్ గ్రామ నాయకులు వేమగిరి వెంకటేశులు, కోడి కృష్ణ, లాజరు,పోచమ్మ తదితరులు పాల్గొన్నారు.

# ఆడబిడ్డల భద్రత మన అందరి భాధ్యత -ఎంపీడీఓ గిడ్డయ్య

### కిషోర్ బాలికలభవిష్యత్తు కార్యాచరణకు వేదిక గా మారిన

### వేసవి శిక్షణ కార్యక్రమాలు ....ఐ సి డి ఎస్ సూపర్వైజర్ సుహాసిని


**చిన్నగొట్టిగల్లు మే 02 సూర్య న్యూస్ :** ఆడబిడ్డల భద్రత సామాజిక భాధ్యత అని ఎంపీడీఓ గిడ్డయ్య పేర్కొన్నారు.శుక్రవారం ఎంపీడీఓ గిడ్డయ్య, ఐ సి డి ఎస్ సూపెర్వైజర్ సుహాసిని ల సంయుక్త ఆధ్వర్యంలో చిన్నగొట్టిగల్లు 1 అంగన్వాడీ కేంద్రంలో కిషోర్ వికాసం వేసవి శిక్షణ కార్యక్రమం జరిగింది ఈ కార్యక్రమం మే 2 నుంచి జూన్ 10వ తేదీ వరకు 12 రోజులు శిక్షణ కార్యక్రమం నిర్వహించడం జరుగుతుందన్నారు . 11 నుండి 18 సంవత్సరాలు మధ్య ఉన్న యుక్తవయసు బాలికలకు ఈ శిక్షణ కార్యక్రమంలో అవగాహన కల్పించడం జరుగుతుంది. ఈ శిక్షణ కార్యక్రమాన్ని మండల పరిధిలో ఉన్న యుక్త వయసు బాలికల తల్లిదండ్రులందరూ మీ పిల్లల్ని ఈ శిక్షణ కార్యక్రమానికి హాజరు పరచాలన్నారు ఈ కార్యక్రమం ప్రతి గ్రామపంచాయతీ పరిధిలో మహిళా సంరక్షణ కార్యదర్శులు శిక్షణ ఇస్తారని ప్రతి గ్రామపంచాయతీ పరిధిలో కూడా జరుగుతుందన్నారు.ఈ 12 రోజుల శిక్షణా కార్యక్రమంలో లైంగిక వేధింపులు బాల్యవివాహాల నిర్మూలన మానవ అక్రమ రవాణా నిర్మూలించడానికి మొదలగు అంశాలపై కిశోర బాలికలకు అవగాహన కల్పించడం జరుగుతుందన్నారు ఈ కార్యక్రమాన్ని అందరూ సద్వినియోగం చేసుకోవాలని కోరారు.ఈ కార్యక్రమంలో ఈవోపీఆర్డి సోమశేఖర్ రెడ్డి హెల్త్ సూపర్వైజర్ వసంత ఐసిడిఎస్ సూపర్వైజర్ సుహాసిని మహిళా సంరక్షణ కార్యదర్శులు అంగన్వాడీ టీచర్స్., కిషోర్ బాలికలు తదితరులు పాల్గొన్నారు.



### జక్కంపూడి విజయలక్ష్మి శుభాకాంక్షలు తెలిపిన

# తోట రామకృష్ణ

**తాళ్లపూడి మే 02 సూర్య న్యూస్ :** అమలాపురం పార్లమెంట్ పరిశీలకులుగా జక్కంపూడి విజయలక్ష్మి నియమితులైన సందర్భంగా రాజమండ్రి స్వగృహం లో మర్యాద పూర్వకంగా కలిసి పుష్పగుచ్చం ఇచ్చి శుభాకాంక్షలు తెలియచేసిన వైఎస్ఆర్సీపీ పార్టీ తూర్పు గోదావరి జిల్లా మాజీ ప్రచార కమిటీ అధ్యక్షులు తోట రామకృష్ణ, జిల్లా పార్టీ మాజీ ఉపాధ్యక్షుడు గండ్రోతు సురేంద్ర, జిల్లా పార్టీ ప్రధాన కార్యదర్శి జుట్టా ఏడుకొండలు, జిల్లా యాక్టివేట్ సెక్రెటరీ ఒంబోలు పోసిబాబు,చాగల్లు మండలం అధ్యక్షులు మట్టా వెంకటరావు,చాగల్లు మాజీ మండల అధ్యక్షులు మల్లేశ్వరరావు,జిల్లా గ్రీవెన్ సెల్ అధ్యక్షులు నాగళ్ళపాటి శ్రీనివాస్,జిల్లా ఐటీ వింగ్ అధ్యక్షులు ఇంటి వీర్రాజు,తాళ్లపూడి మండలం కాపు సంఘం అధ్యక్షుడు నామ ప్రకాశం,జిల్లా ఎస్సీ సెల్ అధ్యక్షులు సాలి వేణు,గోపాలపురం మండలం ఎస్సీ సెల్ అధ్యక్షులు కాకులపాటి శ్రీనివాస్,కొవ్వూరు 21వ వార్డు ప్రత్తిపాటి రామారావు ఈ సందర్భంగా పార్టీ అధ్యక్షుడు వైఎస్ జగన్మోహన్ రెడ్డి,ఉభయ గోదావరి జిల్లాల రీజనల్ కోఆర్డినేటర్ బొత్స సత్యనారాయణ,జిల్లా పార్టీ అధ్యక్షుడు చెల్లిబోయిన వేణు గోపాల్ కృష్ణ, పార్లిమెంట్ ఇంచార్జి డా గూడూరి శ్రీనివాస్ ,కొవ్వూరు నియోజకవర్గం ఇంచార్జ్ తలారీ వెంకటరావు కు తోట రామకృష్ణ కృతజ్ఞతలు తెలియచేశారు .





### పుట్టినరోజు సందర్భంగా చిరు వ్యాపారులకు..

# గొడుగులు పంపిణీ

**యాడికి మే 02 సూర్య న్యూస్ :** మండల కేంద్రంలోని మెయిన్ బజార్ లో చిరు వ్యాపారాలు చేసే వారికి శుక్రవారం ఉదయం గోడుగులు పంపిణీ చేయడం జరిగింది.యాడికి గ్రామానికి చెందిన రైల్వే ఇంజనీరు శశిధర్ మనవడు అకిరా 2వ పుట్టినరోజు సందర్భంగా 22 గొడుగులు పంపిణీ చేయడం జరిగింది.వేసవికాలం కావడంతో చిరు వ్యాపారస్తులు ఎండనక వాననక కష్టపడుతున్న వారికి కాస్త నీడ కొరకు శశిధర్ కోరిక మేరకు ఈ కార్యక్రమం చేయడం జరిగింది.అకీరా కు జన్మదిన శుభాకాంక్షలు తెలుపుతూ వారు నిండు మనసుతో ఆశీర్వాదాలు తెలిపారు..ఈ కార్యక్రమంలో జోన్నల వెంకటేష్, సురేష్, అరుణ్ బాబు, జివిస్టి రవి,మధు రెడ్డి, రంగనాయకులు, రామంజి తదితరులు పాల్గొన్నారు.







# మొమ్మెల ముని బాబు కు డాక్టరేట్

**పులివెందుల మే02సూర్య న్యూస్:** నియోజకవర్గం లింగాల మండలం కామ సముద్రం గ్రామానికి చెందిన మొమ్మెల నాగమ్మ, చిన్న మునెయ్య ల కుమారుడు మునిబాబు ఇడుపుల పాయ ట్రిపుల్ ఐటి లో కం ప్యూటర్ సైన్స్ అండ్ ఇంజనీ రింగ్ విభాగం లో అసిస్టెంట్ ప్రొఫెసర్ గా పనిచేస్తున్న మొమ్మెల ముని బాబు కు జె.ఎన్. టి.యు. అనంతపూర్ లో వీడియో ట్రాన్స్మిషన్ స్కీమ్స్ టు ఇంప్రూవ్ క్వాలిటీ ఆఫ్ సర్వీస్ ఇన్ వైర్ లెస్ నెట్ వర్క్ నందు సాధించిన డాక్టరేట్ పట్టా ను అనంతపురం జె ఎన్ టి యు ప్రిన్సిపాల్ ప్రొఫెసర్ చెన్నారెడ్డి చేతులమీదుగా శుక్రవారం డాక్టరేట్ పట్టాను మునిబాబు కి అందజేశారు. జె.ఎన్.టి.యు అనంతపూర్ యూనివర్సిటీ నందు కంప్యూటర్ సైన్స్ అండ్ ఇంజనీరింగ్ విభాగం లో పని చేస్తున్న ప్రొఫెసర్ పాకనాటి చెన్నారెడ్డి మరియు కర్నూలు జి. పుల్లా రెడ్డి ఇంజనీరింగ్ కాలేజీ కంప్యూటర్ సైన్స్ అండ్ ఇంజనీరింగ్ విభాగం లో ప్రొఫెసర్ గా పని చేస్తున్న రాచపూడి ప్రవీణ్ శ్యామ్ సంయుక్త ఆధ్వర్యం లో పి.హెచ్.డి పూర్తి చేశారు. ఈ సందర్భంగా ట్రిపుల్ ఐటి లోని డైరెక్టర్, సిబ్బంది మరియు విద్యార్థిని విద్యార్థులు మొమ్మెల ముని బాబు కి డాక్టరేట్ వచ్చిన సందర్భంగా హర్షం వ్యక్తం చేశారు.




# మిర్యాలగూడలో కెసిఆర్ కళాభారతి పేరు తొలగింపు పై నిరసన

### బిఆర్ఎస్ హయాంలో సంస్కృతిక కార్యక్రమాల నిర్వహణకు పది కోట్ల ప్రభుత్వ నిధులతో నిర్మించిన కెసిఆర్ కళా భారతి

### బిఆర్ఎస్ పార్టీ శ్రేణుల ఆందోళన కళాభారతి మెట్లపై బైఠాయింపు:మాజీ ఎమ్మెల్యే భాస్కర్ రావు

**మిర్యాలగూడ టౌన్ మే 02 సూర్య న్యూస్**

మిర్యాలగూడ పట్టణంలోని టౌన్ నడిబొడ్డున 10 కోట్ల రూపాయలతో బి ఆర్ ఎస్ పాలనలో కేసీఆర్ కళాభారతి నిర్మించారు.కేసిఆర్ కళాభారతిని మిర్యాలగూడ నియోజకవర్గ కవులు, కళాకారులు,రచయితలు, సాంస్కృతిక పరులకు అంకితం చేస్తూ వారి కార్యక్రమాలకు ఎటువంటి ఇబ్బంది కలగకుండా సెంట్రల్ ఏసి తో నిర్మించి ఇచ్చారు. ఇట్టి కెసిఆర్ కళాభారతి పేరులో కేసీఆర్ పేరును స్థానిక పాలకుల సూచనతో మున్సిపల్ సిబ్బంది తొలగించడం జరిగింది.ఈ విషయంపై భగ్గుమన్న బారాస శ్రేణులు మాజీ శాసన సభ్యులు నల్లమోతు భాస్కర్ రావు ఆధ్వర్యములో అదే కెసిఆర్ కళాభారతి వద్ద బైఠాయించి భారీ నిరసన తెలిపారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ 2006 లో శంకుస్థాపన చేసిన కేసీఆర్ కళాభారతి ని బారాస పాలన వచ్చే వరకు కనీసం 30 శాతం పనులు చేపట్టకుండా నిర్మించి అరకొర పనులు కూడా శిధిలావస్థకు వస్తే నేను ఎమ్మెల్యే గా ఎన్నికైన నాటి నుంచి దీనిపై దృష్టి పెట్టి పలుమార్లు కెసిఆర్ ని,అప్పటి మున్సిపల్ శాఖ మంత్రి కేటీఆర్ ని కలిసి మన ప్రాంత కళాకారుల పరిస్థితిని వివరించి పూర్తిగా నిర్మాణం చేపట్టి.2023 అక్టోబర్ 2 న కేటీఆర్,అప్పటి జిల్లా మంత్రి జగదీష్ రెడ్డి చె ప్రారంబించారు.కాగా ప్రభుత్వం మారినక ప్రస్తుత పాలకులు చేయవలసిన అభివృద్ధి పనులపై దృష్టి పెట్టకుండా కూల్చుడు,పేర్లు మార్పు పై ఆలోచిస్తున్నారు. నేను పదేళ్ళు ఎమ్మెల్యే గా ఉన్నప్పుడు ఏనాడైన ఎటువంటి చర్యలకు పాల్పడలేదని, ప్రజలకు ఏం కావాలో అది చేసే వారే నాయకులు తప్ప ఇబ్బంది పెట్టె వారు కాదని తెలుసుకోవాలని సూచించారు.దాదాపు 973 కోట్ల రూపాయలు నా హయాంలో మంజూరు చేసి టెండర్లు పిలిచి ఉన్నవి, వాటిని పూర్తి చేస్తే చాలని, ఇంకా మిర్యాలగూడకు ఏం వద్దని హితవు పలికారు. వాటిని సంపూర్ణంగా వాడుకోకుండా అన్నీ నిధులు క్యాన్సిల్ చేసుకుంటూ పోతే పక్క నియోజకవర్గం వారు తీసుకెళ్తుంటే చూస్తూ ఉండడం తప్ప వీళ్ళు ఏమి చేయలేక పోతున్నారని ప్రస్తుత పాలకులను ఉద్దేశించి చెప్పారు.ఆనాడు కెసిఆర్ యాదాద్రి థర్మల్ ప్లాంటు లో 573 మందికి ఉద్యోగం కల్పిస్తామని హామీ ఇచ్చారని, అదే కాకుండా ఒక వెయ్యి మందికి అవుట్ సోర్సింగ్ రూపంలోనో ,మరేతర మార్గం ద్వారా ఉద్యోగం కల్పిస్తామని చెప్పారు.కానీ ఈ పాలకులు హడావిడిగా 116 మందికి ఉద్యోగాలు ఇప్పించి మిగతా వారిని వదిలేశారని ఆగ్రహం వ్యక్తం చేశారు.మున్సిపల్ కార్యాలయం,సబ్ కలెక్టర్ కార్యాలయం,డిఎస్పీ కార్యాలయాల నందు మెమోరాండం ఇచ్చి బాధ్యులపై చర్యలు తీసుకోవాలని,మరలా యధావిధిగా పేరు అమర్చాలని కోరారు.కార్యక్రమములో మాజీ ఎమ్మెల్యే తిప్పన విజయసింహ రెడ్డి,చింతరెడ్డి శ్రీనివాస రెడ్డి, దుర్గంపూడి నారాయణ రెడ్డి,యడవెల్లి శ్రీనివాస రెడ్డి, ఎండి. మోషీన్ అలీ,ధనావత్ చిట్టిబాబు నాయక్, బైరం సంపత్,ధనావత్ బాలాజీ నాయక్, పాలుట్ల బాబయ్య,మట్టపల్లి సైదయ్య యాదవ్,ఎండి. మాక్దూమ్ పాషా, అంగోతు హాతీరాం నాయక్, ఎండి.ఇలియాస్ ఖాన్,చిర్ర మల్లయ్య యాదవ్,రాములు గౌడ్,కుర్రా చైతన్య,మహిళా విభాగం నాయకురాళ్ళు పెండ్యాల పద్మ,షెహనాజ్ బేగం,కొదటి రమా,ధనమ్మ, ఉమా,ఎండి. షోయబ్,ఒగ్గు జానయ్య,బారాస నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.









### యం.యల్.ఏ ను కలసిన

# మండల నాయకులు

**చౌడేపల్లి మే0 2 సూర్య న్యూస్ :** వైకాపా నూతన మండలాధ్యక్షులు నాగభూషణం రెడ్డి ఆద్వర్యం లో చౌడేపల్లి మండల నాయకులు మాజీ మంత్రివర్యులు, పుంగనూరు శాసనసభ్యులు పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డిని మర్యాద పూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా నూతనంగా చౌడేపల్లి మండలాధ్యక్షులు గా ఎన్నికైన నాగభూషణం రెడ్డికి శుభాకాంక్షలు తెలియజేశారు. ఆ తర్వాత మండలంలో జరుగూతున్న కార్యక్రమాలు, సర్పంచుల నడవిడకలు, పనితీరు, రాబోయే స్థానిక సంస్థల ఎన్నికలకు ఇప్పటి నుండి కార్యక్రమాలు పార్టీని బలోపేతం చేయాలని, కళ్యాణ్ భరత్ తో మాట్లాడుతూ విద్యార్థులను, విద్యార్థి సంఘలను పటిష్టం చేయాలని కోరడమైనది. ఈ కార్యక్రమంలో రాష్ట్ర విద్యార్థి విభాగం కార్యదర్శి కళ్యాణ్ భరత్,మండల అధ్యక్షుడు నాగభూషణం రెడ్డి, జడ్పీటీసీ దామోదర్ రాజు, మాజీ యం. పి. పి. అంజిబాబు,మిద్దింటి కిషోర్,రుక్మిణమ్మ, సర్పంచులు ఓబుల్ రెడ్డి, లక్ష్మి దేవి, సరస్వతి, భాగ్యలత,నాయకులు ఓదులపేట సుబ్రహ్మణ్యం, శెట్టిపేట శంకరప్ప, జంగాలపల్లి వెంకట్రమణ(చిన్నబ్బ) తదిర నాయకులు పాల్గొన్నారు.



# ధాన్యం లోడుతో వెళ్తున్న ట్రాక్టర్ బోల్తా

**ఆలమూరు మే 02 సూర్య న్యూస్:** ధాన్యం లోడుతో వెళ్తున్న ట్రాక్టర్ బోల్తా పడింది.ఈ ఘటన మండలంలోని జొన్నాడ 216 (ఏ) నెంబర్ గల జాతీయ రహదారిపై శుక్రవారం జరిగింది. వివరాలు ప్రకారం కొత్తపేట గ్రామానికి చెందిన ఒక రైతు ట్రాక్టర్ డ్రైవర్గా పనిచేస్తుంటాడు. గ్రామంలోని తన ట్రాక్టర్లో ధాన్యం లోడుతో రాయవరం రైస్ మిల్లుకు వెళుతున్నాడు. కాగా జొన్నాడ ఫ్లైఓవర్ సమీపంలోకి రాగానే సర్వీస్ రోడ్డుకు ఫ్లై ఓవర్ సిబ్బంది సరైన రీతిలో మరమ్మత్తులు చేయకపోవడంతో ట్రాక్టర్ ట్రాలీ పైకి లేచి బోల్తా పడింది. దీంతో ధాన్యం మొత్తం రహదారిపై పడడంతో కొద్దిసేపు ట్రాఫిక్ జాం అయ్యింది. హైవే సిబ్బంది సహకారంతో ట్రాఫిక్ ను నియంత్రించి, సహాయక చర్యలు చేపట్టారు.ఈ ఘటనలో ఎవరికి ఎటువంటి అపాయము జరగలేదు.




### ఉచిత కంటి వైద్య శిబిరానికి...

# విశేష స్పందన


**యాడికి మే 02 సూర్య న్యూస్ :** మండల పరిధిలోని వేములపాడు గ్రామంలో గ్రామ సర్పంచ్ మైల ఓంకారమ్మ ,, సాంబశివుడు ఆధ్వర్యంలో షబానా ఐ కేర్ తాడిపత్రి వారు ఉచిత కంటి వైద్య శిబిరం ఏర్పాటు చేశారు... ఈ కార్యక్రమానికి గ్రామస్థాయిలో దాదాపు 50 మంది కంటి పరీక్షలకు హాజరు కాగా నేత్ర వైద్యులు డాక్టర్ జగదీష్ రోగులను పరీక్షించి 20 మందికి కంటి ఆపరేషన్ చేయాలని నిర్ధారించారు.. ఈ 20 మందిని కర్నూలు లోని శాంతిరాం ఆసుపత్రి కి తరలించి అక్కడే ఉచిత కంటి ఆపరేషన్ అనంతరం మందులు మరియు కంటి అద్దములు పంపిణీ చేయనున్నట్లు తెలియజేశారు.. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ ఓంకారమ్మ,, సాంబశివుడు గ్రామస్తులు ముల్లా రసూల్, షామీర్, చిట్టెం రెడ్డి రంగారెడ్డి, పెద్ద పుల్లారెడ్డి, పెద్ద కుళ్ళాయి రెడ్డి చిన్న పుల్లారెడ్డి. ఇబ్రహీం .తదితరులు పాల్గొన్నారు.





## అకాల వర్షానికి ఈదురుగాలులకు నేల రాలిన మామిడి కాయలు


**చౌడేపల్లి మే0 2 సూర్య న్యూస్ :** జిల్లాలో శుక్రవారం సాయంత్రం 4.50 గంటల నుండి 5.20 వరకు కురిసిన భారీ వర్షం ఈదురుగాలులకు చెట్లలోని మామిడి కాయలు 40 శాతం కాయలు నేల రాలి పోయాయి. చౌడేపల్లి, పుంగనూరు, పలమనేరు, బంగారుపాళ్యం, పెద్దపంజాణి మండలాలలో అకాల వర్షం కారణంగా మామిడి కాయలు నేల రాలడమే కాకుండా చెట్ల కొమ్మలు కూడా విరిగి నేలన పడ్డాయి.ఈ సందర్భంగా రైతులు మాట్లాడుతూ చేతికొచ్చిన పంట అకాల వర్షం కారణంగా నష్టపోయామని, ప్రభుత్వం వారు పంటనష్టం చెల్లించాలని వారు కోరారు.



# జనయేత్రి ఫౌండేషన్ కు యంగ్ ఇండియా సేవా పురస్కారం 2025

## యంగ్ ఇండియన్ సేవా పురస్కార్ 2025 అవార్డుకు డాక్టర్ మునీర్ ఎంపిక

**మిర్యాలగూడ టౌన్ మే 02 సూర్య న్యూస్** మిర్యాలగూడ జనయేత్రి ఫౌండేషన్ వ్యవస్థాపకుడు డాక్టర్ మునీర్ కి యంగ్ ఇండియన్ సేవా పురస్కార్ 2025 అవార్డుకు ఎంపిక పట్ల హర్షం వ్యక్తం చేశారు.ఎన్నో రకాల సామాజిక సేవా కార్యక్రమాలు చేస్తూ, చేయిస్తూ,రక్త దానాలు చేస్తూ, చేయిస్తూ ఉభయ తెలుగు రాష్ట్రాల ప్రజల మనలను పొందుతూ 23 సార్లు బ్లడ్ డొనేట్ చేసిన డాక్టర్ మునీర్ అహ్మద్ షరీఫ్ యొక్క సేవ కార్యక్రమాలను గుర్తించి యంగ్ ఇండియన్ బ్లడ్ డోనర్స్ క్లబ్ వారు ప్రతి సంవత్సరం అందజేసే నేషనల్ అవార్డ్స్ యంగ్ ఇండియన్ సేవా పురస్కారం 2025 అవార్డు ను హైదరాబాద్ అసెంబ్లీ దగ్గరలోని నాంపల్లి నెహ్రూ ఆడిటోరియం లో హెచ్ ఎమ్ డబ్ల్యు ఎస్,ఎస్ బి మేనేజింగ్ డైరెక్టర్ ఐఏఎస్ అశోక్ రెడ్డి, మిషన్ ఫౌండేషన్ ఫౌండర్ సర్కిల్ ఇన్స్పెక్టర్ ఏడుకొండలు,యంగ్ ఇండియన్ బ్లడ్ డోనర్స్ క్లబ్ ఫౌండర్ అండ్ చైర్మన్ బాలు చేతుల మీదుగా డాక్టర్ మునీర్ అహ్మద్ షరీఫ్ జనేయత్రి ఫౌండేషన్ వ్యవస్థాపకులు అతిరథ మహారథుల సమక్షంలో అవార్డును తీసుకున్నారు. అనంతరం చైర్మన్ బాలు మాట్లాడుతూ డాక్టర్ మునీర్ అహ్మద్ షరీఫ్ ఉభయ తెలుగు రాష్ట్రాలలో ఎన్నో రక్తదాన శిబిరాలను ఏర్పాటు చేసి ఆపదలో ఉన్న ప్రతి ఒక్కరికి రక్తదానం చేయాలన్న స్ఫూర్తితో వాట్సప్ గ్రూపులలో బ్లడ్ డోనర్ల పేరుతో గ్రూపులను ఏర్పాటు చేసి ఆపదలో ఉన్నవారు గ్రూపులో మెసేజ్ ద్వారా బ్లడ్ కావాలని అడగగానే వెంటనే స్పందిస్తూ ఎన్నో ప్రాణాలను కాపాడిన మహోన్నత వ్యక్తి అని వారు ఎంతోమంది పేద ప్రజలకు తక్కువ ఖర్చుతో వైద్యం చేస్తూ ఉచిత వైద్య శిబిరాలు నిర్వహిస్తూ, మందులను ఇస్తూ ఎంతోమందిని తన కుటుంబ సభ్యులుగా భావించి ఎన్నో సేవా కార్యక్రమాలు చేస్తున్న డాక్టర్ మునీర్ లాంటి వాళ్ళని ఆదర్శంగా తీసుకోవాలన్నారు.డాక్టర్ మునీర్ అహ్మద్ షరీఫ్ ను ఉభయ తెలుగు రాష్ట్రాల జనయేత్రి కుటుంబ సభ్యులు అభినందించారు. అనంతరం మునీర్ అహ్మద్ షరీఫ్ మాట్లాడుతూ ఈ అవార్డును నా యొక్క జనయేత్రి ఫౌండేషన్ కుటుంబ సభ్యులకు అందజేస్తున్నానని వారు తెలిపారు.మీకు ఏ సమయంలో నైనా ఎలాంటి పరిస్థితిలలో నైనా ఆపద ఉన్నప్పుడు బ్లడ్ కావాలి అంటే మా యొక్క బ్లడ్ డోనర్లు,బ్లడ్ మోటివేటర్లు ఎప్పుడు సిద్ధంగా ఉంటారని తెలియజేశారు. జనంతోనే జనయేత్రి, జనం కోసం జనయేత్రీ అన్న నినాదంతో మా సంస్థ ముందుంటుందని తెలియజేశారు.



EDITED PUBLISHED AND WONEDBY N.MAHESWARA REDDY PUBLISHED AT D.NO 1/171/2 DEVANAKONDA (M&POST) 518465, KURNOOL DIST, AP, PRINTED AT SRI LAKSHMI OFFSET PRINTERS AND PUBLICATIONS D.NO 1/171/2 DEVANAKONDA (M&POST)518465 KURNOOL DIST. CONTRACT CELL NO. 9010008143,RNI APTEL 2022/82194 Gmail :suryavelugutelugu daily@gmail.com

# దివ్యాంగుల పెన్షన్ పంపిణీ

**చాగల్లు మే 02 సూర్య న్యూస్ :** మండలం లోని చాగల్లు గ్రామానికి చెందిన యువతి బెంగళూరు లో ఉద్యోగం చేస్తూ 2017 లో రైలు ప్రమాదానికి గురై రెండు కాళ్ళను



కోల్పోయారు అందువల్ల ఆమె ప్రభుత్వం నుండి దివ్యాంగుల పెన్షన్ ను పొందుతూ ఇటీవల కాలం లో హైదరాబాద్ లో ఉన్న హాస్పిటల్లో చికిత్స పొందుతున్న ఆమె గత మూడు నెలలు గా ప్రభుత్వం అందించే దివ్యాంగుల పెన్షన్ ను తీసుకోవడం లేదు ఈ విషయం తెలిసిన గ్రామ రెవెన్యూ అధికారి జొన్నకూటి శేషు శుక్రవారం నాడు హైదరాబాదులో ఉన్న హాస్పిటల్లో చికిత్స పొందుతున్న కోటారు జ్ఞాన ప్రవంతికి చెందిన మూడు నెలల పెన్షన్ ను 18000 రూపాయలను అందజేశారు ఈ సందర్భంగా అంకితభావంతో విధులను నిర్వహిస్తున్న శేషును స్థానిక తహసీల్దార్ మెరికమ్మ గ్రామ రెవెన్యూ అధికారికి అభినందనలు తెలిపారు.

## ప్రజలు ప్రయాణికుల కోసం....

# ప్రత్యేక చలివేంద్రం

**కాకినాడ బ్యూరో/ సామర్లకోట మే 02సూర్య న్యూస్** సామర్లకోట రైల్వే స్టేషన్ సెంటర్ వద్ద ప్రజలు, ప్రయాణికుల కోసం ప్రత్యేక చలివేంద్రాన్ని సామర్లకోట ట్రాఫిక్ పోలీసులు




ఏర్పాటు చేశారు. ట్రాఫిక్ ఎస్ ఐ. గరగారావ్ ఆధ్వర్యంలో మజ్జిగ చలివేంద్రం ప్రారంభించారు. సామాజిక సేవా కార్యక్రమంగా మజ్జిగ పంపిణీకి శ్రీకారం చుట్టినట్లు గరగారావు తెలిపారు. ప్రతి ఒక్కరూ తమ వంతు సహాయకంగా ఇలాంటి చలివేంద్రాలు పెట్టాలని ఈ ఎండల కొలిమిలో ఇబ్బంది పడుతున్న ప్రజలకు దాహార్తిని తీర్చాలని కోరారు. పోలీస్ సేవలు పట్ల ప్రజలు హర్షం వ్యక్తం చేస్తున్నారు. ఈ కార్యక్రమంలో సామర్లకోట రైల్వే స్టేషన్ మేనేజర్ రమేష్, పోలీసు సిబ్బంది పాల్గొన్నారు.

## వృద్ధులకు అన్నదానం చేసిన...

# సింగరేణి మాజీ కార్మికుడు

**మణుగూరు మే 02 సూర్య న్యూస్:** పివి కాలనీకి చెందిన సింగరేణి మాజీ కార్మికుడు తాండ్ర ప్రవీణ్ తనయుడు పుట్టినరోజు సందర్భంగా అశ్వాపురం మండల పరిధిలోని



అరిఫా వృద్ధాశ్రమంలోని వృద్ధులకు శుక్రవారం అన్నదానం చేశారు. ఈ సందర్భంగా ప్రవీణ్ దంపతులు మాట్లాడుతూ మా కుమారుడి పుట్టిన రోజు అనాధ వృద్ధుల మధ్య జరుపుకోవడం సంతోషంగా ఉందన్నారు. అనంతరం వారందరికీ భోజనాలు వడ్డించి వారితో పాటు భోజనం చేయడం ఉల్లాసాన్ని కలిగించిందన్నారు. నిస్వార్థ సేవలతోనే ఎనలేని కీర్తి ప్రతిష్టలు లభిస్తాయన్నారు. మానవతా దృక్పథంతో సేవలు చేసినప్పుడే పుణ్యప్రాప్తి కలుగుతుందని వారు అన్నారు. ఈ కార్యక్రమంలో సింగరేణి మాదిగ ఎంప్లాయిస్ కన్వీనర్ కాజీపేట కృష్ణ, వృద్ధాశ్రమం నిర్వాహకులు పాల్గొన్నారు.

## తాగునీటి సంపుకు భూమి పూజ చేసిన

# ఆలూరు ఎమ్మెల్యే విరుపాక్షి



**ఆలూరు (రూరల్) మే 02 సూర్య న్యూస్:** ఆలూరు నియోజకవర్గంలోని మొలగవల్లి కొట్టాల గ్రామంలో ప్రజల దాహార్తిని తీర్చేందు కోసం తాగునీటి సంపుకు ఆలూరు ఎమ్మెల్యే బి.విరుపాక్షి భూమి పూజ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గ్రామంలో వేసవిని దృష్టిలో ఉంచుకొని ప్రజలకు తాగునీటి ఇబ్బందులను తీర్చేందుకోసం తాగునీటి సంపు ఏర్పాటు చేయడం జరుగుతుందని అన్నారు. అంతేకాకుండా అధికారులు వేసవిని దృష్టిలో ఉంచుకొని గ్రామాలలో తాగునీటి ఎద్దడి తలెత్తకుండా చర్యలు చేపట్టాలని ఆయన సూచించారు. ఈ కార్యక్రమంలో వైకాపా మండల కన్వీనర్, కో కన్వీనర్ ,రాష్ట్ర కార్యవర్గ సభ్యులు, వైస్ ఎంపీపీ సర్పంచులు ఎంపీటీసీలు పార్టీ అనుబంధ సంస్థ కార్యకర్తలు, బివిఆర్ అభిమానులు పాల్గొన్నారు.

## క్రీడా శిక్షణ తరగతులు...

# సద్వినియోగం చేసుకోవాలి

**కోనసీమ /ఆలమూరు మే 02 సూర్య న్యూస్:** వేసవికాలంలో నిర్వహిస్తున్న ఉచిత టైక్వాండో,బాక్సింగ్,ఆర్చరీ శిక్షణ కార్యక్రమాలను ప్రతి ఒక్కరు సద్వినియోగం చేసుకోవాలని



సీనియర్ గ్రాండ్ మాస్టర్ టీ అబ్బులు శుక్రవారం ఒక ప్రకటనలో తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ డాక్టర్ బి.ఆర్.అంబేడ్కర్ కోనసీమ జిల్లా క్రీడా అధికార సంస్థ వారి ఆధ్వర్యంలో ఈనెల 5వ తేదీ నుండి జూన్ 8వ తేదీ వరకూ మండల కేంద్రమైన ఆలమూరు శివారు కొత్తూరు సెంటర్లో రైస్ మిల్లు వద్ద సీనియర్ కోచులతో టైక్వాండో, జూడో, ఆర్చరీ, బాక్సింగ్ క్రీడల ఉచిత వేసవి శిక్షణా తరగతులు ఉదయం,సాయంత్రం 6 నుండి 8 గంటల వరకు నిర్వహించనున్నట్లు తెలిపారు. చిన్నారుల ఆరోగ్యకి శారీరిక ఎదుగుదలకు మానసిక ఉల్లాసానికి ఈ క్రీడలు ఎంతగానో ఉపయోగపడతాయన్నారు. తల్లిదండ్రులు ఈ విషయాన్ని గమనించి చిన్నారుల ఆరోగ్యానికి శారీరక ఉల్లాసానికి ఉపయోగపడే ఈ క్రీడలను సద్వినియోగంచేసుకోవాలని ఆయన కోరారు. ఈ శిక్షణనలో పాల్గొనే క్రీడాకారులు 6 సంవత్సరాల వయసు నుండి 18 సంవత్సరాలు వయసు కలిగి ఉండాలన్నారు. ఆసక్తి కలిగినవారు 3 పాస్పోర్ట్ సైజ్ ఫోటోలు,3 ఆధార్ కార్డు జిరాక్స్ లతో కోచులను సంప్రదించాలన్నారు. ఈ నెల 1వ తేదీ నుండి 5వ తేదీ వరకు ఉచిత ప్రవేశ దరఖాస్తులు స్వీకరించడం జరుగుతుందన్నారు. ఈ శిక్షణా తరగతుల్లో పాల్గొన్న క్రీడాకారులందరికి ప్రభుత్వం గుర్తింపు పొందిన సర్టిఫికెట్, మెడల్,మెమొంటో లను అందజేస్తారని ఆయన తెలిపారు.

## యుటిఎఫ్ - ఎస్ఎఫ్ఐ ఆధ్వర్యంలో 10వ తరగతి విద్యార్థులకు...

# ప్రారంభమైన శిక్షణా తరగతులు

### ప్రతిరోజూ ఉదయం 8 గం నుండి 10.30 వరకు 30 రోజులు శిక్షణ

**కాకినాడ బ్యూరో మే 02సూర్య న్యూస్** ఆంధ్రప్రదేశ్ ఐక్య ఉపాధ్యాయ ఫెడరేషన్ (యుటిఎఫ్) భారత విద్యార్థి ఫెడరేషన్ (ఎస్ఎఫ్ఐ) ఆధ్వర్యంలో 10 వ తరగతిలో ప్రవేశించిన విద్యార్థులకు వేసవి సెలవుల్లో 30 రోజులపాటు నిర్వహించే శిక్షణా తరగతులు శుక్రవారం ఉదయం కాకినాడ కచేరిపేట యుటిఎఫ్ హోం లో ప్రారంభించారు. యుటిఎఫ్ రాష్ట్ర కార్యదర్శి టి. రవి చక్రవర్తి ఈ క్లాసులను ప్రారంభించారు. 10 వ తరగతిలో ప్రవేశించిన విద్యార్థులు పాఠశాల తెరిచిన వెంటనే ఉత్సాహంతో క్లాసులకు హాజరు కావడానికి ఈ శిక్షణా తరగతులు ఉపయోగపడతాయన్నారు. వేసవి సెలవులను విద్యార్థులు అకడమిక్ పరంగా సద్వినియోగం చేసుకోవాలన్నారు. యుటిఎఫ్ పూర్వ రాష్ట్ర కార్యదర్శి జి. ప్రభాకర వర్మ మాట్లాడుతూ వివిధ సబ్జెక్టుల్లో నిపుణులైన ఉపాధ్యాయులు ఈ తరగతుల్లో బోధిస్తారని తెలిపారు. కాకినాడ నగర పరిసర ప్రాంతాల్లో ప్రభుత్వ, ప్రైవేటు విద్యార్థు లంతా ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో యుటిఎఫ్ జిల్లా ప్రధాన కార్యదర్శి కెవివి నగేష్, జిల్లా కార్యదర్శులు ఐ. ప్రసాదరావు, ఆర్. జయప్ర కాష్, కె. పెద్దిరాజు, పి. గిరిధర్ , ఎన్. గోవిందరాజులు, నగర అధ్యక్ష కార్యదర్శులు సిహెచ్. వరహాలు బాబు, బి. రవి శ్రీనివాస్, లతో పాటు వి. మహేష్, ఎం. కృష్ణమూర్తి, టి. విశ్వేశ్వరరావు, జన విజ్ఞాన వేదిక జిల్లా ప్రధాన కార్యదర్శి జిఎస్ వర్మ, ఎస్ఎఫ్ఐ కార్యకర్తలు అమృత, విద్య లతో పాటు పలువురు పదవ తరగతి విద్యార్థులు పాల్గొన్నారు. ఈనెల 31 వరకు ప్రతి రోజూ ఉదయం 8 గం నుండి 10.30 ని ల వరకు జరుగుతాయని నిర్వాహకులు ఒక ప్రకటన లో తెలిపారు.





# బొర్రంపాలెంలో డిఎస్.సి పుస్తకాల పంపిణీ

**తాళ్లపూడి మే 02 సూర్య న్యూస్ :** మండల పరిధిలోని బొరంపాలెం గ్రామంలో ఉద్యోగస్తులందరూ ఒక సంఘంగా ఏర్పడి నిరుద్యోగులు అయిన యువత కు 20 వేల





విలువ చేసే డి.ఎస్. సి మెటీరియల్ మరియు టెస్ట్ పేపర్స్ 72 మంది విద్యార్థులకు అందించుటజరిగినది అని బొర్రంపాలెం అంబేద్కర్ ఉద్యో గుల సంఘం(బాస్) వ్యవస్థాపనకు ఆద్యుడు అయిన జోడాల వెంకట్ అన్నారు ఆయన మాట్లాడుతూ మా స్వ గ్రామం లో కనీసం 10 మంది అయిన సంవత్సరానికి ఉద్యోగులు గా మార్చడానికి మా ఉద్యోగులు అందరం కృషి చేస్తాం మరియు ఆర్థిక సహాయం అందిస్తాం అని అన్నారు గుమ్మళ్ళ వేంకటేశ్వర రావు మాట్లాడుతూ మన పిల్లలు అన్ని స్థాయిలలో ముందుకు వెళ్లేందుకు ఈ పుస్తకాలు అవసరం అని మంచి స్థాయిలో ఉండాలి ఉండేందుకు మేము సహాయ సహకారాలు అందిస్తాం అని ఉద్యోగుల తరుపున అభయం ఇచ్చారు ఈ కార్యక్రమం లో తాత్కాలిక ట్రెజరర్ కలపర్తి శ్రీనివాస్ మాట్లాడుతూ అందరూ మంచి స్థాయిలో ఉండాలి అని అన్నారు. కలపర్తి రాజు మాట్లాడుతూ నిరుద్యోగస్తు లైన యువత యువకులందరికీ సరైన గైడెన్స్ మేము అందిస్తామని అదేవిధంగా 10వ తరగతి అత్యున్నత మార్కులు పొందిన వారికి క్యాష్ ప్రైస్ ఇచ్చి వారందరిని కూడా ఉన్నత విద్యావంతులుగా తీర్చిదిద్దుటకు మేము కృషి చేస్తామని అన్నారు ఈ కార్యక్రమం లో అందుగుల వెంకట్, కలపర్తి భాను, బుడుపుల సూర్యం, బుడుపుల శ్రీను, బుడుపుల రమేష్,సుందరం,రారాజు ,రాజేష్,బండారు లక్ష్మీ నారాయణ, శివ శంకర్ మొదలైన సభ్యులు పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేశారు బుక్స్ తీసుకున్న ఉద్యోగార్థులు సంతోషంతో రానున్న పరీక్షలలో విజయం సాధిస్తాం అని అన్నారు ప్రభుత్వ పాఠశాలలో 10 వ తరగతి లో అత్యధిక మార్కులు సాధించిన సూరం జగన్ 501 మార్కులు సాధించినందుకు 1500 రూపాయలు మరియు రెండవ స్థానం పొందిన నల్లమిల్లి మమత కు 1000 రూపాయల క్యాష్ ప్రైజ్ అందించుట జరిగినది.ఇది నిరంతరం జరిగే ఉద్యోగ ప్రక్రియ అని ప్రతీ సంవత్సరం మేము ఈ కార్యక్రమాన్ని కొనసాగిస్తాం అని అన్నారు.

## ఆంధ్ర రాష్ట్ర రాజధాని....

# అమరావతి పున:నిర్మాణం

**కాకినాడ బ్యూరో మే 02 సూర్య న్యూస్ :** ఆంధ్ర రాష్ట్ర రాజధాని అమరావతి పున: ప్రారంభోత్సవ నిర్మాణ పనులకు ప్రధానమంత్రి నరేంద్ర మోడీ చేతులు మీదుగా ప్రారంభించడం ఆంధ్ర రాష్ట్ర చరిత్రకు ఒక మేలిమి మలుపు కానుందని కాకినాడ జిల్లా తెలుగుదేశం పార్టీ ప్రొఫెషనల్ వింగ్ అధ్యక్షులు వనమాడి మోహన్ వర్మ పేర్కొన్నారు. ఆంధ్ర రాష్ట్ర రాజధాని అమరావతి పనుల ప్రారంభోత్సవ కార్యక్రమానికి శాసనసభ్యులు వనమాడి కొండబాబు ఆధ్వర్యంలో కాకినాడ నగరం నుండి పెద్ద ఎత్తున తరలి వెళ్లారు. నగర అధ్యక్షులు మల్లిపూడి వీరు, మోహన్ వర్మ కాకినాడ మున్సిపల్ కార్పొరేషన్ ప్రాంగణం నందు బస్సులకు జెండా ఊపి ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ అమరావతి పునర్మాణ పనులకు, 49 వేలకోట్లతో చేపట్టు పలు అభివృద్ధి కార్యక్రమాలకు ప్రధాన మంత్రి నరేంద్ర మోడీ చేతుల మీదుగా ప్రారంభించడం సుబదాయకమని ఆంధ్ర రాష్ట్ర ప్రజలకు అమరావతి అనే రాజధాని ఉందని ప్రతి ఆంధ్రుడు గర్వంగా తలెత్తుకునేలా ముఖ్యమంత్రి విజనరీ లీడర్ నారా చంద్రబాబు నాయుడు సారిద్యంలో నిర్మాణాలు చేపట్టడం జరుగుతుందని గత పాలకులు రాజధాని నిర్మాణ పనులకు అడుగడుగునా అడ్డంకులు ఎదురైనా చివరకు అమరావతి ప్రాంత ప్రజలు విజేతలుగా నిలిచారని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో తుమ్మల రమేష్, పెనుపోతు రాము, ఎరుపెల్లి రాము, పినపోతు జీవరత్నం, సీకోటి అప్పలకొండ, పొంగా బుజ్జి, మూగు రాజు, అంబటి చిన్న, గొరుసు దుర్గారావు, చొడుపిల్లి సతీష్, చింతపల్లి తాతారావు, కోడూరు కుమారస్వామి, లూటుకుర్తి మోహన్, అమలకంటి బలరాం, పాలిక నాని, సంఘాని నాగూర్, గెద్దం పూర్ణ చంద్రశేఖర్, ఓలేటి పాండురంగ, తదితరులు పాల్గొన్నారు.





## బీసీ,ఎస్సీ,ఎస్టీ, మైనారిటీ కార్పొరేషన్...

# రుణాల మంజూరులో రాజకీయ జోక్యం..!

**లబ్ధిదారుల ఎంపికలో అధికారుల పాత్ర శూన్యం..!....బిసి కార్పొరేషన్ రుణాల మంజూరులో అర్హులకు చోటు లేదా..!**

**రాజకీయ నాయకులు అనుచర వర్గానికి అధికారులు కొమ్ము కాసి లబ్ధిదారుల ఎంపికపై ప్రజల్లో తీవ్ర చర్చ ..?**

**అర్హత ఉండి పేద వర్గాల బీసీలకు అందని సంక్షేమ పథకాలు..!...అర్హుల జాబితాన్ని వెల్లడించడానికి జంకుతున్న అధికారులు..!**

**అధికారుల, రాజకీయ నాయకుల మధ్య నిరుపేద అర్హులు బలైపోతున్నారన్న విమర్శలు!!..బిసి కార్పొరేషన్ లబ్ధిదారుల ఎంపిక పై జిల్లా అధికారులు స్పందించాలి!!**

**ఆలూరు రూరల్/హొళగుంద మే02 సూర్య న్యూస్:-** ప్రజాస్వామ్యమా, రాజరికమా..! ఇంకా కొన్ని గ్రామాల్లో రాజరిక వ్యవస్థలో జరుగుతున్న బలవంతపు కొన్ని రాజకీయ వర్గపు అనుచరులకు పథకాలు అందించే ప్రక్రియ నేటి ప్రజాస్వామ్యంలో కూడా జరుగుతుందండటానికి నిదర్శనలు ప్రస్తుతం ఎన్నో ఉన్నాయి. కూటమి ప్రభుత్వం ప్రజా ప్రభుత్వంగా అభివృద్ధి దిశలో పయనిస్తుంది. నిరుపేదల సంక్షేమం కోసం నిరంతరం కృషి చేస్తుంది. ఆయా కార్పొరే షన్ ద్వారా నిరుపేదలను ఆదుకోవాలని రుణాలను మంజూరు చేసేందుకు బీసీ కార్పొరేషన్ల ద్వారా పథకాలను అమలు చేస్తుంది. ఆర్థిక అభివృద్ధిని సాధించే దిశలో ప్రజా సంక్షేమ పథకాన్ని అమలు చేస్తుంది. కానీ స్థానిక అధికారులు లబ్ధిదారులను ఎంపిక చేయడంలో రాజకీయ జోక్యంతోనే ఎంపిక చేయడం సర్వత్రా విమర్శలు గుప్పిస్తున్నాయి. ఉపాధి కోసం దరఖాస్తు చేసుకున్న నిరుపేద వర్గాల కుటుంబ యువతి యువకులు నిరుద్యోగులుగా ఉండడమే కాకుండా ప్రజల్లో సైతం ప్రభుత్వంపై ఉన్న మంచి అభిప్రాయం పోతుందని ప్రజలు విమర్శిస్తున్నారు. ప్రజాస్వామ్య వ్యవస్థలో నిరుపేదలకు సంక్షేమ ఫలాలు అందాలనే ఉద్దేశంతో ప్రభుత్వాలు బీసీ ,ఎస్సీ, ఎస్టీ కార్పొరేషన్ ఏర్పాటు చేసి ఆదుకోవాలని సంకల్పం పై స్థాయిలో ఉన్న ప్రభుత్వాలకి, ప్రభుత్వ అధికారులకు ఉన్నప్పటికీ, గ్రామీణ ప్రాంతాల్లోని రాజకీయ నాయకుల ఒత్తిడికి తలొగ్గి అధికారులు తమ అధికారాలను కూడా వారి ముంగిట్లో ఉంచి తమ ఆత్మ గౌరవాన్ని కూడా తాకట్టు పెట్టేలా నిరుపేదల లబ్ధిదారులను రాజకీయ నాయకులు అందించిన పేర్లని అర్హులుగా ప్రకటిస్తున్న సందర్భాలు మనం చూస్తున్నాం. ఈ కోవలోనే ఆలూరు నియోజకవర్గంలోని కొన్ని మండలాల్లోని బీసీ కార్పొరేషన్ పథకాలకు దరఖాస్తు చేసుకున్న విద్యావంతులైన నిరుద్యోగులు తమకు రాజకీయ పలుకుబడి లేకపోవడంతో బీసీ సంక్షేమ ఫలాలు అందకపోవటం ప్రభుత్వ పథకాలను నీరుగార్చేలా ఉందని మండి పడుతున్నారు. ఎలాంటి అర్హతలు లేకున్నా స్థానిక రాజకీయ నాయకులు చెబితే చాలు మండల అధికారులు, బ్యాంకు అధికారులు సైతం అనర్హులైన వారిని ఎంపిక చేస్తున్నట్లు ప్రజలు విమర్శలు రేకెత్తుతున్నాయి. ఇప్పటికే బీసీ కార్పొరేషన్ రుణాల కోసం దరఖాస్తు చేసుకున్న వారిలో స్థానికంగా పలు రాజకీయ నాయకులు ,వారి అనుచర వర్గానికి ఎక్కువ ప్రాధాన్యత ఇచ్చినట్లు మండలంలో చర్చనీయాంశంగా మారింది. పార్టీలకతీతంగా నిరుపేదైనా అర్హులు విద్యావంతులకు అందించాల్సిన బిసి కార్పొరేషన్ రుణాలను తమ ఇష్టానుసారం రాజకీయ నాయకుల ఆదేశాలకు స్థానిక అధికారులు సైతం తమ విస్తృత అధికారాలను మరిచిపోతున్నారు. దీనివల్ల అధికారులు కూడా ప్రజల్లో విమర్శలకు గురవుతున్నారు. వాస్తవానికి అర్హులైన లబ్ధిదారులకి రుణాలు ఇచ్చే ఎంపిక జాబితా పబ్లిక్ గా ప్రకటించాల్సి ఉంది. కానీ వాటి జాబితాను ఇవ్వటానికి పత్రికా విలేకరులు అడిగిన, ఇతరులు అడిగిన దాటవేస్తున్న సమాధానం బట్టి చూస్తే ఇందులో అవకతవకలు జరిగినట్లు కూడా విశ్వసనీయంగా ప్రజల్లో చర్చనీయాంశంగా మారింది. బహిరంగంగా వెల్లడించాల్సిన లబ్ధిదారుల జాబితాను ఎందుకని దాచిపెడుతున్నారు, ఎందుకు వెల్లడించడం లేదో అధికారులకు నాయకులకు తెలియాలి. అధికారుల అధికారలను కొంతైనా సరే నిరుపేదల కోసం ఉపయోగిస్తే అధికారులకు మంచి పేరు రావటమే కాకుండా తమ వృత్తికి న్యాయం చేసిన వారు అవుతారు. కానీ 100% రాజకీయ నాయకుడి మాటలకు తలొగ్గి వారిచ్చిన జాబితాలోని పేర్లని అర్హులుగా ప్రకటిస్తున్నారన్న విమర్శలు భారీగా వినిపిస్తున్నాయి. ప్రజాస్వామ్య వ్యవస్థలో ప్రభుత్వ పథకాలను బహిరంగంగా వెల్లడించాల్సిన అవసరం ఉంది. కానీ జాబితాని వెల్లడించడంలో ఎందుకు జంకుతున్నారో అధికా రులు వారి విజ్ఞతకే వదిలేయాలి. ఆలూరు నియోజకవర్గంలోని కొన్ని మండలాల్లోని బీసీ కార్పొరేషన్ దరఖాస్తులు ఎన్నోచ్చాయి. ఎంత మంది లబ్ధిదారులు దరఖాస్తు చేసుకున్నారు. ఏ ప్రాతిపదికన, ఏ ఏ కేటగిరీల బీసీలకు యూనిట్లలో బ్యాంకు రుణాలు ఇచ్చారు తెలియచేయడానికి అధికారులు జంకుతున్నారు. బీసీ,ఎస్సి,ఎస్టీలకు ఎన్ని యూనిట్లు ఒక్కో మండలానికి కేటాయించారో కూడా తెలియని సమాచారం. ఈ యూనిట్స్ ఏ ప్రాతిపదికన కేటాయించారు. బీసీల జనాభా ఎక్కువ ఉన్న ప్రాంతాలలో తక్కువ యూనిట్లు, బీసీల జనాభా తక్కువ ఉన్న ప్రాంతాలకు ఎక్కువ యూనిట్స్ కేటాయించినట్లు తెలుస్తుంది. ఈ యూనిట్స్ కేటాయింపుల్లో ఏ ప్రాతిపదికన కేటాయింపు జరిగింది. జనాభా ప్రాతిపదికన..! బీసీ జనాభా ప్రాతిపదికన..! గృహాల ప్రాతిపదికన..! బ్యాంక్ అకౌంట్ ప్రతిపాదన..? ఏ విధంగా మండలానికి యూనిట్స్ కేటాయించారో.. తెలియడం లేదు. బీసీల జనాభా ప్రాతిపదికన అయితే ఎక్కువ యూనిట్స్ వచ్చేవని విశ్లేషకులు అంటున్నారు. జిల్లా ఉన్నత అధికారులు పాల్గొని ఆయా మండలాల్లోని బీసీ కార్పొరేషన్ రుణాల లబ్ధిదారుల మంజూరు ఎంపిక ఎలా జరిగిందో తెలుసుకొని అసలైన లబ్ధిదారులను ఎంపిక చేయాలని స్థానిక ప్రజలు కోరుతున్నారు. మరీ ఇప్పటికైనా జిల్లా బిసి కార్పొరేషన్ మరియు ఇతర కార్పొరేషన్ లోని అధికారులు ప్రభుత్వం ఇచ్చిన నిరుద్యోగ యువతకు లబ్ధి చేకూరేలా అసలైన లో లబ్ధిదారులకు పథకమందేలా చర్యలు తీసుకుంటారా లేదా రాజకీయ ఒత్తిడికి తలొగ్గి నిరుద్యోగులకు మొండి చేయి చూపుతారా వేచి చూడాలి



# ఆధార్ ప్రత్యేక శిబిరం

**రాయదుర్గం మే 02 సూర్య న్యూస్** ఆధార్ ప్రత్యేక శిబిరాల కొనసాగింపుగా ఈ నెల 05.0.2025 నుండి 08.05.2025 వరకు మరియు 12.05.2025 నుండి 15.05.2025 వరకు గుమ్మగట్ట మండలం లోని 75 వీరాపురం మరియు గుమ్మగట్ట గ్రామ సచివాలయం నందు ఏర్పాటు చేయడం జరిగినది.కావున ఆధార్ ఎన్రోల్మెంట్ కేంద్రం నందు (0-6 సంవత్సరాలు) అంగన్వాడి కేంద్రంలోని పిల్లలు, మరియు పాఠశాల విద్యార్థులు ఇతరులు బాలలు క్రొత్త ఆధార్ నమోదు మరియు పాత ఆధార్ కార్డు నందు మార్పులు, చేర్పులు కొరకు అవకాశం ఉన్నది. కావున అంగన్వాడి కార్యకర్తలు మరియు ప్రాథమిక పాఠశాల ఉపాధ్యాయులు ఈ విషయం పిల్లల తల్లిదండ్రులకు చేరవేసి అవకాశాన్ని సద్వినియోగం చేసుకునేలా తగు చర్యలు గైకొనవలెను మరియు అందరూ సచివాలయ సిబ్బంది ఈ సమాచారాన్ని మండలంలోని ప్రజలకు తెలియజేసి, ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాల్సిందిగా కోరడమైనది.


## మూఢనమ్మకాలను నమ్మకండి:ఎస్సై రాజ్ కుమార్



**పినపాక మే0 2సూర్య న్యూస్** మండలంలోని ఉప్పాక గ్రామంలో ఓ రైతు పొలంలో క్షుద్ర పూజలు జరిగాయన్న వార్త నేపథ్యంలో, విషయాన్ని తెలుసుకున్న ఏడుల్ల బయ్యారం సబ్ ఇన్స్పెక్టర్ రాజ్ కుమార్ సిబ్బందితో కలిసి ఘటనా స్థలికి చేరుకుని పరిశీలించారు. కొందరు గుర్తుతెలియని వ్యక్తులు ప్రజలను భయపెట్టించే విధంగా దుశ్చర్యలకు పాల్పడుతున్నారని, ప్రజలందరూ మూఢనమ్మకాల పట్ల దూరంగా ఉండాలని, ఎవరైనా అసాంఘిక శక్తుల పట్ల అనుమానం కలిగితే పోలీస్ స్టేషన్లో ఫిర్యాదు చేయాలని కోరారు.

## కర్రీగుట్టల దాడిని,కగార్ ఆపరేషన్ను
# ఉపసంహరించుకోవాలి

**ఆదోని మే 02సూర్య న్యూస్:** స్థానిక సబ్ కలెక్టర్ కార్యాలయం ముందు సిపిఐ ఎంఎల్ న్యూ డెమోక్రసీ పార్టీ, ప్రజా సంఘాలు నిరసన తెలుపుతూ కర్రిగుట్టల దాడిని రద్దుచేసి,









కగార్ ఆపరేషన్ ఉపసంహరించు కోవాలని సబ్ కలెక్టర్ ఇన్చార్జ్ సార్ గారికి వినతి పత్రం ఇవ్వడం జరిగింది.ఈ సందర్భంగా సిపిఐ ఎంఎల్ న్యూడెమోక్రసీ జిల్లా ప్రధాన కార్యదర్శి మల్లికార్జున,ఆదోని అభివృద్ధి వేదిక కన్వీనర్ ఆదినారాయణ రెడ్డి మాట్లాడుతూ అటవీ ఖనిజ సంపదలు ప్రకృతి వనరుల్ని కార్పొరేట్లకు అప్పగించే లక్ష్యంతో మోడీ ప్రభుత్వం తలపెట్టిన ఆపరేషన్ కగార్ మధ్య భారతాన్ని నెత్తుటి మడుగుగా మార్చుతోంది. బూటకపు ఎన్కౌంటర్ల దశను దాటి ఆదివాసులను నగ్నంగా ఊచకోత కోసే స్థాయికి చేరింది. అందులో పరాకాష్ట దశగా కర్రెగుట్ట ఆపరేషన్ బరితెగించింది. రెండు రాష్ట్రాల సరిహద్దుల్లోని విశాలమైన కర్రెగుట్టల ప్రాంతాన్ని వేలాది కేంద్ర ప్రభుత్వ సాయుధ బలగాలతో చుట్టుముట్టింది. పాత్రికేయులతో సహా ఎవరిని రానివ్వకుండా ఇనుప తెరవేసింది. బయట ప్రపంచంతో సంబంధాలు తెంచి వేసి ఆ ప్రాంతంలో అనాదిగా నివసిస్తున్న ఆదివాసుల అనిచివేతలో మునిగింది. ఆదివాసులకు అండగా నిలబడ్డ మావోయిస్టుల ఏరవేత పేరిట సాగిస్తున్న ఈ ఫాసిస్టు దాడిని తీవ్రంగా ఖండిస్తున్నామన్నారు. తక్షణమే కర్రెగుట చుట్టివేత ప్రక్రియను ఉపసంహరించుకోవాలని ఆపరేషన్ కగర్ను రద్దు చేసుకోవాలని చర్చలకు సిద్ధపడ్డ మావోయిస్టు పార్టీతో చర్చ జరపాలని కేంద్ర ప్రభుత్వాన్ని మేము డిమాండ్ చేస్తున్నామన్నారు. ఒకవైపు కాశ్మీర్లో హిందూ, మత భక్తులకు అవసరమైన రక్షణ కల్పించడంలో మోడీ ప్రభుత్వం తీవ్రంగా విఫలమైందన్నారు. మరోవైపు అవసరం లేకుండా అడుగులకు కగారు పేరిట లక్షల సైనిక బలగాలను కారణం లేకుండా కర్రెగుట్ట చుట్టువేత కోసం వేలాది సైనిక బలగాలను దింపడం చాలా దుర్మార్గమైన విషయం అన్నారు. ఈ ద్వంద వైఖరిని తీవ్రంగా ఖండిస్తున్నాం.ఈ కార్యక్రమంలో ఐఎఫ్టియు జిల్లా కార్యదర్శి వెంకప్ప, పిఓడబ్ల్యు మహిళా సంఘం జిల్లా కార్యదర్శి మణి, పి డి ఎస్ యు జిల్లా అధ్యక్షుడు అఖండ, ఐఎఫ్టియు నాయకులు కుమార్, నారాయణ, పి డి ఎస్ యు నాయకులు మహేంద్ర, తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా దాచురి రామిరెడ్డి
# 9వ వర్ధంతి వేడుకలు

**ఉదయగిరి మే 02సూర్య న్యూస్ :** ఉపాధ్యాయ ఉద్యమ కెరటం దాచురి రామిరెడ్డి తొమ్మిదవ వర్ధంతి సందర్భంగా ఉదయగిరిలోని ఐక్య ఉపాధ్యాయ ఫెడరేషన్





కార్యాలయంలో ఘనంగా నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా వక్తలు మాట్లాడు తూ ఉపాధ్యాయ ఉద్యమంలో దాచురి రామిరెడ్డి చిరస్మర ణీయులని, ఉపాధ్యాయులకు మాస్టర్ స్కేల్స్ సాధించడంలో కానీ, కుటుంబ సంక్షేమ పథకం రూపకల్పనలో గానీ , జాతీయస్థాయిలో ఎస్ టి ఎఫ్ ఐ నిర్మాణంలో కానీ మరియు శాసనమండలి సభ్యులుగా ఉపాధ్యాయులకు ఆయన చేసిన సేవలు మరువలేనివని, ఆయన పాత్ర ఎనలేనిదని కీర్తించి కొనియాడారు. అనంతరం ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు. ఈ కార్యక్రమంలో యు టి ఎఫ్ అధ్యక్షులు హనీఫ్, షేక్ గాజుల మున్న, షేక్ ఖాదర్ బాషా, గాజులపల్లి సుబ్బారెడ్డి, గాజులపల్లి రామిరెడ్డి, నల్లబోతుల రామకృష్ణ, షేక్ దస్తగిరి అహ్మద్, మరియు ఉదయ్ మీనిగ, ఫణి, దుర్గాప్రసాద్ పాల్గొన్నారు.

## భారత్ సోల్జర్స్ ఫౌండేషన్ 5వ వార్షికోత్సవ వేడుకలు

**జగ్గయ్యపేట మే02 సూర్య న్యూస్ :** జగ్గయ్యపేటలో భారత్ సోల్జర్స్ ఫౌండేషన్ 5వ వార్షికోత్సవ వేడుకలు ఘనంగా జరిగాయి.భారత్ సోల్జర్స్ ఫౌండేషన్ వ్యవస్థాపకుడు




శ్రీరామ్ సింగ్ కుమారుడు పుట్టినరోజు సందర్భంగా జగ్గయ్యపేట లోని నిరుపేదలకు, అభాగ్యులకు అన్న వితరణ కార్యక్రమం ఘనంగా జరిగింది.2020 సంవత్సరంలో స్థాపించిన భారత్ సోల్జర్స్ ఫౌండేషన్ కరోనా సమయము నుండి నేటి వరకు పేద ప్రజలకు అన్నదానం, వస్త్ర దానం చేస్తూ పేదల ఆదరాభిమానాలు పొందగలిగింది.ఈ కార్యక్రమంలో భారత్ సోల్జర్స్ ఫౌండేషన్ వాలంటీర్లు, మిత్రులు మరియు శ్రేయోభిలాషులు పాల్గొన్నారు.

# డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ మీద వైకాపా

### నాయకులు చేసిన వ్యాఖ్యలను తీవ్రంగా ఖండించిన : జనసేన పార్టీ నియోజవర్గ సమన్వయకర్త మైలేరి మల్లయ్య

**ఆళ్లగడ్డ మే 01సూర్య న్యూస్** నియోజవర్గ జనసేన పార్టీ సమన్వయకర్త మైలేరి మల్లయ్య పార్టీ కార్యాలయంలో మీడియాతో మాట్లాడుతూ పవన్ కళ్యాణ్ గురించి మాట్లాడే నైతిక రాజకీయ విలువలు వైఎస్సార్సీపీ నాయకులకు లేవని గత వైఎస్ఆర్సిపి ప్రభుత్వంలో శాసనసభ్యులు మంత్రులు వందల కొద్ది దేవాలయాల మీద దేవుళ్ళ మీద విగ్రహాల మీద దాడులు జరిగితే విగ్రహాలతలే కదా విరిగింది వేరే విగ్రహాలు పెట్టిస్తాము కాల్చింది ప్రతమే కదా కొత్తరథం తయారు చేపిస్తామని సనాతన ధర్మాన్ని హిందువులు మనోభావాలను కించపరిచేలాగా వాక్యాలు చేసిన వైఎస్ఆర్సిపి నాయకులు మరిచిపోయారా అని ప్రశ్నించారు హిందూ దేవుళ్ళ మీద సనాతన ధర్మం మీద అనుచిత వ్యాఖ్యలు చేసిన వైఎస్ఆర్సిపి నాయకులు శుక్రవారం నాడు సనాతన ధర్మం గురించి మాట్లాడుతుంటే దయ్యాలు వేదాలు వల్లించినట్టు ఉందని తెలియజేశారు అహోబిలం శ్రీ కాశిరెడ్డి నాయన ఆశ్రమం కూల్చివేత గురించి కూడా పార్టీకి నివేదిక ఇచ్చామని తెలియజేశారు తిరుపతిలో జరిగిన సంఘటన సింహాచలంలో జరిగిన సంఘటనల గురించి మొదటగా స్పందించిన వ్యక్తి పవన్ కళ్యాణ్ ని తిరుపతిలో జరిగిన సంఘటనలకు టిటిడి బోర్డు చైర్మన్ ని భక్తులకు క్షమాపణలు చెప్పమని డిమాండ్ చేసిన వ్యక్తి పవన్ కళ్యాణ్ ని తెలియజేశారు. సింహాచలంలో





జరిగిన సంఘటన తెలిసిన వెంటనే పౌర సరఫరాల శాఖ మంత్రి నాదెండ్ల మనోహర్ వెళ్లి అక్కడ గాయపడిన భక్తులను పరామర్శించి ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు జరిగిన సంఘటన గురించి కమిటీని ఏర్పాటు చేసి నివేదిక ఆలయ సిబ్బందికి తెలియజేయడం జరిగింది మరి ఏ విధంగా కూటమి ప్రభుత్వము చంద్రబాబు గారు పవన్ కళ్యాణ్ ఎక్కడ సంఘటనలు జరిగినా వాడిని ఉపేక్షించకుండా భక్తుల మనోభావాలను కాపాడుతూ తీసుకున్న నిర్ణయాలను హర్షించాలి గాని ఇవి ఏవి వైఎస్ఆర్సిపి నాయకులకు కనబడట్లేదు అని ప్రశ్నించారు కొద్ది రోజుల క్రితం కాశ్మీర్లో హిందువుల మీద ఉగ్రవాదులు కాల్పులు జరిపి 26 మంది హిందువులను కాల్చి చంపితే ఏ ఒక్క వైసీపీ నాయకుడు బయటికి వచ్చి స్పందించినప్పుడు ఈరోజు సనాతన ధర్మం గురించి మాట్లాడే నైతిక హక్కు వైఎస్ఆర్సిపి నాయకులకు లేదని తెలియజేశారు రాష్ట్రవ్యాప్తంగా కాశ్మీర్లో జరిగినటువంటి సంఘటన లకు వ్యతిరేకంగా ఎవరైతే ఉగ్రవాదుల దాడుల్లో చనిపోయిన కుటుంబాలకు శాంతి చేకూరాలని ఉగ్రవాదుల చర్యలను వ్యతిరేకరిస్తూ చనిపోయిన వారి కుటుంబాలకు మద్దతుగా నిలబడిన వ్యక్తి శ్రీ పవన్ కళ్యాణ్ గారిని మూడు రోజులు నిరసన కార్యక్రమాలను చేసింది జనసేన పార్టీ అని తెలియజేశారు వైఎస్ఆర్సిపి పార్టీ లాగా జగన్మోహన్ రెడ్డి లాగా ముస్లిం క్రిస్టియన్ సోదరుల ఓట్ల కోసము మత రాజకీయాలు చేసే వ్యక్తి పవన్ కళ్యాణ్ గారు కాదని తెలియజేశారు భవిష్యత్తులో ముస్లిం సోదరుల మీద కానీ క్రిస్టియన్ సోదరులు మహిళా కానీ దాడులు జరిగిన బయటకు వచ్చి ధైర్యంగా మాట్లాడే వ్యక్తి పవన్ కళ్యాణ్ ని తెలియజేశారు.

## కిషోర్ బాలికల వికాసంపై
# అవగాహన కార్యక్రమం

**హిందూపురం మే 02 సూర్య న్యూస్:** స్థానిక పట్టణంలోని 30 వార్డ్ న్యూ హస్నాబాద్ వార్డ్ సచివాలయంలో హిందూపురం ఐసిడిఎస్ ప్రాజెక్టు సి డి పి ఓ శాంతి ఆదేశాల



మేరకు ,సూపర్వైజర్ అనిత సూచన మేరకు వార్డ్ మహిళా సంరక్షణ కార్యదర్శి శాంతి ఆధ్వర్యంలో శుక్రవారం కిషోర్ బాలికల వికాసం పై అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించారు, ఈ సందర్భంగా మాట్లాడుతూ కౌమార విద్య, పౌష్టిక ఆహారం, పరిశుభ్రత, పోక్స్ చట్టం, బాల్య వివాహ నిషేధ చట్టం, ఆత్మ సంరక్షణ, యోగ ,సైబర్ నేరాలపై కిషోర్ బాలికలకు, మహిళలకు అవగాహన కల్పించారు.ఈ కార్యక్రమంలో మహిళా సంరక్షణ కార్యదర్శి శాంతి ,అంగనవాడి కార్యకర్తలు సునీత ,రాజేశ్వరి, మస్తాన్ బి, ఏ ఎన్ ఎం శారద, కిషోర్ బాలికలు, వార్డు ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

## ప్రత్యేక పూజలందుకున్న వైష్ణవి దేవి



**చౌడేపల్లి మే0 2 సూర్య న్యూస్ :** మండలంలోని పుదిపట్లలో వెలసివున్న వైష్ణవీ దేవి ఆలయం లో శుక్రవారం సందర్భంగా ప్రత్యేక పూజలు ,అభిషేకాలు నిర్వహించారు.అర్చకురాలు శ్రావణి ఉదయాన్నే ఆలయం లోని ఆంజనేయ స్వామి వారిని,వైష్ణవి దేవి అమ్మవారిని ప్రత్యేకంగా అలంకరించి పంచామృతాభిషేకాలు చేశారు.అశేష సంఖ్య లో భక్తులు అమ్మవారిని దర్శించుకున్నారు.ఆమ్మవారిని దర్శించుకున్న భక్తులకు తీర్థప్రసాదాలు అందజేశారు.ఈ కార్యక్రమం లో ఆలమ నిర్మాణ దాత వినోద్ కుమార్ రెడ్డి పాల్గొన్నారు.

## వాడపల్లి వెంకన్నకు 14 కేజీల...
# ఇత్తడి దీపం బహుకరణ


**కోనసీమ /ఆత్రేయపురం మే 02 సూర్య న్యూస్:** కోనసీమ తిరుమల తిరుపతి వాడపల్లి శ్రీ వెంకటేశ్వర స్వామికి భక్తులు అందజేశారు. ఏడు వారాలు ఏడు ప్రదక్షిణాలు ఏడు



శనివారాలు ఏడేడు జన్మల పుణ్యఫలముగా విరజిల్లుతున్న ఏడువారాలను శుక్రవారం అమలాపురం కు చెందిన కరాటం సూరిబాబు , భామమణి దంపతులు వారి కుటుంబ సభ్యులు కలిసి సుమారు 14.5 కేజీలా ఇత్తడి దీపం కుందెలను విరాళంగా ఆలయ అధికారులకు అందజేశారు. దాతలకు ఆరే డిప్యూటీ కమిషనర్ నల్లం సూర్య చక్రధరరావు వెంకటేశ్వర స్వామి చిత్రపటం ఇచ్చి సత్కరించారు.

# బోయకొండలో రాహుకాల అభిషేకం

### అన్నదానానికి విశేష స్పందన





**చౌడేపల్లి మే 02 సూర్య న్యూస్ :** ప్రముఖ పుణ్యక్షేత్రం బోయకొండ గంగమ్మ దేవస్థానంలో శుక్రవారం లోకసుభిక్షం కోరుతూ రాహుకాల అభిషేకాన్ని సాంప్రదాయ పద్ధతిలో నిర్వహించారు.ఉదయాన్నే ప్రధాన అర్చకులు వేదపండితుల వేదమంత్రాల తో అమ్మవారికి ప్రత్యేకలంకరణ చేసి,విశిష్టాభిషేకం నిర్వహించారు.ఈ కార్యక్రమం లో భక్తులు ,ఆలయ కార్మనిర్వాహణాధికారి,ఉపకమీషనర్ జే.ఏకాంబరం,ఆలయ సిబ్బంది పాల్గొన్నారు.అమ్మవారి ఆశిస్సులకోసం వచ్చే భక్తుళకు ప్రతి శుక్రవారం అన్నదానం చేయడం ఆనవాయితీ గా వస్తుంది.ప్రతి వారము అమ్మవారి చే కోర్కెలు తీర్చబడిన భక్తులు దేవస్థానం ఆద్వర్యంలోఅన్నదానంనిర్వహిస్తున్నారని,ఎవరైనా భక్తులు అన్నదానం చేయదలచిన వారు,విరాలాళ్ళు ఇవ్వదలచిన వాళ్ళు పరిపాలనా భవణం లో సంప్రదించవచ్చునని,ఇచ్చిన విరాలాళ్ళు కు తగిన రసీదును పొందాలని ఈ.ఓ ఏకాంబరం తెలియజేశారు.

## గాలి వాన బీభత్సానికి బయ్యారం
# అతలాకుతలం

### 136 ఏండ్ల నాటి ముత్యాలమ్మ తల్లి మర్రి చెట్టు నేలకొరిగింది





**మహబూబాబాద్ మే 02 సూర్య న్యూస్:** బయ్యారం మండల కేంద్రంలో అర్ధ రాత్రి గాలి, వాన బీభత్సానికి ముత్యాలమ్మ ఆలయం వద్ద 136 సంవత్సరాలుగా వున్న మర్రి చెట్టు వెర్ల తో సహా నేల మట్టమయ్యింది..ఇల్లందు మహబూబాబాద్ ప్రధాన రహదారిపై బారి వృక్షాలు నెలకొరగటం తో గంటల తరబడి వాహనాల రాకపోకలు నిలిచి పోయాయి. ఇది ఇలా వుండగా 150 నుండి 300 వేగం తో వచ్చిన గాలి, వాన బీభత్సానికి మామిడి, వరి, మొక్కజొన్న రైతులకు అపార నష్టం కలిగింది, జగ్గుతాండ గ్రామ పంచాయతీ పరిధిలో గుర్రం రమేష్,భూక్యా అమ్మి గృహాలు పూర్తిగా దెబ్బ తిన్నాయి.కరెంటు పోల్ లు విరిగి విద్యుత్ స్తంభించింది.ఉరుములు మెరుపులతో, పిడుగులతో భూమి దద్దరిల్లింది.మరికొన్ని చోట్ల విద్యుత్ స్తంభాలపై, వైర్ల చెట్ల పై పడి విద్యుత్ అంతరాయం ఏర్పడింది.దీనితో రైతులు కల్లాలు ఆరబోసిన వరి ధాన్యం తడిసి ముద్దయింది.రైతులకు సామాన్య జనం గాలివాన బీభత్సానికి అతలాకుతలం అయ్యారు. మండలంలో రేకుల ఇండ్లు, గుడిసెలు గాలి దుమారానికి నేల వాలినట్లు సమాచారం.ఇల్లందు,మహబూబాబాద్ ప్రధాన రహదారి పై ట్రాఫిక్ కు అంతరాయం ఏర్పడింది.,మండలంలో ప్రాణ,ఆస్తినష్టం పూర్తి సమాచారం తెలియరాలేదు.

# ఛత్రపతి శివాజీ విగ్రహ నిర్మాణ పనులు ప్రారంభం

**జగ్గయ్యపేట మే02 సూర్య న్యూస్ :** పట్టణంలో చత్రపతి శివాజీ మహారాజ్ విగ్రహ నిర్మాణ పనులను మున్సిపల్ చైర్మన్ రంగాపురం రాఘవేంద్ర, విగ్రహ కోర్ కమిటీ సభ్యులతో కలిసి గాయత్రి ఆశ్రమ వ్యవస్థాపకులు బ్రహ్మశ్రీ చిట్టా లక్ష్మీనరసింహ శాస్త్రి శుక్రవారం భూమి పూజ కార్యక్రమం నిర్వహించారు. విజయవాడ రోడ్ లోని దుర్గాపురం , తొర్రకుంట పాలెం జంక్షన్ వద్ద ఛత్రపతి శివాజీ చౌక్ లో విగ్రహ నిర్మాణ పనులకు కొబ్బరికాయ కొట్టి భూమి పూజ చేసిన అనంతరం లక్ష్మీ నరసింహ శాస్త్రి మాట్లాడుతూ జగ్గయ్యపేట పట్టణంలోకి విచ్చేసేవారికి మొట్టమొదటిగా హిందూ ధర్మ రక్షకుడు చత్రపతి శివాజీ మహారాజ్ విగ్రహం ఉండేలా ఏర్పాటు చేస్తున్న కోర్ కమిటీ విగ్రహం కమిటీ ప్రతినిధులను అభినందించారు.అత్యంత అద్భుతంగా కోటపై గుర్రంపై విజయకేతనం తో ఉన్న చత్రపతి శివాజీ మహారాజ్ విగ్రహం ఏర్పాటు చేసుకోవడం సంతోషదాయకమన్నారు. మున్సిపల్ చైర్మన్ రాఘవేంద్ర మాట్లాడుతూ పట్టణంలో చత్రపతి శివాజీ మహారాజ్ విగ్రహం ఏర్పాటుకు సహాయ సహకారాలు అందిస్తానని అన్నారు.ఈ కార్యక్రమంలో హిందూ చైతన్య వేదిక రాష్ట్ర అధ్యక్షుడు పిన్నం వెంగళరావు, విగ్రహ కోర్ కమిటీ ప్రతినిధులు పబ్బతి నరేంద్ర, సంక భాస్కర్, నోముల రఘు, అల్లి రవిచంద్, ఉత్సవ కమిటీ చంద్రశేఖర్, గోపి, గణేష్, మోహన్ రావు, కాట గాని నరసింహారావు, సైదా ,కార్తీక్ మున్సిపల్ కౌన్సిలర్ పేరం



సభ్యులు పబ్బతి సత్యనారాయణ, రామ్మోహన్ రావు, సురేష్ సైదేశ్వరరావు, శివాజీ యువసేన, అభిమానులు పాల్గొన్నారు.

## జగద్గురు ఆది శంకరాచార్యుల
# జయంతి వేడుకలు
### భగవత్ రామానుజల చార్యుల జయంతి వేడుకలు

**గుంతకల్లు మే 02 సూర్య న్యూస్ :** శ్రీ లక్ష్మీ నారాయణ స్వామి రాతి దేవస్థానం నందు స్వామి అమ్మవార్లకు ప్రత్యేక పూజలు నిర్వహించి ఆలయ అర్చకులు సద్గురు



ఆదిశంకరాచార్యుల జయంతి ,భగవత్ రామానుజుల జయంతి వేడుకలు ఆలయ ధర్మకర్త తలారి శకుంతలమ్మ పరశురాముడు ఆధ్వర్యంలో భక్తుల సమక్షంలో ఘనంగా జరిగినవి. అనంతరం అర్చకులు చెన్నకేశవ స్వామి మాట్లాడుతూ వైశాఖమాసం ఎంతో పవిత్రమైనటువంటి మాసం ఈ మాసంలో స్వాములు గురువుల జయంతి కి రావడం ఎంతో విశేషమైనటువంటిది కేరళ ప్రాంతంలో జన్మించిన సద్గురు ఆదిశంకరాచార్యులు వారి తండ్రి శివ గురువు తన తల్లి సంతానం కోసం శివ పరమాత్మ ని కోసం తపస్సు చేయగా శివుడి ఆశీస్సులతో జన్మించిన ఏకైక సంతానంఆదిశంకరాచార్యులు అని తెలియజేస్తూ చిన్ననాటి నుండే హిందూ ధర్మ పరిరక్షణకు దైవ జ్ఞానాన్ని బోధిస్తూ దేశ సంచారం చేస్తూ ఎన్నో దైవ స్వరూపాలు చూపిస్తూ ప్రజలకు జ్ఞానాన్ని బోధిస్తూ 32 సం"చిన్న వయసులోని శరీరాన్ని వదలి వెళ్లారు. అర్చకులు రాకేష్ మాట్లాడుతూ భగవత్ రామానుజ చార్యులు విశిష్టాత్మక దైవత్వాన్ని ప్రతిపాదించిన తత్వవేత్త ఆస్తిక బ్రహ్మయోగి రామానుజాచార్యుడు త్రిమతాచార్యులలో ద్వితీయుడు కర్తవ్యం దీక్షలో ప్రదర్శించవలసిన ధైర్యానికి దేవుడిపై చూపవలసిన అనన్య సామాన్యమైన నమ్మకానికి సాటిలేని భక్తికి రామానుజల చార్యుని జీవితం ఉదాహరణ అని మనం చెప్పుకోవచ్చు ఈ నెలలో స్వామివారిని దర్శించడం వలన ఎన్నో ఫలితాలు కలుగుతాయి అని ప్రతిరోజు విశేషమైన పూజలు జరుగుతున్నాయని తెలుపడానికి సంతోషిస్తున్నాను ప్రతి భక్తులు ముందు పరిచే ఈ దైవ పుణ్య కార్యాలలో అందరూ భాగస్వాములు కావాలని కోరుచున్నామనీ తెలియజేశారు. ఈ కార్యక్రమంలో భక్తులు పాల్గొనడం జరిగినది.

## క్రికెట్ టోర్నీ గెలిచిన సీతారామపురం జట్టు

**సీతారామపురం మే0 2 సూర్య న్యూస్** మండలంలోని పబ్బులేటిపల్లి గ్రామం నందు శ్రీరామనవమి ఉత్సవాలలో భాగంగా నిర్వహించిన క్రికెట్ టోర్నమెంట్ లో



సీతారామపురానికి చెందిన కెప్టెన్ పాలగిరి సురేష్ సారథ్యంలోని జట్టు విజేతగా నిలిచి ట్రోఫీని అందుకున్నారు. టోర్నీ విజేతలు ప్రైజ్ మనీ 20 వేల రూపాయలను అందుకున్నారు. రన్నరప్ గా పబ్బులేటి పల్లి జట్టు నిలిచింది. మొదట బ్యాటింగ్ కు దిగిన పబ్బు లేటిపల్లి జట్టు నిర్ణీత 10 ఓవర్లలో 100 పరుగులు చేయగా సీతారామపురానికి చెందిన కింగ్స్ ఎలెవెన్ జట్టు 101 పరుగుల లక్ష్యాన్ని సునాయాసంగా చేదించింది. విజేతలుగా నిలిచిన కింగ్స్ ఎలెవన్ జట్టు సభ్యులను పలువురు అభినందించారు.

# వసతులేవి..!

**పెట్రోల్ బంక్ యాజమాన్యం నిర్లక్ష్యం..!..ఇబ్బందులు పడుతున్న వాహనదారులు.**
**పట్టించుకోని అధికారులు..ఎర్రటి ఎండలోనే పెట్రోల్ పట్టించుకుంటున్న వాహనదారులు..!**


**రుద్రవరం మే02 సూర్య న్యూస్** మండలంలోని పలు పెట్రోలు బంకుల్లో వసతులు లేక ఎన్నో ఇబ్బందులు పడాల్సిన దుస్థితి ఏర్పడుతుందని పలువురు వాహనదారులు



పేర్కొంటున్నారు. ప్రస్తుతం రోజు రోజుకు ఎండలు అధికంగా పెరుగుతున్న తరుణంలో యాజ మాన్యాల నిర్లక్ష్యం వల్ల పెట్రోల్ బంకుల్లో వాహనదారులకు అవసరమైన త్రాగునీటి సౌకర్యం, విశ్రాంతి గది, వాష్ రూము తో పాటు వాహనాల టైర్లకు గాలిని నింపే మిషన్ , అన్నిటికంటే ముఖ్యంగా పెట్రోలు బంకు ప్రాంతంలో ఏదైనా అగ్ని ప్రమాదం సంబంధించిన సమయంలో మంటలను ఆర్పేందుకు సిలిండర్ల ను ఏర్పాటు చేయలేదని తెలిపారు. పెట్రోల్ బంకుల వద్ద వాహన దారుల సౌకర్యార్థం ప్రభుత్వం సూచించిన ని బంధనల మేరకు వసతులను ఏర్పాట్లు చేయాల్సి ఉండగా అందుకు విరుద్ధంగా యాజ మాన్యం వాహనదారుల పట్ల నిర్లక్ష్యం వహిస్తూన్నారని తెలిపారు. సంబంధిత అధికారుల నిర్లక్ష్యం వల్లే పెట్రోల్ బంకు యాజమాన్యం నిర్లక్ష్యం వహిస్తున్నారన్నారు. పెట్రోల్ బం కుల వద్ద ప్రమాదాలు జరగక ముందే అధికారులు యాజమాన్యంపై చర్యలు తీసుకొని పెట్రోలు బంకుల వద్ద వసతులను ఏర్పాటు చేయాలని వాహనదారులు కోరుతున్నారు.

## రాజధాని అమరావతి పునర్నిర్మాణ ప్రారంభానికి ఉత్సాహంగా కదలిన
# పెదపూడి మండలం ప్రజలు

**పెదపూడి మే 02సూర్య న్యూస్:** పెదపూడి నుండి విజయవాడ అమరావతికి రెండు బస్సులలో ప్రధానమంత్రి మోడీచే మన రాష్ట్ర రాజధాని అమరావతి పున ప్రారంభనికి



శుక్రవారం ఉదయం బయలుదే రాయి. ఒక బస్సు స్త్రీలకు ఒక బస్సు పురుషులతో నిండిపోయింది పెదపూడి పెద్దాడ గొల్లల మామిడాడ రామేశ్వరం అచ్చుతాపురం కైకవోలు దోమాడ నుండి స్థానిక ఎమ్మెల్యే నల్లిమిల్లి రామ కృష్ణారెడ్డి పిలుపుమేరకు విశేషంగా ప్రజలు హాజరయ్యారు పెదపూడి లో ఒక బస్సు కు పెద్దలు పుట్టా గంగాధర్ చౌదరి బిజెపి జాతీయ జెండా ఊపి బస్సును ప్రారంభించారు అలాగే మామిడాడ నుండి బస్సును మండల తెలుగుదేశం అధ్యక్షులు జుత్తిక కృష్ణ జండా ఊపి ప్రారంభించారు ఈ సందర్భంగా డిప్యూటీ ఎంపీడీవో ఎంఎస్ఎన్ రెడ్డి మాట్లాడుతూ జిల్లా కలెక్టర్ ఉత్తర్వులు ప్రకారం ఒక్కొక్క బస్సు కు మెడికల్ ప్రాక్టీస్నర్ మరియు ఇన్చార్జిలను వేయడం జరిగిందని అందులో ఓఆర్ఎస్ ప్యాకెట్లు మంచినీళ్లు టిఫిన్లు అరేంజ్ చేశారని దెందులూరు కళ్యాణ మండపంలో భోజనాలు ఏర్పాటు జరిగిందని తిరిగి వచ్చేటప్పుడు మళ్లీ అదే కళ్యాణి మండపంలో భోజనాలు ఏర్పాటు ఉన్నాయని చెప్పారు మొత్తం రెండు బస్సుల్లో 80 మంది వరకు ఉత్సాహవంతులు మోడీ గారిని చూడడానికి బయలుదేరారని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలోజనసేన కన్వీనర్ రావాడ నాగు బిజెపి నాయకులు మేడపాటి వరప్రసాద్ రెడ్డి కాకి సత్యనారాయణ, మండల బిజెపి నాయకులు శివ,ఎంపీడీవో కొవ్వూరు నరేందర్ రెడ్డి పెదపూడి మండలం పరిపాలనాధికారి శ్రీనివాస్, మామిడాడ కార్యదర్శి కనక నాగేంద్ర, డిప్యూటీ ఎంపీడీవో ఎంఎస్ఎన్ రెడ్డి పాల్గొన్నారు.

# వక్ఫ్ బోర్డ్ భూములను కాపాడాలి
### టిప్పు సుల్తాన్ ఇత్తహదుల్ ముస్లిమీన్ కమిటీ

**గుంతకల్లు మే 02 సూర్య న్యూస్ :** టిప్పు సుల్తాన్ ఇత్తహదుల్ ముస్లిమీన్ కమిటీ ఆధ్వర్యంలో పలుచోట్ల వక్ఫ్ భూములు కబ్జాకు గురవుతున్నాయని మండిపడ్డారు. వక్ఫ్ బోర్డు భూములు కబ్జాకు గురవుతున్నా అధికారులు ఎందుకు పట్టించుకోవడం లేదంటూ ప్రశ్నించారు. గుంతకల్లు రెవెన్యూ డివిజన్ ఆఫీసర్ శ్రీనివాసులు కి వినతి పత్రం సమర్పించడం జరిగింది. గుత్తి మున్సిపాలిటీ అండర్ లో ఉన్న సర్వే నంబర్ 626 లో వక్ఫ్ బోర్డ్ కు సంబంధించిన భూమిలో ఆక్రమణలకు గురి అయిన స్థలాలను కాపాడాలని కొత్తగా నిర్మాణాలు కొనసాగిస్తున్న నిర్మాణాలను అరికట్టాలని




దానిమీద తగు చర్యలు తీసుకోవాలని ఆర్డిఓ కి వివరించడం జరిగింది. ఆయన స్పందిస్తూ తక్షణమే అనంతపురం జిల్లా వక్ఫ్ బోర్డు ఇన్స్పెక్టర్ కి మరియు గుత్తి మున్సిపల్ కమిషనర్ కి లెటర్ ఫార్వర్డ్ చేసి తగు చర్యలు తీసుకోవాలని సూచించడం జరిగింది. ఈ కార్యక్రమంలో కమిటీ రాష్ట్ర కార్యవర్గ అధ్యక్షుడు ఎం.డి.ఆర్ ఖలీల్ అనంతపురం జిల్లా అధ్యక్షులు మౌలా,గుంతకల్లు పట్టణ అధ్యక్షులు సిరాజుద్దీన్, సెక్రెటరీ ఇమ్రాన్, గౌరవాధ్యక్షుడు మసూద్ , ఉపాధ్యక్షులు కార్పెంటర్ బషీర్, సహాయ కార్యదర్శి సిలార షేక్షావలి, మాజీ అధ్యక్షులు దాదాకలందర్, కమిటీ సభ్యులు అయూబ్,ఖాజా తదితరులు పాల్గొన్నారు.

## పహల్గాం ఉగ్ర దాడిని తీవ్రంగా ఖండించిన
# పెదపూడి క్రీస్తు సంఘం

**పెదపూడి మే 02 సూర్య న్యూస్:** జిల్లా లోని పెదపూడి గ్రామంలో క్రీస్తు సంఘం వారు నిర్వహిస్తున్న సువార్త సభలలో ఆఖరి రోజు రాత్రి జరిగిన సభలో పహల్గాం తీవ్రవాదుల



దాడిని తీవ్రంగా ఖండించారు. చనిపోయిన భారతీయులకు కొవ్వొత్తులు వెలిగించి నివాళి అర్పించారు. తీవ్రవాదం నశించాలి! భారత్ వర్ధిల్లాలి!! అని నినాదాలు చేశారు. ఈ సందర్భంగా సువార్తికులు ఎం. సూర్యారావు మాట్లాడుతూ తీవ్ర విచారం వ్యక్తంచేశారు. జమ్ము కాశ్మీర్లో ఇలాంటి తీవ్రవాద చర్యలకు పాల్పడిన వారిని కఠినంగా శిక్షించాలని కోరారు. భారత్ అన్ని మతాలకు నిలయమని పరమత సహనం భారత్ సొంతమని అన్నారు. డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ రచించిన రాజ్యాంగం పౌరులకు తగిన భద్రత కల్పిస్తున్నదని ఆయన తెలిపారు. ఈ సందర్భంగా చనిపోయిన వారి కుటుంబాల కొరకు పలువురు పాస్టర్లు ప్రత్యేక ప్రార్థనలు చేశారు. ఈ కార్యక్రమంలో పి. ఎస్ .ఆర్ జైపాల్, పత్తి రాజు, ఎన్ .సాంసన్ రాజు,ఎస్. ప్రభాకర్ మరియు పెదపూడి మండలం పాస్టర్స్ ఫెలోషిప్ అధ్యక్షులు ఎస్. జాన్ డేవిస్ తో పాటు కార్యవర్గం పాల్గొన్నారు. బిక్కవోలు మండలం పాస్టర్ ఫెలోషిప్ అధ్యక్షులు బిషప్ ఎం .ఎస్. సమర్పణ కార్యవర్గం పాల్గొన్నారు మరియు అనేకమంది పాస్టర్లు ఈ కార్యక్రమానికి సంఘీభావం తెలిపారు. వేల సంఖ్యలో క్రైస్తవులు పాల్గొని బాధిత కుటుంబాలకు ఆదరణ కలగాలని ప్రార్థనలు చేశారు.

## ఎంతో మంది గర్భిణీ స్త్రీల ఆకలి తీర్చడం
# నా పూర్వ జన్మ సుకృతం..రమనందన్



**హిందూపురం మే 02సూర్య న్యూస్ :** నియోజకవర్గం పరిధిలో ని లేపాక్షి మండల కేంద్రంలో ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో ప్రతి వారం జరిగే పరీక్షలకు విచ్చేసిన గర్భిణీ మహిళలకు కీ,, శే,, రమామణి చారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో,ట్రస్ట్ అధినేత, సమాజ సేవకులు,లేపాక్షి ఆలయ కమిటీ చైర్మన్ కరణం శ్రీ రమానందన్చేతుల మీదుగా శుక్రవారం దాదాపు 75 మంది మహిళలకు ఉచితంగా పౌష్టికాహారం అందజేసే కార్యక్రమం ప్రతి వారం లాగే యథా విధిగా నిర్వహించడం జరిగింది. కరణం శ్రీ రమానందన్ తల్లి పేరు మీద మాతృమూర్తులకు(గర్భిణి లకు )భోజనం ఉచితంగా అందజేయడం నా అదృష్టం అని అయన సంతోషం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో ఆరోగ్య కేంద్ర డాక్టర్లు, వైద్య సిబ్బంది, గర్భిణీ మహిళలు, చైర్మన్ రమానందన్ మిత్రమండలి, తదితరులు పాల్గొన్నారు.

## జీవన్ జ్యోతి ఆనంద నిలయం ఆశ్రమంలో
# బియ్యాల రమణకు అవార్డు ప్రధానం

**రైల్వే కోడూరుమే 02 సూర్య న్యూస్:** ఓబులవారిపల్లి సీనియర్ పాత్రికేయులు సమాజసేవకుడు అంబేద్కర్ వాది డాక్టర్ బిఆర్ రమణకు జీవన్ జ్యోతి ఆనందాల బియ్యాల రమణ సమాజ సేవలో భాగంగా అందించిన పౌరపాటు సహకారములు గుర్తించి పాపిరెడ్డి పల్లి



రాచెరువు పల్లె వద్ద ఉన్న జీవన్ జ్యోతి ఆనంద్ ఆలయం వ్యవస్థాపకులు పాణ్యం సుబ్రహ్మణ్యం డాక్టర్ బి.ఆర్ రమణకు సాలువా తో సన్మానించి మెమెంటును సర్టిఫికెట్ను అందించే సత్కరించారు ఈ కార్యక్రమంలో కామ్రేడ్ పండుగలమని సుబ్బరాయుడు ఆర్కెస్ట్రా ప్రొప్రైటర్ ఆనంద నిలయం బృందం పాల్గొన్నారు.

## సర్పంచ్ నారాయణరెడ్డిని పరామర్శించిన పాత్రికేయులు




**రైల్వే కోడూరు మే 02 సూర్య న్యూస్:** ఓబులవారిపల్లి మండల వైసీపీ సీనియర్ నాయకులు ఎల్లాయిపల్లి జరుగు నారాయణరెడ్డి అనారోగ్య కారణం చేత ఆసుపత్రిలో చికిత్స పొంది ఎల్లాయపల్లిలోని స్వగృహానికి చేరుకున్న సందర్భంగా సీనియర్ పాత్రికేయులు డాక్టర్ బియ్యాల రమణ,హరి పరామర్శించి ఆరోగ్య పరిస్థితిని అడిగి తెలుసుకున్నారు ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ పేదలకి పక్షపాతిగా పేరుగాంచి సర్పంచ్ గా ప్రజలకు ఆదర్శవంతమైన ఉత్తమ సేవలు అందించిన గొప్ప వ్యక్తిత్వం ఉన్న నాయకుడు సంఘసంస్కర్త జరుగు నారాయణరెడ్డి త్వరగా కోలుకోవాలని ఆకాంక్షిస్తున్నామన్నారు.

# మహాభారత కథ :భీష్మ పితామహుడి జననం

**చిన్నగొట్టిగల్లు ఏప్రిల్ 02 సూర్య న్యూస్ :** స్థానిక యడంవారిపల్లి లో జరుగుతున్న మహాభారతం హరికథలో దాసురాలు సువర్ణ హస్త కంకణ బిరుదాంకితురాలైన ఉష తన చక్కటి అభినవంతో సభను రక్తికట్టించేలా భీష్మ జననం గురించి వివరించారు. ఈ సందర్భంగా హరి కథ దాసురాలు ఉష మాట్లాడుతూ మహాభారతంలో అద్భుత ఘట్టాన్ని వివరించింది. గంగ ప్రేమలో తలమునకలైన శాంతనుడు ఆమెను అర్ధాంగి గా ఒప్పుకున్నాడు..గర్భవతి అయ్యిన ఆమె చక్కని కొడుకుని కన్నది. వెంటనే ఆ శిశువుని నదీతీరానికి తీసుకువెళ్ళి నదిలో ముంచివేసింది. తనకు కలిగిన మొట్టమొదటి సంతానాన్ని గంగ నదిలో ముంచి వేసిందన్న విషయం శాంతనుడు నమ్మలేకపోయాడు . అతని గుండె పగిలిపోతోంది, కాని గంగ పెట్టిన షరతు గుర్తుకు వచ్చి అడిగితే గంగ తనను వీడి వెళ్ళిపోతుందని తెలిసి మౌనంగా ఉండిపోయాడు. ఎంతో సంతోషంగా ఉన్న రాజు ఇప్పుడు శోకసముద్రంలో మునిగాడు. భార్య మీదున్న ఎనలేని ప్రేమతో ఇద్దరూ కలిసి ఉండటంతో అమె మరొక కొడుకుని కనింది. ఒక్క పలుకు పలకకుండా రెండో శిశువుని కూడా నదిలో ముంచివేసింది. శంతనునికి పిచ్చి పట్టినంత పని అయింది. ఆమె ఎనిమిదవ శిశువుని ముంచే ప్రయత్నం చేస్తుండగా శాంతనుడు శిశువుని లాక్కుని "చాలు, ఈ అమానుష కార్యం ఎందుకు చేస్తున్నావు?" అని గంగని ప్రశ్నించాడు. ఆయన ఇక దీనిని సహించలేని స్థితికి వచ్చాడు, కాని ఏమైనా అడిగితే ఆమె వెంటనే వెళ్ళిపోతుందని ఆయనకు తెలుసు. రెండూ, మూడూ, నాలుగు ఇలా ఏడుగురు కన్న పిల్లల్ని నీటిలో ముంచిన గంగని చూసి శాంతనుడు పూర్తిగా దిగులు పెట్టుకుని భార్య వైపు భయంగా చూసాడు. ఎనిమిదవ శిశువు జన్మించాడు. నిస్సహాయంగా శాంతనుడు గంగతో నదీ తీరానికి వెళ్ళాడు. ఆమె ఎనిమిదవ శిశువుని ముంచే ప్రయత్నం చేస్తుండగా శాంతనుడు శిశువుని లాక్కుని "చాలు, ఈ అమానుష కార్యం ఎందుకు చేస్తున్నావు?" అని గంగని ప్రశ్నించాడు. "షరతును మర్చిపోయి మాట్లాడుతున్నావు, నేను వెళ్ళే సమయం వచ్చింది, కానీ మీకు కారణం చెప్పటం నా బాధ్యత కనుక ఎందుకు చేశానో వినండి" అంది గంగ

**వశిష్టుల శాపం:–** వశిష్ట ముని గురించి విని ఉంటారు మీరు.



నందిని అనే దివ్య లక్షణాలు కల ఒక ఆవు ఆయన ఆశ్రమంలో ఉంది. ఒకరోజు ఎనిమిదిమంది వసు దేవతలు తమ భార్యలతో కలిసి భూలోకానికి దిగారు. వారు విహారంలో ఉన్నారు. వారు వశిష్టుని ఆశ్రమంలో తిరుగుతూ ఆశ్రమంలోని దివ్యమైన నందినిని చూసి, ప్రభాసుడు అనే ఒక వసువు భార్య "నాకు ఇది కావాలి" అని అడిగింది. ప్రభాసుడు అలోచించకుండా "పద తెచ్చుకుందాము" అంటూ ఒప్పుకున్నాడు. వాళ్ళలో ఒకరిద్దరు వసులు "ఇది వశిష్టుని ఆవు, మనది కాదు మనం తీసుకు వెళ్ళడం సరికాదు" అంటూ అడ్డుచెప్పారు. ప్రభాసుని భార్య "పిరికివాళ్ళు వంకలు చెపుతారు. ఆవుని తేలేకనే ధర్మాలు చెపుతున్నారు" అంటూ వారిని ఎగతాళి చేసింది. ప్రభాసుడు గొప్ప వీరునిలాగా తన అనుచరులతో కలిసి ఆవుని దొంగిలించ బోయాడు. వశిష్టుడు తన ప్రియమైన ఆవుని తీసుకువెళ్తున్నారని గ్రహించి, వాళ్ళని పట్టుకుని "మీకెంత ధైర్యం? అతిధులుగా మా దగ్గరికి వచ్చారు, మీకు తగు ఆతిధ్యం ఇచ్చాము, ఇప్పుడు మీరు మా ఆవుని దొంగిలిస్తున్నారా? " అని కోపించి, వాళ్ళని "మీరు మానవులుగా జన్మించండి, భూమి మీద నడవండి, అందరిలాగా జీవించి అందరిలాగా మరణించండి" అంటూ శపించాడు. ఆ వసువులు నా వద్దకు వచ్చి, దేవలోకంలో నాకు మానవ జన్మ కలగాలని శపించబడటం తెలిసి "మమ్మల్ని నీ గర్భంలో పుట్టేటట్టు, మా జన్మను ఈ భూమిమీద వీలైనంత క్లుప్తంగా ఉండేటట్టు చూడు" అని నన్ను వేడుకున్నారు అన్నది గంగ

**భీష్మ పితామహుడి బాల్యం:** "నేను వారి కోరికను మన్నించి వారిని కని ఈ భూమిమీద వారి జీవితం తొందరగా ముగియడానికి తోడ్పడ్డాను. ఏడుగురిని రక్షించాను కానీ ఎనిమిదవ వాడైన ప్రభాసుడి ప్రాణం మీరు రక్షించారు. ప్రభాసుడే దొంగతనాన్ని రెచ్చగొట్టాడు కనుక బహుశా అతనికి ఈ భూమి మీద ఎక్కువ కాలం ఉండవలసి ఉంది. ఇప్పుడు చంటి బాలుడు కనుక నేను నాతో తీసుకువెళ్ళి పదహారు సంవత్సరాల వయసులో మీ దగ్గరికి తీసుకు వస్తాను, అప్పటికి మంచి రాజుకు ఉండవలసిన అర్హతలన్నీ అతనికి ఉండేటట్లు పెంచుతాను" అని గంగ తన వివరణ ఇచ్చింది. గంగ పిల్లవాడిని తీసుకుని వెళ్ళిపోయింది. శాంతనుడు దుఃఖం రాజ్య కార్యకలాపాల్లో శ్రద్ధ కోల్పోయాడు. ఒకప్పుడు గొప్ప రాజైన శాంతనుడు ఇప్పుడు ఒంటరిగా, నిరుత్సాహంగా ఏమి చేయాలో తెలియక బాధలో మునిగాడు. పదహారు సంవత్సరాలు గడిచాక. గంగ తమ కొడుకు దేవవ్రతుదిని తిరిగి తీసుకుని వచ్చి శాంతనుడికి అప్పగించింది. పదహారు సంవత్సరాలు గడిచాక. గంగ తమ కొడుకు దేవవ్రతుడిని తిరిగి తీసుకుని వచ్చి శాంతనుడికి అప్పగించింది. దేవవ్రతుడు విలువిద్యను పరశురాముడి నుండీ, వేదాలు బృహస్పతి నుండీ నేర్చుకున్నాడు. విద్యలన్నీ గొప్ప గురువుల దగ్గర నేర్చుకుని దేవవ్రతుడు రాజు కావడనికి సిద్ధంగా ఉన్నాడు. చక్కగా ఎదిగి బాధ్యతలకి సిద్ధంగా ఉన్న కొడుకుని చూసుకుని శాంతనుడు నిరుత్సాహాన్ని వదలి ఎంతో ఉత్సాహంతో ప్రేమతో కొడుకుని స్వీకరించాడు. యువరాజుగా నియమించి పట్టం కట్టాడు. సమర్థుడైన దేవవ్రతుడు, శాంతనుని పర్యవేక్షణలో అతని ఉత్తరువులు తీసుకుని రాజ్యపాలన చూసుకోగా శాంతనుడు తిరిగి సంతోషంగా, నిశ్చింతగా ఉన్నాడు. తిరిగి వేటకు అడవికి వెళ్ళి శాంతనుడు మళ్ళీ ప్రేమలో పడ్డాడు.

సూర్య
శనివారం 03 మే, 2025

## విద్యుత్ ట్రాన్స్ ఫార్మర్ ను ప్రారంభించిన
# మునిసిపల్ చైర్ పర్సన్ డి.ఈ. రమేష్ కుమార్

**హిందూపురం మే 02సూర్య న్యూస్** స్థానిక శాసన సభ్యులు పద్మభూషణ్ నందమూరి బాలకృష్ణ ఆదేశాల మేరకు పట్టణంలో భాగ్య నగర్ లో క్రొత్త విద్యుత్ ట్రాన్స్ ఫార్మర్ ను



మునిసిపల్ చైర్ పర్సన్ డి.ఈ. రమేష్ కుమార్, ఎమ్మెల్యే వ్యక్తిగత కార్యదర్శులు సురేంద్ర, శ్రీనివాస రావు ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ భాగ్య నగర్ ఏరియా ప్రజలు విద్యుత్ ట్రాన్స్ ఫార్మర్ లేక వారు ఇబ్బంది పడుతుండటంతో, వారు ఇచ్చిన అర్జీ మేరకు భాగ్య నగర్ ని సందర్శించి, వారు పడుతున్న ఇబ్బందిని తెలుసుకొని వారికి వెంటనే 100కేవీ కెపాసిటీ గల క్రొత్త విద్యుత్ ట్రాన్స్ ఫార్మర్ ను ఏర్పాటు చేయడం జరిగినది. ఈ కార్యక్రమంలో కౌన్సిలర్ మద్దన జయరాములు, వార్డు ఇంచార్జ్ వెంకటస్వామి, టీడీపీ నాయకులు నాగేంద్ర, చంద్ర, నరసింహమూర్తి, రామచంద్ర, రాజు, ఎలక్ట్రికల్ ఏ .ఈ. లక్ష్మీకాంత్ తదితరులు పాల్గొన్నారు.

## మూగజీవాల దాహార్తిని తీర్చేందుకే
# నీటి తొట్ల ఏర్పాటు


నూతనంగా నిర్మించిన నీటి తొట్టిని పరిశీలిస్తున్న ఉపసంచాలకులు రమణయ్య




**రుద్రవరం మే 02 సూర్య న్యూస్** వేసవిలో మూగజీవాల దాహార్తిని తీర్చేందుకు నీటి తొట్ల నిర్మాణాలను ఏర్పాటు చేయడం జరుగుతుందని పశుసంవర్ధక శాఖ ఉపసంచాలకులు రమణయ్య అన్నారు. శుక్రవారం మండల కేంద్రంలో నూతనంగా నిర్మించిన నీటి తొట్లను ఆయన పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రభుత్వం మూగజీవాల దాహార్తిని తీర్చేందుకు నీటి తొట్లను నిర్మించడం పాడి రైతులకు ఎంతో ఉపయోగ పడుతుందని ఆయన తెలిపారు. ఈయన వెంట పశు వైద్యాధికారి మనోరంజన్ ప్రతాప్ , కాంట్రాక్టర్ రాజారావు, ఉపాధి హామీ పథకం టి ఏ లు ,సిబ్బంది పలువురు పాల్గొన్నారు.

## తెలుగుదేశం పార్టీ ఎమ్మెల్యే జెసి అస్మిత్ రెడ్డి చేతుల మీదుగా
# అన్నదాతలకు వ్యవసాయ పనిముట్ల పంపిణీ


**యాడికి మే 02 సూర్య న్యూస్** మండల కేంద్రంలోని మండల ప్రజా పరిషత్ సమావేశ భవనంలో యాడికి మరియు పెద్దవడుగూరు మండల రైతులకు రాయితీపై వ్యవసాయ



పనిముట్లు తాడిపత్రి శాసన సభ్యులైనా జే సి అస్మిత్ రెడ్డి శుక్రవారం పంపిణీ చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో రైతులకు వ్యవసాయ పనిముట్ల తో పాటు, నేల ఆరోగ్య పత్రాలు, కిసాన్ డ్రోన్ మంజూరు పత్రాలు ఇవ్వడం జరిగినది. ఈ కార్యక్రమాన్ని ఉద్దేశించి గుత్తి సహాయ వ్యవసాయ సంచాలకులు వెంకట రాముడు మాట్లాడుతూ ప్రస్తుతం వ్యవసాయ శాఖ ద్వారా రైతులకు రాయితీపై వ్యవసాయ పనిముట్లు, రైతులకు ప్రత్యేక గుర్తింపు కార్డులు, గడచిన రబి సీజన్ కు యాడికి మరియు పెద్దవడుగూరు మండలాలను కరువు మండలాలుగా గుర్తించినందున పంట నష్టపోయిన రైతుల వివరాలు నమోదు చేస్తున్నామని తెలియజేశారు. ఈ కార్యక్రమాన్ని ఉద్దేశించి తాడిపత్రి శాసనసభ్యులు జేసి అస్మిత్ రెడ్డి మాట్లాడుతూ ప్రస్తుత ప్రభుత్వం రైతులకు అండగా ఉంటుందని నాణ్యమైన విత్తనాలు ఎరువులు పంపిణీ చేస్తామని వ్యవసాయ పనిముట్లు అవసరమైన రైతులందరికీ రాయితీపై ఇస్తామని రైతు సోదరులందరూ ఈ అవకాశాన్ని వినియోగించాలని తెలియజేశారు. ఈ కార్యక్రమానికి యాడికి మరియు పెద్దవడుగూరు, వ్యవసాయ అధికారులు, యాడికి మండలం తహసిల్దార్ ప్రతాప్ రెడ్డి మరియు ఎంపీడీవోలు, మండల కన్వీనర్ రుద్రమ నాయుడు మండల టిడిపి నాయకులు వేలూరు రంగయ్య మరియు రైతులు పాల్గొన్నారు.

## మంత్రి సత్య కుమార్ యాదవ్ సహకారంతో ధర్మవరం
# ప్రజల ఆరోగ్య భద్రత కోసం ఐదు నూతన జిమ్‌లు

**ధర్మవరం మే 02 సూర్య న్యూస్** ధర్మవరం అభివృద్ధి దిశగా ప్రతి ఒక్కదశలో ప్రభుత్వ మద్దతుతో ముందుకు తీసుకెళ్లేందుకు మంత్రి సత్య కుమార్ యాదవ్ కట్టుబడి ఉన్నారని



హరీష్ బాబు వెల్లడించారు. ధర్మవరం పట్టణ ప్రజల శ్రేయస్సును దృష్టిలో ఉంచుకొని ఆరోగ్యశాఖ మంత్రి సత్యకుమార్ యాదవ్, ఎంపీ నిధుల ద్వారా ధర్మవరం పట్టణంలో నూతనంగా ఐదు జిమ్‌లు ఏర్పాటు చేయాలని నిర్ణయించారు. ఈ జిమ్‌లు ప్రజల శారీరక ఆరోగ్యం, ఫిట్‌నెస్‌కు తోడ్పడేలా ఆధునిక సదుపాయాలతో ఏర్పాటు కానున్నాయి. ఈ జిమ్‌లను జనసాంద్రత కలిగిన వంటి శివనగర్, ఎం.జీ కాలనీ, దుర్గా నగర్, రామ్ నగర్, పోలీస్ క్వాటర్స్ వంటి ముఖ్య ప్రాంతాల్లో ఏర్పాటు చేయాలని నిర్ణయించారు. ఈ నేపథ్యంలో శుక్రవారం రోజున మంత్రి నియోజకవర్గ ఇంచార్జ్ హరిష్ బాబు, మున్సిపల్ కమిషనర్ ప్రమోద్ కుమార్ గారితో కలిసి ఆయా ప్రాంతాల్లో స్థలాలను ప్రత్యక్షంగా పరిశీలించారు. ఈ సందర్భంగా హరీష్ బాబు మాట్లాడుతూ స్థానిక ప్రజల నుంచి సుజనాభిప్రాయాలు సేకరించి, తగిన సౌకర్యాలు ఉన్న ప్రదేశాల ఎంపిక జరగనుందని తెలిపారు. అలాగే ఈ కార్యక్రమం ద్వారా పట్టణ ప్రజలకు అందుబాటులో ఉచితంగా ఆరోగ్యభద్రతకు అవసరమైన వాయవ్య సాధనాల సదుపాయం మరియు యువతతో పాటు అన్ని వయసులవారూ ఈ జిమ్ముల ద్వారా లాభం పొందగలుగుతారు అని పేర్కొన్నారు. ధర్మవరం అభివృద్ధి దిశగా ప్రతి ఒక్కదశలో ప్రభుత్వ మద్దతుతో ముందుకు తీసుకెళ్లేందుకు మంత్రి సత్య కుమార్ యాదవ్ గారు కట్టుబడి ఉన్నారని హరీష్ బాబు వెల్లడించారు. ఈ కార్యక్రమంలో మంత్రి కార్యాలయ సిబ్బంది, మున్సిపల్ సిబ్బంది, బిజెపి నాయకులు బిల్లే శ్రీనివాసులు, జూటూరు వెంకటేష్, కుంచుపు నారప్ప, తదితరులు పాల్గొన్నారు.

# ఆర్డిటి సేవలు కొనసాగించాలి

**హొళగుంద మే02 సూర్య న్యూస్:** మండలంలోని ఎల్లార్తి గ్రామంలో సర్పంచ్ కురువ చామండిశ్వరి ఆధ్వర్యంలో సేవ్ ఆర్డీటి సేవ్ పూర్ పీపుల్ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ జిల్లా ఉపాధ్యక్షుడు యస్ కె గిరి మాట్లాడుతూ మహనీయుడు ఫాదర్ ఫేర్రర్ అనంతపురం జిల్లాలో 1969 సంవత్సరంలో చిన్న చినుకుగా ప్రారంభించిన ఆర్డిటి సేవలు నేడు దాదాపు మూడు జిల్లాలో విస్తరించి పేదల పాలిట సంక్షేమ ప్రధాయినిగా మారింది. ఆరోగ్యం బాలేదు మన ఆర్డీటి ఉంది చదువు కోవాలనుంది మన ఆర్డీటి ఉంది ఇల్లు




కట్టుకోవాలని ఉంది దానికి మన ఆర్డీటి ఉంది ప్రతి పెద్దవాళ్లకు మన ఆర్డీటి అండగా ఉంది అంటూ భావించే నిరుపేదలకు నేడు ఆర్డిటి సేవలు నిలిపివేయడంతో నిరుద్యోగులు ఎంతో ఇబ్బందుల్లో ఉన్నారన్నారు. కేంద్ర ప్రభుత్వం ఎఫ్సిఆర్ఏ రెన్యూవల్ నిలిపి వేయడంతో మూడు జిల్లాలో 4.50 లక్షల మంది ఇబ్బంది పడుతున్నారనీ, కావున కేంద్ర ప్రభుత్వం ఎఫ్సిఆర్ఏ రెన్యూవల్ చేసి ఆర్డీటి సేవలు కొనసాగించాలని వారు డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో రాజా, ఈరన్న, వెంకటేష్, ఈరన్న, అలీ, గాదిలింగ, లసుమన్న తదితరులు పాల్గొన్నారు.

## మంత్రి పర్యటనను...
# విజయవంతం చేయండి



**సీతారామపురం మే 02 సూర్య న్యూస్** ఉదయగిరి శాసన సభ్యులు కాకర్ల సురేష్ ఆధ్వర్యం లో వింజమూరు మండల కేంద్రం లోని సామాజిక ఆరోగ్య కేంద్రం నందు నూతన దయా లసిస్ సెంటర్ ప్రారంభోత్సవ కార్యక్రమానికి శనివారం వస్తున్న ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ఆరోగ్యశాఖ మంత్రి సత్య కుమార్ యాదవ్ వస్తున్న సందర్భంగా మండలంలోని టిడిపి జనసేన బిజెపి కూటమి కార్యకర్తలు నాయకులు అందరూ పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని మండల టిడిపి కన్వీనర్ కప్ప ప్రభాకర్ రాజు కోరారు .

## మాజీ ఎం.పి.టి.సి. దడియాల అది ని పరామర్శించిన
# ఎమ్మెల్యే జెసిఅష్మిత్ రెడ్డి



**యాడికి మే 02 సూర్య న్యూస్** మండల కేంద్రంలోని కోన రోడ్డులో నివాసం ఉంటున్న మాజీ ఎం.పి.టి.సి. దడియాల ఆది మార్చి నెలలో సాయంత్రం ఏడు గంటలకువాకింగ్ వెళ్లి వస్తూ ఉండగా యాడికి నుండి గుత్తి కి వెళ్లే ద్విచక్ర వాహనం ఢీకొని ఇంటి వద్ద విశ్రాంతి తీసుకుంటున్న మాజీ ఎం.పీ.టీ.సీ. దడియాల ఆది ని తాడిపత్రి శాసనసభ్యులు అష్మిత్ రెడ్డి ఇంటి వద్దకెళ్లి పరామర్శించడం జరిగినది. ఈ కార్యక్రమంలో తెలుగుదేశం, నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

## కుల గణనతో అన్ని వర్గాల
# ప్రజలకు సమన్యాయం

మండల కేంద్రం లో మోడీ కి పాలాభిషేకం

మండల బిజెపి అధ్యక్షుడు నాయం శ్రీనివాస్

**మహబూబాబాద్ మే 02 సూర్య న్యూస్:** స్వాతంత్రం వచ్చిన నాటి నుంచి 1956 లో కుల గణన చేసి వదిలేసిన కాంగ్రెస్ ప్రభుత్వం, అధికారంలో లేకపోయేసరికి కులగణన గుర్తుకొచ్చిందని




బయ్యారం మండల బిజెపి అధ్యక్షుడు నాయిని శ్రీనివాస్ విమర్శించారు. శుక్రవారం మండల కేంద్రంలో మోడీ ప్రభుత్వం బీసీల పక్షాన ఉన్నదని, ప్రజల పక్షాన ఉండేందుకు కుల గణన సహాయ పడుతుందని, ఈ సాహసోపేతమైన నిర్ణయం తీసుకున్నదని కొనియాడారు. రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం కులగణన అంటూ స్పష్టమైన కులగణనను చేయలేదని కొన్ని కులాలను బీసీలను కలిపి బీసీలు గా అభివర్ణించారని దుయ్యబట్టారు. ఈ సందర్భంగా మోడీ చిత్రపటానికి నాయకులు పాలాభిషేకం నిర్వహించి కులగణన పారదర్శకతతో చేసి పరిపాలన అందరికీ అందే విధంగా కృషి చేయనున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో తుమ్మల శ్రీనివాస్, నరేష్, మల్లేష్, ఉపేంద్ర, దాసరి క్రాంతి, కృష్ణ, కొరియాల చంద్రయ్య, ఈసం రామ్మూర్తి, ఉపేంద్ర తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా ఆదిశంకరాచార్యుల
# జయంతి వేడుకలు

**ఆళ్ళగడ్డ మే 02సూర్య న్యూస్:** అద్వైత సిద్ధాంతకర్త ఆదిశంకరాచార్యులు దైవాంశ సంభూతుడని, అతి పిన్న వయసులోనే అపారమైన ప్రజ్ఞ, శాస్త్ర పాండిత్యాని కలిగిన ధీశాలి అని ప్రముఖ సంస్కృత పండితులు, వ్యాఖ్యాత డాక్టర్ దివి హయగ్రీవా చార్యులు అన్నారు. ఆళ్ళగడ్డ పట్టణం మల్లిఖార్జున శాస్త్రి వీధిలోని శ్రీ ఆదిశంకరాచార్య మందిరం నందు తిరుమల తిరుపతి దేవస్థానములు హిందూ ధర్మ ప్రచార పరిషత్ ఉమ్మడి కర్నూలు జిల్లా శాఖ ఆధ్వర్యంలో గత నాలుగు రోజులుగా జరుగుతున్న ధార్మిక, ఆధ్యాత్మిక, సాంస్కృతిక కార్యక్రమాల ముగింపు సందర్భంగా వారు శంకరవైభవంపై ప్రవచించారు. ముప్పై రెండు సంవత్సరాల వయసులోనే దేశం నలుచెరగులా పీఠాలను ఏర్పాటు చేసి, ఈ దేశ, సంస్కృతులను కాపాడుటకు కృషి చేసిన కారణ జన్ముడని ఉద్ఘాటించారు. ఈ సందర్భంగా ఉదయం స్వామివారికి పంచామృతాభిషేకం, విశేష పూజలు, అలంకరణ, గోమాతకు పూజలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో శ్రీ శంకరాచార్య ఆలయ ధర్మకర్త విశ్రాంత జిల్లా న్యాయమూర్తి కాశీభట్ల శివప్రసాద్, బెంగుళూరు ఇన్కమ్ టాక్స్ అసిస్టెంట్ కమిషనర్ శేష శైలేంద్ర %×.=.ా%., తిరుమల తిరుపతి దేవస్థానములు హిందూ ధర్మ ప్రచార పరిషత్ ఉమ్మడి కర్నూలు జిల్లా శాఖ కార్యనిర్వాహకులు డాక్టర్ మల్లు వేంకటరెడ్డి, ధర్మ ప్రచార మండలి సభ్యులు టి.వి.వీరాంజనేయరావు, జాతీయ సాహిత్య పరిషత్ జిల్లా సమన్వయకర్త సి.రామకృష్ణ, శ్రీ ఆదిశంకరాచార్య మందిర నిర్వాహకులు కాశీభట్ల వెంకట విజయలక్ష్మి, అడ్వకేట్ సాయి స్వరూప్, సత్య ప్రసాదు, శ్రీకాంత్ రెడ్డి, శ్రీ ఆదిశంకర సేవా సత్సంగ్ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.






## క్రమం తప్పకుండా బీపీ,షుగర్ ఉన్న వారు
# కంటి పరీక్షలను చేయించుకోవాలి..

కంటి వైద్య నిపుణులు డాక్టర్ నరసింహులు.



**ధర్మవరం మే 02 సూర్య న్యూస్** క్రమం తప్పకుండా బిపి, షుగర్ ఉన్నవారు తప్పనిసరిగా కంటి పరీక్షలను చేయించుకోవాలని అప్పుడే కంటిచూపు బాగుంటుందని కంటి వైద్య నిపుణులు, రిటైర్డ్ జిల్లా అంధత్వ నివారణ అధికారి డాక్టర్ నరసింహులు తెలిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఈనెల 4వ తేదీ ఆదివారం పట్టణంలోని ఎస్బిఐ కాలనీ మధు కంటి ఆసుపత్రి లో ఉదయం 9 గంటల నుండి మధ్యాహ్నం రెండు గంటల వరకు ఉచిత కంటి (రెటీనా) పరీక్షల శిబిరమును నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ఈ శిబిరానికి కన్ను స్పెషలిస్ట్ అనంతపురం శ్రీ చక్ర కంటి ఆసుపత్రి కంటి వైద్య నిపుణులు, డాక్టర్. ఎస్. ఈశ్వర్ కూడా హాజరవుతున్నట్లు వారు తెలిపారు. ఈ శిబిరంలో చక్కెర వ్యాధి అధిక రక్తపోటు వ్యాధిగ్రస్తులకు అవగాహన కూడా కల్పించడం జరుగుతుందని తెలిపారు. ప్రస్తుతం పటిష్టమైన చికిత్సలతో షుగరు, బిపి అదుపులో ఉంచుకుంటున్నారని తెలిపారు. ఈ బీపీ షుగర్ సమాజంలో అనేక దుష్పరిణామాలు చోటు చేసుకుంటున్నాయని తెలిపారు. దీనివల్ల గుండె, మెదడు, మూత్రపిండాలు, కంటి సమస్యలకు గురవుతున్నారని తెలిపారు. రెటీనాలో రక్తనాళాలు పరిణామాలుగా చెంది రక్తం గడ్డకట్టే అవకాశం ఉందని, దీనివల్ల కంటిచూపు కోల్పోయే ప్రమాదం ఉందన్నారు. కావున ముందస్తుగా వీటిని గుర్తించాల్సిన అవసరం ఎంతైనా ఉందని తెలిపారు. రెటీనా పతి రాకుండా జాగ్రత్తలు వహించాలని తెలిపారు. కావున ఈ కంటి, రెటీనా పరీక్షల ఉచిత శిబిరాన్ని ప్రజలందరూ సద్వినియోగం చేసుకొని తమ కంటి చూపును కాపాడుకోవాలని తెలిపారు.

# ఆర్డిటికే ఎఫ్ సి ఆర్ ఏ నిధుల నిలుపుదలపై అఖిలపక్ష సమావేశం

**ధర్మవరం లో సీపీఐ ఆధ్వర్యంలో రౌండ్ టేబుల్ సమావేశం..,.తీవ్రస్థాయిలో గళాన్ని వినిపించి రాజకీయ, ప్రజా సంఘాల పార్టీల నేతలు**

**ధర్మవరం మే 02 సూర్య న్యూస్** ప్రభుత్వాలకు సమాంతరంగా ప్రజలకు సేవలు అందిస్తున్న ఆర్డిటి సంస్థకు ఎఫ్.సి.ఆర్.ఏ నిధులు నిలిపివేయడం సరైంది కాదని ధర్మవరం నియోజకవర్గ అఖిలపక్ష నాయకులు తీవ్రస్థాయిలో తమ గళాన్ని వినిపించారు. ఆర్డిటి సంస్థకు ఎఫ్.సి.ఆర్.ఏ నిధులు నిలిపివేయడంపై ఎన్జీవోస్ నందు రౌండ్ టేబుల్ సమావేశంలో సిపిఐ, సిపిఎం, జనసేన, సిపిఐ ఎంఎల్ , ఎమ్మార్పీఎస్,బిఎస్పీ డిహెచ్పిఎస్ తో పాటు అన్ని రాజకీయ పార్టీలు స్వచ్ఛంద సంస్థలు ప్రతినిధులు మేధావులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఉమ్మడి జిల్లాలో ఆర్డిటి అందిస్తున్న సేవలు ఆర్డిటి ఏ వర్గానికి ఏ మతానికో సంబంధించింది కాదని.. అన్ని సంస్థలతో సమానంగా ఆర్డిటిని చూడడం సరైనది కాదని తెలిపారు. ఆ సంస్థ అందించే సేవలు ఒకసారి పరిశీలించాలన్నారు. కరువు ప్రాంతమైన ఉమ్మడి అనంత జిల్లాకి ఆర్డిటి ఒక వర ప్రసాదం అని ఆర్,డి,టి,సంస్థ జిల్లాలో పేదలకు అనేక సహాయ సహకారాలు అందించిందని ఎంతో మందికి విద్య వైద్యాన్ని అందించి ఉద్యోగ అవకాశాలు కల్పిస్తూ మరోపక్క జిల్లా లో



క్రీడాకారులను ఎంతోమందిని తయారు చేసినటువంటి సంస్థగా కరోనా లాంటి క్లిష్ట సమయంలో ప్రజలకు వైద్యం అందించి ఎంతో మంది ప్రాణాలు నిలబెట్టినటువంటి ఆర్డిటిని మనం కాపాడుకోవాల్సిన అవసరం ఎంతైనా ఉందన్నారు. దీని కోసం అందరము రాజకీయాలకు అతీతంగా ప్రయత్నం చేయాలని కోరడం జరిగింది అని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎస్ టి యు ఉపాధ్యాయుల సంఘం స్టేట్ కౌన్సిలర్ సుధాకర్ గారు సిపిఐ నియోజకవర్గ కార్యదర్శి మధు, సిపిఎం పట్టణ కార్యదర్శి జంగాలపల్లి పెద్దన్న, చేనేత కార్మిక సంఘం రాష్ట్ర నాయకులు జింక చలపతి, జనసేన పట్టణ అధ్యక్షులు శ్యామ్ కుమార్, ఎమ్మార్పీఎస్ జిల్లా నాయకులు కేసగాళ్ల వెంకటేష్, రైతు సంఘం జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ కాటమయ్య, సిఐటియూ జిల్లా నాయకులు జేవి రమణ, అయూబ్ ఖాన్,బీఎస్పీ పార్టీ ఇంచార్జ్ వినయ్, సిపిఐ పట్టణ కార్యదర్శి పూలశెట్టి రవికుమార్,సహాయ కార్యదర్శి ఎర్రంశెట్టి రమణ,డిహెచ్పిఎస్ జిల్లా అధ్యక్షులు రామకృష్ణ, చేనేత కార్మిక సంఘం జిల్లా గౌరవ అధ్యక్షులు గుర్రం వెంకటస్వామి,సిపిఐ మండల కార్యదర్శి బండల వెంకటేష్, ఏఐఎస్బి జిల్లా ప్రధాన కార్యదర్శి పోతులయ్య, పి ఎస్ యు విద్యార్థి సంఘం రాష్ట్ర అధ్యక్షుడు నరేంద్ర, మహిళా సమాఖ్య తరఫున లలితమ్మ,లింగమ్మ,ఈరమ్మ తదితరులు పాల్గొన్నారు.

EDITED PUBLISHED AND WONEDBY N.MAHESWARA REDDY PUBLISHED AT D.NO 1/171/2 DEVANAKONDA (M&POST) 518465, KURNOOL DIST, AP, PRINTED AT SRI LAKSHMI OFFSET PRINTERS AND PUBLICATIONS D.NO 1/171/2 DEVANAKONDA (M&POST)518465 KURNOOL DIST. CONTRACT CELL NO. 9010008143,RNI APTEL 2022/82194 Gmail :suryavelugutelugu daily@gmail.com

## పట్టా భూమిలో మట్టి తోలుకోవాలన్నా...

# అనుమతులు తప్పని సరి

### అక్రమంగా మట్టి తరలించిన వారిపై చర్యలు తప్పక తీసుకుంటాం

**: బయ్యారం తహశీల్దార్ బి.విజయ**



**మహబూబాబాద్ మే 02 సూర్య న్యూస్:-** బయ్యారం మండలంలో అక్రమ మట్టి తోలకాలపై మట్టి దొంగలపై పలు దినపత్రికలలో ఏప్రిల్ నెల 24 నుండి 29 వరకు వరుస కథనాలను అందిస్తున్న విలేకరులతో బయ్యారం తాహశీల్దార్ బి.విజయ శుక్రవారం మాట్లాడుతూ సోలం వారి కుంటలో,మండలంలో ఏ ఇతర కుంటలలో, చెరువులలో రెవిన్యూ భూములలో,రైతు పట్టా భూములకు సంబంధిత శాఖల, అధికారుల అనుమతి లేకుండా మట్టి తరలించడం నేరమని,సోలేం వారి కుంటలో మట్టి తవ్వాకాలు జరిపిన వారికీ ఎటువంటి అనుమతులు లేవని తెలిపారు.సోలెం వారి కుంట రెవెన్యూ పరిధిలోని 204 సర్వే నెంబర్ లో కలిగి ఉన్నట్లు సర్వేయర్ తో సర్వే చేసినట్లు తెలిపారు.ఆ సర్వే నెంబర్లో చిన్నపాటి కుంట ఉండటంతో దానిని గుర్తించి మండల ఇరిగేషన్ అధికారులకు, మైనింగ్ అధికారులకు పత్రిక కథనాలపై ఎప్పటికప్పుడు సమాచారం అందించామని తెలిపారు.వారిచ్చే సమాచారాన్ని బట్టి సోలెంవారికుంటలో మట్టి తవ్వాకాల జరిపిన వారు ఆ మట్టి ఎక్కడికి తరలించారు.కుంటలో ఎన్ని క్యూబిక్ మీటర్ల మట్టి తరలింపు జరిగింది,అనే దానిని సర్వే చేపట్టి,పరిశీలించి దర్యాప్తు చేపట్టి చట్టపరంగా అక్రమ మట్టి తవ్వకం దారులపై చర్యలు తీసుకొని తగు నివేదికను జిల్లా అధికారులకు పంపించడం జరుగుతుందని వారు తెలిపారు.దీనిపై ఇరిగేషన్ సబ్ డివిజనల్ అధికారి కృష్ణ ను వివరణ కోరగా సోలెం వారి కుంట మా పరిదిలో లేదు.చిన్న కుంట జాతీయ ఉపాధి హామీలో నిర్మాణం జరిగింది.ఈ ప్రాంతం బయ్యారం రెవిన్యూ పరిధిలోనే ఉన్నట్లు సమాచారం.మా పరిదిలో ఉంటే ఎప్పుడో తగు చర్యలు తీసుకునే వాళ్ళం అని అన్నారు.

## అమరావతి పున:నిర్మాణం..

# నవ్యాంధ్ర ప్రగతికి దోహదపడే సరికొత్త ప్రయాణం

**: మాజీమంత్రి ప్రత్తిపాటి**



**ఏపీ స్టేట్ బ్యూరో మే 02సూర్య న్యూస్:** రాష్ట్రానికే తలమానికమైన రాజధాని అమరావతి పునర్నిర్మాణ పనుల ప్రారంభ ఘట్టం, తెలుగు ప్రజలకు కనివినీ ఎరుగని గొప్ప సంబరంగా నిలిచింది. నేడు మోదీ ప్రారంభించే పున: నిర్మాణం.. నవ్యాంధ్ర ప్రగతికి ఎంతగానో దోహదపడే సరికొత్త ప్రయాణం కానుంది. రాజధా నిలో నిన్నటి నుంచి ప్రారం భమైన పనులు జోరు.. రాష్ట్రానికి వచ్చే పరిశ్రమలు, పెట్టుబడుల జోరును పెంచుతుందనే చెప్పాలి. ఆంధ్రమాత గర్వించేలా, భరతమాత పుల కించేలా ప్రజారాజధాని నిర్మాణం జోరుగా సాగనుంది. గత పాలకుల దుష్ట, స్వార్థ రాజకీయాలకు బలైన అమరావతి కూటమిప్రభుత్వ రాకతో బతికి బంగారు బాటపట్టింది.గత పాలకుల దుష్ట, స్వార్థ రాజకీయాలకు బలైన ప్రజా రాజధాని అమరావతి కూటమిప్రభుత్వ రాకతో ఊపిరి పీల్చుకొని, బతికి బంగారు బాటపట్టింది. శ్మశానమని, ఎడారని, కేవలం ఒక వర్గానికే పరిమితమని వైసీపీ ప్రభుత్వం అమరావతిపై చిమ్మిన విద్వేషం. నిర్మాణపనుల్లో చేసిన విధ్వంసం అంతా ఇంతాకాదు.వైసీపీ దొంగలు చివరకు నిర్మాణసామగ్రిని, రోడ్లను కూడా తవ్వేసి అమ్ముకునేంతలా దిగజారారు. చంద్రబాబు ప్రారంభించిన అమరావతి పనులు కొనసాగిస్తే, తనకు ఒరిగేదేమీ ఉండదనే సంకుచిత బుద్ధితో జగన్మోహన్ రెడ్డి మూడుముక్కలాట ఆడి, ప్రజల మధ్య ప్రాంతీయ విద్వేషాలు రేపి, పబ్బం గడుపుకునే ప్రయత్నం చేశాడు. చంద్రబాబు పిలుపుతో రాజధాని నిర్మాణానికి భూములిచ్చిన రైతుల్ని నిర్దాక్షణ్యంగా హింసించాడు. ఆడబిడ్డలనే కనికరం లేకుండా రాజధాని మహిళల మానాభి మానాల్ని మంటగలిపి, తన పేటీఎమ్ బ్యాచ్ తో సామాజిక మాధ్యమాల్లో వారిపై విషప్రచారం చేయించాడు. జగన్ దౌర్జన్యాలు, దాష్టీకాలు, దమనకాండను తట్టుకొని మొక్కవోని దీక్షతో 1631రోజుల పాటు రైతులు, మహిళలు చేసిన పోరాటం దేశానికే స్ఫూర్తిదాయకంగా నిలిచింది. నిద్రాహారాలు లేకుండా ఆనాడు రైతులు, మహిళలు చేసిన పోరాటం వల్లే, అమరావతి పున:నిర్మాణ వేడుకకు సిద్ధమైంది. ప్రధాని మోదీ సాక్షిగా జరిగే రాజధాని బహిరంగసభ అమరావతి రైతుల ఆనందభాష్పాలు, భావోద్వేగాలతో పులకించింది.అమరావతిని ఎడారి.. శ్మశానమన్నవారు సిగ్గుతో తలలు దించుకొని రాజధానిలో తిరగడాన్ని అందరూ చూస్తారు. రూ.49వేలకోట్ల రాజధాని నిర్మాణ పనులకు అమరావతి సభ వేదికగా నిలవడం నిజంగా ప్రజలు గర్వించాల్సిన క్షణం. అదే వేదిక పైనుంచి ప్రధాని మోదీ రాష్ట్రవ్యాప్తంగా వివిధ అభివృద్ధి పనుల ప్రారంభంతో పాటు, శ్రీకారం చుట్టడం ఆనందించాల్సిన విషయం. ఇప్పటికే కేంద్రం అమరావతి నిర్మాణానికి ప్రపంచబ్యాంక్, ఏడీబీలతో సంప్రదించి రూ.15వేలకోట్ల రుణం మంజూరు చేయించింది. హడ్కోద్వారా మరో రూ.11వేల కోట్లు అందేలా చేసింది. ఆ నిధులతో కూటమిప్రభుత్వం ముఖ్యమైన పనుల్ని పరుగులు పెట్టించనుంది. నేడు మోదీ ప్రారంభించే పనులతో పాటు, భవిష్యత్ లో జరగాల్సిన పనులన్నీ త్వరగా పూర్తై, కూటమిప్రభుత్వం అనుకున్నట్టుగా మూడేళ్లలో రాజధాని రూపురేఖలు ఒకకొలిక్కి రావాలన్నదే ప్రజలందరి ఆకాంక్ష. రాజధాని లేని రాష్ట్రమని ఎగతాళిచేసిన వారి నోళ్లు మూతపడేలా, ప్రతి ఆంధ్రుడు నా రాజధాని అమరావతి అని గర్వంగా చెప్పుకునేలా చంద్రబాబు ప్రభుత్వం అమరావతి నిర్మాణాన్ని పరుగులు పెట్టించనుంది. నవ్యాంధ్రకు తలమానికంగా, ప్రపంచ స్థాయి ఆవిష్కరణలు, అంకురాలకు నిలయంగా రాష్ట్ర యువత భవితను తీర్చిదిద్దే గొప్ప కేంద్రంగా అమరావతిని నిలపాలన్నదే కూటమిప్రభుత్వ సత్సంకల్పం. ప్రజల ఆదరాభిమానాలు, దేవుని అనుగ్రహంతో అనుకున్న విధంగా అమ రావతి నిర్మాణంపూర్తి కావాలి. ఆ ప్రాంతంలోనే అమరావతిని ఎడారని, శ్మశానమని, భ్రమరావతని పిచ్చిప్రేలాపనలు పేలిన వారు, సిగ్గుతో తలలు దించుకొని నడవడాన్ని ప్రజలందరూ చూడాలి." అని మాజీమంత్రి ప్రత్తిపాటి ఒక ప్రకటనలో పేర్కొన్నారు.

## నేడు వింజమూరు, పొదలకూరులో డయాలసిస్ కేంద్రాలను

# ప్రారంభించనున్న మంత్రి సత్యకుమార్ యాదవ్

**నెల్లూరు మే 02 సూర్య న్యూస్:** రాష్ట్ర వైద్యారోగ్యశాఖ మంత్రి సత్యకుమార్ యాదవ్ శనివారం జిల్లాలో పర్యటించనున్నారు. శనివారం ఉదయం కావలి నుంచి బయలుదేరి 9 గంటలకు మంత్రి వింజమూరు చేరుకుంటారు. వింజమూరు సామాజిక ఆరోగ్య కేంద్రంలో నూతనంగా ఏర్పాటుచేసిన డయాలసిస్ కేంద్రాన్ని ఉదయగిరి ఎమ్మెల్యే కాకర్ల సురేష్‌తో కలిసి మంత్రి ప్రారంభిస్తారు. వింజమూరు నుంచి ఉదయం 11.45 గంటలకు నెల్లూరు చేరుకుని జయభారత్ ఆసుపత్రిలో నూతన విభాగాల ప్రారంభ కార్యక్రమంలో మంత్రి పాల్గొంటారు. మధ్యాహ్నం 3 గంటలకు పొదలకూరు చేరుకుని సర్వేపల్లి ఎమ్మెల్యే సోమిరెడ్డి చంద్రమోహన్‌రెడ్డితో కలిసి పొదలకూరు సామాజిక ఆరోగ్య కేంద్రంలో డయాలసిస్ కేంద్రాన్ని మంత్రి ప్రారంభిస్తారు. అనంతరం పొదలకూరు మీదుగా తిరుపతి చేరుకుంటారు.

## కిశోరి వికాసం ద్వారా బాలికల...

# సర్వతో ముఖాభివృద్ధికి చర్యలు తీసుకోవాలి

**: జిల్లా కలెక్టర్ పి రంజిత్ బాషా**

**కర్నూలు మే 02సూర్య న్యూస్:** కిశోరి వికాసం ద్వారా బాలికల సర్వతో ముఖాభివృద్ధికి చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్ పి.రంజిత్ బాషా అధికారులను ఆదేశించారు.శుక్రవారం కలెక్టర్ క్యాంపు కార్యాలయంలో కిశోరి వికాసం-వేసవి శిక్షణ కార్యక్రమాల ప్రణాళిక (మే 2వ తారీకు నుండి జూన్ 10 వరకు )పోస్టర్ ను జిల్లా కలెక్టర్ ఆవిష్కరించారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ బాలికలకు ఎదురయ్యే సమస్యలపై అవగాహన కల్పించేందుకు ప్రభుత్వం 'కిశోరి వికాసం' పేరుతో ప్రత్యేక కార్యక్రమాన్ని రూపొందించిందని తెలిపారు.ఈ కార్యక్రమం ద్వారా విద్య, ఆరోగ్యం, నైపుణ్యం, ఎదుగుదల, పోటీతత్వం, వ్యక్తిగత శుభ్రత వంటి 12 అంశాలపై బాలికలకు అవగాహన కల్పించనున్నారని కలెక్టర్ తెలిపారు.. బాల్య వివాహాలు జరగకుండా కట్టు దిట్టమైన చర్యలు తీసుకోవాలని



ఆడపిల్లలు స్కూల్ డ్రాప్ అవుట్ లు కకుండా చర్యలు తీసుకోవాలని కలెక్టర్ సూచించారు..బాలల హక్కుల చట్టం పోస్కో గురించి పూర్తి అవగాహన కలిగించాలని కలెక్టర్ సూచించారు. ఐసీడీఎస్ తోపాటు డీఆర్డీఏ, మెప్మా, విద్య, వైద్య, పోలీసు శాఖలు, ఇంటర్ బోర్డు, ఎస్ఎస్ఏ, స్కిల్ డెవలప్మెంట్, గ్రామ, వార్డు సచివాలయ సిబ్బంది ఈ కార్యక్రమం విజయవంతమయ్యేలా చర్యలు తీసుకోవాలని కలెక్టర్ అధికారులను ఆదేశించారు.పోస్టర్ ఆవిష్కరణ కార్యక్రమంలో జిల్లా మహిళా శిశు సంక్షేమ అధికారి నిర్మల , డి ఎం హెచ్ ఓ శాంతి కళ, డిసిపిఓ శారద , లీగల్ ఆఫీసర్ శ్రీలక్ష్మి , సామాజిక కార్యకర్త నరసింహులు మరియు కౌన్సిలర్ నాగేశ్వరరావు లు పాల్గొన్నారు.

## టైలరింగ్ శిక్షణను సద్వినియోగం చేసుకొని

# ఉపాధి పొందండి

**: జిల్లా కలెక్టర్ రాజకుమారి గణియా**

**నంద్యాల మే 02సూర్య న్యూస్:** బీసీ కార్పొరేషన్ ద్వారా నిర్వహిస్తున్న టైలరింగ్ శిక్షణలను సద్వినియోగపరచుకొని ఉపాధి పొందాలని జిల్లా కలెక్టర్ జి రాజకుమారి అన్నారు. శు







క్రవారం జిల్లాలోని బీసీ కార్పొరేషన్ పరిధిలో నిర్వహించిన టైలరింగ్ శిక్షణ కేంద్రాన్ని కలెక్టర్ పరిశీలించారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ జి. రాజకుమారి శిక్షణా కేంద్రంలో శిక్షణ పొందుతున్న మహిళలతో మాట్లాడుతూ ప్రాథమిక టైలరింగ్ శిక్షణ పొందుతున్న మహిళలందరూ చక్కగా సద్వినియోగం చేసుకొని ఉపాధి పొందాలన్నారు. మహిళా సాధికారత కింద ప్రాథమిక టైలరింగ్ శిక్షణపై శిక్షణ ఇచ్చేందుకు బీసీ, ఈబీసీ, కమ్మ, రెడ్డి, ఆర్య వైశ్య, బ్రాహ్మణ, క్షత్రియ మరియు కాపు (బలిజ) మహిళలకు శిక్షణ ఇస్తున్నట్లు కలెక్టర్ తెలిపారు. ప్రతి అసెంబ్లీ నియోజకవర్గానికి 500 మంది లబ్ధిదారులకు శిక్షణ పూర్తి అయిన తర్వాత ప్రతి అభ్యర్థికి ఒక దర్జీ మోడల్ కుట్టుమిషన్ పంపిణీ చేస్తామన్నారు.జిల్లాలో 3441 మందికి శిక్షణ శిక్షణ ఇవ్వాలని ప్రభుత్వం లక్ష్యాన్ని నిర్దేశించిందన్నారు.ఈ నేపథ్యంలో 11,105 మంది బిసిలు, 96మంది కమ్మ, 691 మంది రెడ్డి , 871మంది కాపు (బలిజ), 344 మంది ఈబిసీలు , 308 మంది ఆర్య వైశ్య, 34 మంది బ్రాహ్మణ, ఒకరు క్ష్యత్రియ కులాలకు చెందిన వారు టైలరింగ్ శిక్షణ కొరకు ధరఖాస్తు చేసుకున్నారన్నారు. ఇప్పటి వరకు జిల్లాలో 25 టైలరింగ్ శిక్షణ సెంటర్ లు ప్రారంభమయ్యాయని కలెక్టర్ తెలిపారు. అన్ని కేంద్రాలలో మొత్తం 2827 మంది మహిళలు టైలరింగ్ శిక్షణ తరగతులకు హాజరవుతున్నారన్నారు. ఇందులో 2381మంది బిసిలు, 5మంది కమ్మ, 104 మంది రెడ్డి, 150 మంది కాపు (బలిజ), 122 మంది ఈబిసీలు, 58 మంది ఆర్య వైశ్య, 6మందిబ్రాహ్మణ, ఒకరు క్ష్యత్రియ కులాల వారు ఉన్నట్లు కలెక్టర్ తెలిపారు. శిక్షణ పొందిన మహిళలందరూ స్వయం ఉపాధితో జీవన ప్రమాణాలు పెంపొందించుకోవాలని కలెక్టర్ సూచించారు.

## నీట్ పరీక్షలను అత్యంత సమర్థవంతంగా

# నిర్వహించండి

**ఎలెక్ట్రానిక్ వస్తువులకు అనుమతి లేదు:జిల్లా కలెక్టర్ రాజకుమారి గణియా**

**నంద్యాల మే 02 సూర్య న్యూస్:** దేశ వ్యాప్తంగా నిర్వహించే నీట్ పరీక్షలను అత్యంత సమర్థవంతంగా నిర్వహించేందుకు అన్ని రకాల ముందస్తు జాగ్రత్త చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్ జి.రాజకుమారి చీఫ్ సూపరింటెండెంట్లను ఆదేశించారు. శుక్రవారం నంద్యాల



పట్టణంలోని ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో నేషనల్ ఎలిజిబిలిటీ కమ్ ఎంట్రన్స్ టెస్టు (నీట్) పరీక్ష నిర్వహణపై చీఫ్ సూపరింటెండెంట్ల శిక్షణ కార్యక్రమంలో కలెక్టర్ పాల్గొన్నారు. సమావేశంలో నీట్ పరీక్షల సిటీ కోఆర్డినేటర్ సత్యనారాయణ తదితరులు పాల్గొన్నారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ జి.రాజకుమారి మాట్లాడుతూ దేశ వ్యాప్తంగా ఈ నెల 4వ తేదీన నిర్వహించే నేషనల్ ఎలిజిబిలిటీ కమ్ ఎంట్రన్స్ టెస్టు (నీట్) పరీక్షలు జిల్లాలో ప్రథమంగా నిర్వహిస్తున్న నేపథ్యంలో ఎలాంటి తప్పిదాలకు అవకాశం ఇవ్వకుండా పటిష్ట ఏర్పాట్లు చేసుకోవాలని పరీక్షా కేంద్రాల సూపరింటెండెంట్ లను ఆదేశించారు. జిల్లాలో మొత్తం నాలుగు పరీక్షా కేంద్రాలైన ప్రభుత్వ డిగ్రీ కళాశాల, బస్టాండ్ సమీపంలో ఉన్న గవర్నమెంట్ హై స్కూల్, టేక్కే జూనియర్ కళాశాల, ప్రభుత్వ పాలిటెక్నిక్ కళాశాల తదితర కళాశాలలో 1172 మంది విద్యార్థులు నీట్ పరీక్షలకు హాజరవుతున్నట్లు కలెక్టర్ తెలిపారు. పరీక్షకు వచ్చే విద్యార్థులు అడ్మిట్ కార్డు, ఆధార్, పాన్, ఓటర్ ఐడి, డ్రైవింగ్ లైసెన్స్ తదితర గుర్తింపు కార్డులతో పాటు పోస్ట్ కార్డ్ సైజ్ ఫోటో తప్పనిసరిగా వెంట తెచ్చుకోవాలన్నారు. మ.2.గం.ల నుంచి సా.5.గం.ల వరకు ఆఫ్ లైన్ విధానంలో పరీక్ష జరగనున్నందున ఉ.11 గం.ల నుంచి విద్యార్థులను పరీక్షా కేంద్రాల్లోకి అనుమతిస్తారన్నారు. మ.1.30.గం.ల తరువాత విద్యార్థులను పరీక్ష కేంద్రంలోకి అనుమతి లేదన్నారు. దివ్యాంగ విద్యార్థులకు ప్రతి పరీక్షా కేంద్రంలో 2 వీల్ చైర్లను ఏర్పాటు చేయాలన్నారు. పరీక్షా కేంద్రాల పరిధిలో ఏ ఒక్క చిన్న సంఘటన కూడా జరగకుండా పరీక్షలు సజావుగా నిర్వహించాలని కలెక్టర్ పోలీసు అధికారులను ఆదేశించారు. కస్టోడియన్ బ్యాంకుకు వచ్చిన పరీక్ష పేపర్లను పోలీసు సహకారంతో తీసుకురావాలని కలెక్టర్ సూచించారు. పట్టణంలో అభ్యర్థులకు ట్రాఫిక్ వల్ల ఎలాంటి అసౌకర్యం కలగకుండా తగిన చర్యలు తీసుకోవాల్సిందిగా కలెక్టర్ ఆదేశించారు. పరీక్ష కేంద్రాల సమీపంలో జిరాక్స్ షాపులు మూసి ఉంచాలన్నారు. పరీక్ష కేంద్రాల్లో విద్యుత్ అంతరాయం లేకుండా చూసుకోవాలని విద్యుత్ శాఖ అధికారులను ఆదేశిండం జరిగిందన్నారు. అన్ని పరీక్షా కేంద్రాల్లో వైద్య శిబిరాలను కూడా నిర్వహిస్తున్నట్లు కలెక్టర్ తెలిపారు. పరీక్షా కేంద్రాల్లో చల్లటి తాగునీరు, తగిన వెలుతురు ఉండేలా చూసుకోవాలన్నారు. నీట్ పరీక్షల నియమ నిబంధనలను తప్పక పాటించాలని కలెక్టర్ చీఫ్ సూపరింటెండెంట్లను ఆదేశించారు. సెల్ ఫోన్లు, ఇతర ఎలక్ట్రానిక్ పరికరాలను పరీక్షా కేంద్రాల్లోకి అనుమతి లేదని కలెక్టర్ తెలిపారు. విద్యార్థులు అత్యంత ఒత్తిడితో నీట్ పరీక్షలు రాస్తున్న నేపథ్యంలో ఇన్విజిలేటర్లు విద్యార్థుల పట్ల సానుకూలతతో వ్యవహరించాలని కలెక్టర్ సూచించారు. అనంతరం నీట్ పరీక్షలపై పాటించాల్సిన నియమ నిబంధనల పై జిల్లా కో-ఆర్డినేటర్ సత్యనారాయణ పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ద్వారా చీఫ్ సూపరింటెండెంట్లకు వివరించారు.

# గవర్నమెంట్ జీతం.. ప్రైవేటు వైద్యం..!

### మిర్యాలగూడలో స్టార్ పిల్లల ప్రైవేట్ వైద్యశాల నిర్వాహకం..?...వైద్యశాలలో చికిత్స అందిస్తూ చిన్నారి మృతి

### వేలలో జీతం పేదలకు అందని వైద్యం...డాక్టర్ బండారు రవికుమార్ పై అధికారుల చర్యలేవి..?

**మిర్యాలగూడ మే 02 సూర్య న్యూస్ :** మిర్యాలగూడ పట్టణంలోని డాక్టర్స్ కాలనీలో స్టార్ హాస్పిటల్ నిర్లక్ష్యం వలన



ఒక నిండు ప్రాణం బలైపోయింది. సూర్యాపేట జిల్లా, గరిడేపల్లి మండల పరిధిలోని గారెకుంటా తండా గ్రామంకు చెందిన బానోతు శంకర్,ధరణిల 7నెలల బాబు అనారోగ్యంతో ఉండటంతో రెండు రోజుల క్రితం మిర్యాలగూడ పట్టణంలోని స్టార్ పిల్లల హాస్పిటల్ బండారు కుమారు దగ్గరకు తీసుకురాగా వైద్య సేవ నిర్వహించారు. డాక్టర్ కాలయాపన చేస్తూ చిన్నారి మృతికి కారకుడు అయ్యాడు.డాక్టరు రాకుండా బయటనే తిరుగుతూ





కుమారుడిని పట్టించుకోలేదంటూ బంధువులు స్టార్ హాస్పిటల్ ముందు ధర్నా దిగి ఆందోళన చేపట్టారు. లేక లేక పుట్టిన కుమారుడు కండ్ల ముందే చనిపోవడంతో తీవ్ర విషాదంలో కుటుంబ సభ్యులు రోదించారు.డాక్టర్ బండారు రవికుమార్ ఏరియా హాస్పిటల్ లో డాక్టర్.. అయినా ప్రవేట్ స్టార్ హాస్పిటల్ నిర్వహిస్తున్నాడు. గురువారం రోజున ఏరియా హాస్పిటల్ ని సబ్ కలెక్టర్ అమిత్ నారాయణ ఆకస్మిక తనిఖీ చేశాడు. సబ్ కలెక్టర్ ఉన్నంత సేపు ఉండి కలెక్టర్ వెళ్ళగానే





తిరిగి ప్రైవేట్ హాస్పిటల్ కి వెళ్ళాడని సమాచారం.ఇతను పై అధికారుల చర్యలు ఏవి? మూడు పూలు,ఆరు కాయల లాగా కాలయాపన చేస్తూ జీవనం కొనసాగిస్తున్నాడు. ఇప్పటికైనా ఉన్నత స్థాయి అధికారులు చర్యలను తీసుకొని ఇటువంటి హాస్పిటల్ పై కఠిన చర్యలు తీసుకొని లైసెన్స్ లు రద్దు చేయాలని ప్రజలు కోరుతున్నారు.

## అమరావతి పున:ప్రారంభ వేడుకకు వెళ్లే

# బస్సుల్ని ప్రారంభించిన ప్రత్తిపాటి

**సభకు వెళ్లే ప్రజలకు ఇబ్బందిలేకుండా అన్ని ఏర్పాట్లు చేయాలని నిర్వాహకులకు సూచించిన ప్రత్తిపాటి**


**ఏపీ స్టేట్ బ్యూరో మే 02సూర్య న్యూస్:** రాజధానిలో నేడు అంగరంగ వైభవంగా జరగనున్న అమరావతి పున: నిర్మాణ పనులు ప్రారంభ వేడుకకు ప్రజల్ని తీసుకెళుతున్న



బస్సుల్ని మాజీమంత్రి, శాసనసభ్యులు ప్రత్తిపాటి పుల్లారావు జెండా ఊపి ప్రారంభించారు. పట్టణంలోని ప్రధాన కూడళ్ల నుంచి సభకు బయలుదేరిన బస్సుల్ని ప్రారంభించిన ప్రత్తిపాటి, సభకు వెళ్లేవారికి ఇబ్బంది లేకుండా బస్సుల్లో చేసిన ఏర్పాట్లను పరిశీలించి, సంతృప్తి వ్యక్తంచేశారు. అమరావతి వెళ్లే ప్రజలకు ఇబ్బందులు లేకుండా ఆహారం, తాగునీరు అందించాలని, మార్గమధ్యంలో బాగా నీడ ఉన్న చోట బస్సులు ఆపి విశ్రాంతి తీసుకోవాలని నిర్వాహకులకు సూచించారు. బస్సుల్లో వైద్యసిబ్బందిని అందుబాటులో ఉంచాలని, రాజధాని సభను విజయవంతం చేసి, సంతోషంగా తిరిగి రావాలని ఆయన ఆకాంక్షించారు. కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ పతి శ్రీహరి, సిఐ రమేష్, టీడీపీ నాయకులు షేక్ టీడీపీ కరీముల్లా, పఠాన్ సమాధ్ ఖాన్, గంగా శ్రీనివాసరావు, మద్దుమాల రవి, గట్టినేని రమేష్, తుబాటి శ్రీహరి, వెంకటేశ్వరరావు, నాయకులు , కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# స్వామి అమ్మవార్ల ఊయల సేవ

**శ్రీశైలం (దేవస్థానం), మే 02సూర్య న్యూస్:** లోకకల్యాణం కోసం దేవస్థానం గురువారం సాయంత్రం శ్రీస్వామిఅమ్మవార్లకు ఊయల సేవను నిర్వహించనున్నది. ప్రతి శుక్రవారం



రోజు మరియు పౌర్ణమి, మూలానక్షత్రం రోజులలో ఈ ఊయలసేవ జరిపించ బడుతోంది. ఈ కార్యక్రమంలో భాగంగా ముందుగా లోకకల్యాణాన్ని కాంక్షిస్తూ అర్చకస్వాములు సేవా సంకల్పాన్ని పఠిస్తారు. తరువాత కార్యక్రమం నిర్విఘ్నంగా జరగాలని మహాగణపతిపూజ జరిపించబడుతుంది. అనంతరం ఊయలలో వేంచేబు చేయించిన శ్రీస్వామిఅమ్మవార్లకు శాస్త్రోక్తంగా షోడశోపచార పూజ జరిపించబడుతుంది. తరువాత చివరగా ఊయలసేవ నిర్వహించబడుతుంది. ఊయల సేవను పురస్కరించుకుని శ్రీస్వామిఅమ్మవార్లకు విశేషంగా పుష్పాలంకరణ, పుష్పార్చనలు జరిపించబడుతాయి. పుష్పాలంకరణకు గాను పలుపుష్పాలు వినియోగించడం జరుగుతుంది.

## శ్రీశైల దేవస్థానంలో సాంస్కృతిక కార్యక్రమాలు

**శ్రీశైలం(దేవస్థానం)మే 02సూర్య న్యూస్:** దేవస్థానము నిర్వహిస్తున్న ధర్మపథంలో భాగంగా (నిత్యకళారాధన కార్యక్రమంలో భాగంగా) ఈ రోజు గురువారం కె. లక్ష్మీశ్వేత




మరియు వారి బృందం, మార్కాపురం, ప్రకాశం జిల్లా వారిచే సంప్రదాయ నృత్య ప్రదర్శన కార్యక్రమం ఏర్పాటు చేయబడింది. ఆలయ దక్షిణ మాడవీధిలోని నిత్యకళారాధన వేదిక వద్ద ఈ రోజు సాయంకాలం నుండి ఈ సంప్రదాయ నృత్య కార్యక్రమం ఏర్పాటు చేయబడింది. ఈ కార్యక్రమములో గణపతి ప్రార్ధన, మూషికవాహన, శివతాండవం, శివాష్టకం, బిల్వాష్టకం, లింగాష్టకం, శంకర శశిధర, బాలాత్రిపుర సుందరి తదితర అష్టకాలకు, గీతాలకు మేధ, మోక్షశ్రీ, కీర్తి, కార్తిక, భవిష్య తదితరులు నృత్యప్రదర్శన చేయనున్నారు. కాగా ఈ నిత్య కళారాధనలో ప్రతిరోజూ హరికథ, బుర్రకథ, సంప్రదాయ నృత్యం, వాయిద్య సంగీతం, భక్తిరంజని లాంటి కార్యక్రమాలు ఏర్పాటు చేయబడుతున్నాయి. శ్రీస్వామిఅమ్మవార్లకు ఆయా కైంకర్యాలన్నీ పరిపూర్ణంగా జరగాలని మరియు ప్రాచీన సంప్రదాయ కళల పరిరక్షణలో భాగంగా నిర్వహించబడుతున్నాయి.

## నేడు పెంచలకోనకు మంత్రి

# ఆనం రామనారాయణరెడ్డి

**బ్రహ్మోత్సవ ఏర్పాట్లపై అధికారులతో సమీక్షించనున్న మంత్రి**

**నెల్లూరు మే 02 సూర్య న్యూస్:** పెంచలకోన శ్రీ పెనుశిల లక్ష్మీనరసింహాస్వామి వారి బ్రహ్మోత్సవాలకు సంబంధించి సమన్వయ కమిటీ సమావేశానికి రాష్ట్ర దేవాదాయశాఖ మంత్రి ఆనం రామనారాయణరెడ్డి హాజరుకానున్నారు. శనివారం ఉదయం10.30 గంటలకు పెంచలకోన ఆలయానికి చేరుకోనున్న మంత్రి బ్రహ్మోత్సవాలకు సంబంధించి చేపట్టాల్సిన దర్శన ఏర్పాట్లపై వెంకటగిరి ఎమ్మెల్యే కురుగొండ్ల రామకృష్ణతో కలిసి అధికారులతో సమీక్షించనున్నారు. ఆదివారం ఉదయం బద్వేలుకు చేరుకుని శ్రీ మద్విరాట్ పోతులూరి వీరబ్రహ్మేంద్రస్వామి మఠాన్ని మంత్రి ఆనం సందర్శించి, ఆలయంలో అభివృద్ధి పనులను ప్రారంభిస్తారు. అధికారులతో సమీక్షా సమావేశం నిర్వహిస్తారు. అనంతరం మధ్యాహ్నం 4 గంటలకు వరికుంటపాడు మండలం పెద్దిరెడ్డిపల్లిలో శ్రీ అంకమ్మ తల్లి ఆలయాన్ని ఉదయగిరి ఎమ్మెల్యే కాకర్ల సురేష్‌తో కలిసి మంత్రి సందర్శిస్తారు. అనంతరం సాయంత్రం 5.30 గంటలకు ఏఎస్‌పేట మండలం హసనాపురంలో పెట్రోలు బంకును మంత్రి ప్రారంభిస్తారు.

# కోడెల అభివృద్ధి ఫలితాలు నేటికీ ప్రజలు అనుభవిస్తున్నారు : మాజీమంత్రి ప్రత్తిపాటి

**శివప్రసాదరావు జయంతి సందర్భంగా జరిగిన విగ్రహావిష్కరణలో ప్రత్తిపాటి**

**చిలకలూరిపేట మే 02సూర్య న్యూస్:** పల్నాడు పులిగా ప్రజల హృదయాల్లో నిలిచిన గొప్ప వ్యక్తి కోడెల శివప్రసాదరావు అని, తెలుగుదేశం పార్టీలో, ప్రభుత్వంలో అనేక పదవులు చేపట్టి, ఉమ్మడి రాష్ట్రంలో తనకంటూ ప్రత్యేకముద్ర వేసుకున్న గొప్ప వ్యక్తి కోడెల అని మాజీమంత్రి, శాసనసభ్యులు ప్రత్తిపాటి పుల్లారావు చెప్పారు. కోడెల వంటి మహానాయకుడి జయంతిని పురస్కరించుకొని, ఆయన రాష్ట్రానికి, పల్నాడు ప్రాంతానికి చేసిన సేవల్ని తెలుగుప్రజలు మననం చేసుకుంటారని, చరిత్ర ఉన్నంత కాలం కోడెల వారి హృదయాల్లో నిలిచేఉంటారని ప్రత్తిపాటి చెప్పారు. కోడెల శివప్రసాదరావు జయంతిని పురస్కరించుకొని నరసరావుపేట లోని ఏరియా ఆసుపత్రి ఆవరణలో ఏర్పాటుచేసిన ఆయన విగ్రహాన్ని మంత్రి గొట్టిపాటి రవికుమార్, ఎంపీ కృష్ణదేవరాయలుతో కలిసి ప్రత్తిపాటి ఆవిష్కరించారు. అమరావతి పున:నిర్మాణం రోజున మహానాయకుడి విగ్రహాన్ని ఆవిష్కరించడం ఎంతో సంతోషించాల్సిన అంశమని, ఈ



మధుర క్షణాలు టీడీపీ శ్రేణులు గుర్తుంచుకోవాలని ప్రత్తిపాటి సూచించారు. పల్నాడు జిల్లా అభివృద్ధిలో కోడెల చెరగని ముద్రవేశారని, కోటప్పకొండ పుణ్యక్షేత్రాన్ని ప్రముఖ ఆధ్యాత్మిక కేంద్రంగా తీర్చిదిద్దిన ఘనత ఆయనకే దక్కుతుందని ప్రత్తిపాటి కొనియాడారు. కోడెల ప్రాతినిధ్యం వహించిన నరసరావుపేట, సత్తెనపల్లి నియోజకవర్గాల్లో ఆయన చేసిన అభివృద్ధి ఫలితాలను నేటికీ ప్రజలు అనుభవిస్తున్నారని ప్రత్తిపాటి తెలిపారు. కార్యక్రమంలో ఎమ్మెల్యే చదలవాడ అరవింద్ బాబు, మాజీ ఎమ్మెల్యే కొమ్మాలపాటి శ్రీధర్, కోడెల శివరాం, గోనుగుంట్ల కోటేశ్వరరావు, టీడీపీ నాయకులు షేక్ టీడీపీ కరీముల్లా, గంగా శ్రీనివాసరావు, గట్టినేని రమేష్, వెంకటేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

## కుక్కల దాడిలో చనిపోయిన చిన్నారి కుటుంబానికి

# 25 లక్షల ఎక్స్ గ్రేషియా ఇవ్వాలి

**భార్గవ్ సిపిఐ మండల కార్యదర్శి డిమాండ్**



**బేతంచెర్ల మే 02సూర్య న్యూస్:** మున్సిపాలిటీ పరిధిలోని హనుమాన్ నగర్ కాలనీకి చెందిన తల్లి సయ్యద్ ఆశాబీ తండ్రి సయ్యద్ హుస్సేన్ బాషా ల కుమారుడు సయ్యద్ మొహిద్దీన్ నాలుగు సంవత్సరాల వయసు గల అబ్బాయి. కుక్కల దారిలో మరణించడం చాలా బాధాకరమైన విషయం చిన్నారి మృతికి సిపిఐ గా దిగ్భ్రాంతిని వ్యక్తం చేస్తూ కుటుంబానికి ప్రగాఢ సానుభూతి ప్రకటిస్తూ తక్షణమే ప్రభుత్వ అధికార యంత్రాంగం స్పందించి బాలుని మృతికి కారణమైన వారిపై కఠిన చర్యలు తీసుకొని కుటుంబానికి 25 లక్షలు ఎక్స్ గ్రేషియా ఇవ్వాలని డిమాండ్ చేశారు లేని పక్షంలో కుటుంబం తో కలిసి ఆందోళన నిర్వహిస్తామని హెచ్చరించారు.

## కాంగ్రెస్ నేత హత్య కేసులో

# ముగ్గురు అరెస్టు

**మరో 7 గురిని త్వరలో పట్టుకుంటమని వెల్లడి**

**ఆలూరు మే 02సూర్య న్యూస్:** ఆలూరు కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ చిప్పగిరి లక్ష్మీనారాయణ హత్య కేసులో ముగ్గురిని అరెస్ట్ చేసినట్లు అడిషనల్ ఎస్పీ హుసేన్ పేరా తెలికారు. ఈ నెల 27 నా గుంతకల్ సమీపం లో టిప్పర్ తో ఢీకొట్టి ఆపై వేట కొడవళ్ళతో నరికి హత్య చేసిన కేసులో పోలీసులు లోతుగా విచారణ జరిపారు. జిల్లా ఎస్పీ విక్రాంత్ పాటిల్ ఆదేశాల



మేరకు జిల్లా అడిషనల్ ఎస్పీ హుస్సేన్ పీరా నేతృత్వంలో ఆలూరు సీఐ రవి శంకర్ రెడ్డి ఆద్వర్యం లో ప్రత్యేక బృందాలను ఏర్పాటు చేశారు. ఈ హత్య కేసులో గుంతకల్ కు చెందిన రాజేష్,బే ఫర్ గోసియా,కత్రిమాల సౌభాగ్య లను శుక్రవారం అరెస్ట్ చేశారు.. ఈ హత్య కేసులో మిగిలిన ముద్దాయిలు కె. పెద్దన్న,బోయ మేకల శ్రీనివాసులు, బోయ గోవింద్,బోయ రాము, వడ్డే నవీన్, ధర్మ,మనోహర్ లను కూడా త్వరలో పట్టుకుంటామని అడిషనల్ ఎస్పీ విలేకరుల సమావేశంలో వెల్లడించారు. బాధితులు ముందుగా ఇచ్చిన ఫిర్యాదు మేరకు ఎఫ్ ఐ ఆర్ నమోదు చేసిన వైకుంఠం శివప్రసాద్, వైకుంఠం మల్లికార్జున చౌదరి, చికెన్ రామాంజనేయులు , అరికేర మల్లేష్ ల ప్రమేయం ఉన్నట్లు వచ్చిన ఆరోపణల పై ఎటువంటి ఆధారాలు ఇప్పటివరకు లభించలేదన్నారు. ఈ హత్య కేసును లోతైన దర్యాప్తు చేసి ఇందులో ఇంకా ఎవరి పాత్ర ఉందో విచారణ చేపట్టి అందులో ఎవరు ఉన్న ఖచ్చితంగా శిక్ష పడేలా చర్యలు తీసుకుంటామని ఆయన తెలిపారు. సమావేశం లో పత్తికొండ డీఎస్పీ వెంకట రామయ్య, సిఐ రవి శంకర్ రెడ్డి,ఆలూరు,హొలగుంద,చిప్పగిరి ఎస్ ఐ లు మహబూబ్ భాష, దిలీప్ కుమార్,ఏపీ.శ్రీవాసులు ఉన్నారు.

# అంకాళమ్మ వారికి విశేష పూజలు

**శ్రీశైలం (దేవస్థానం), మే 02సూర్య న్యూస్:** లోక కల్యాణం కోసం శ్రీశైలక్షేత్ర గ్రామదేవత అయిన శ్రీ అంకాళమ్మవారికి శుక్రవారం ఉదయం అభిషేకం, విశేష పూజలను నిర్వహించడం జరిగింది. ప్రతి శుక్రవారం రోజున శ్రీఅంకాళమ్మ వారికి దేవస్థానం సేవగా (సర్కారిసేవగా) ఈ విశేషపూజ జరిపించబడుతోంది. ఇందులో భాగంగా శ్రీ అంకాళమ్మవారికి అభిషేకం, విశేషఅర్చనలు, పుష్పాలంకరణ, కుంకుమార్చనలు జరిపించబడ్డాయి. కాగా శ్రీశైల క్షేత్రానికి గ్రామదేవతగా చెప్పబడుతున్న అంకాళమ్మ ఆలయం, ప్రధాన ఆలయానికి ఎదురుగాగల రహదారికి చివరలో కుడివైపున ఉత్తరముఖంగా ఉంది. ప్రకృతి శక్తుల యొక్క కళలే గ్రామ దేవతలని దేవీభాగవతంలో చెప్పబడింది. కాగా ఈ ప్రకృతి అంతా ఆదిపరాశక్తి స్వరూపమేనని మన ఆర్షవాఙ్మయం చెబుతోంది. చతుర్భుజాలను కలిగిన ఈ దేవి నాలుగు చేతులలో కుడివైపున క్రింది నుండి పైకి వరుసగా కత్తి,సర్పంలో చుట్టబడిన ఢమరుకం ఉండగా, ఎడమవైపున పానపాత్ర, త్రిశూలం ఉన్నాయి. కిరీట ముకుటం గల ఈ దేవి వస్త్రాలంకురాలై కర్ణాభరణాలను, కంఠాభరణాలను కలిగి ఉంటుంది. కాగా కార్యక్రమం నిర్విఘ్నంగా జరిగేందుకు ముందుగా మహాగణపతిపూజ జరిపించబడింది. ఆ తరువాత లోకకల్యాణాన్ని కాంక్షిస్తూ అర్చకస్వాములు సంకల్పాన్ని పఠించారు. అనంతరం పంచామృతాభిషేకం, హరిద్రోదకం, కుంకుమోదకం, గంధోదకం, పుష్పోదకం, విశేషఅభిషేకం అర్చన ను నిర్వహించబడ్డాయి.

# ఘోర రోడ్డు ప్రమాదం

**నలుగురు మృతి**

**ఆత్మకూరు మే 02 సూర్య న్యూస్** మండలం లో బైర్లూటి సమీపంలో సిద్దాపురం చెరువు వద్ద కర్నూలు, గుంటూరు ప్రధాన జాతీయ రహదారిపై ఘోర రోడ్డు ప్రమాదం జరిగింది. ఈ ఘటనలో నలుగురు మృతి చెందిన పలువురికి గాయాలయ్యాయి. కర్నూలు జిల్లా ఆదోని పట్టణానికి చెందిన సుమారు 20 మంది బొలెరో వాహనంలో శ్రీశైలం దైవదర్శనానికి వెళ్లి తిరిగి వస్తుండగా ప్రమాదం చోటుచేసుకుంది. శ్రీశైలం నుంచి నుంచి కర్నూలు వైపు వస్తున్న బొలెరా వాహనం అదుపుతప్పి బోల్తా పడడంతో అక్కడికక్కడే నలుగురు మృతి చెందారు. ముగ్గురు మహిళలు ఒక పురుషుడు మృతిచెందగా సుమారు 16 మందికి తీవ్ర గాయాలయ్యాయి. మృతి చెందిన వారు చంద్రమ్మ (31), శశికళ (40), గిడ్డయ్య (42), లక్ష్మి ( 28) క్షతగాత్రులను ఆత్మకూరు ప్రభుత్వ ఆసుపత్రికి తరలించి వైద్య చికిత్సలు అందిస్తున్నారు. పోలీసులు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నారు. వర్షం కారణంగా బొలెరో వాహనం స్కిడ్ అయ్యి బోల్తా పడినట్లు బాధితులు తెలిపారు.











# రుద్రమూర్తికి విశేష పూజలు

**శ్రీశైలం(దేవస్థానం), మే 02సూర్య న్యూస్:** లోకకల్యాణం కోసం ఆలయ ఈశాన్య భాగంలో గల రుద్రవనములోని (రుద్రపార్కులోని) రుద్రమూర్తికి ఈ శుక్రవారం శాస్త్రోక్తంగా పూజాదికాలు జరిపించబడ్డాయి. ఈ రుద్రమూర్తి విగ్రహాన్ని గతంలో వైశాఖ మాసములో నెలకొల్పడం జరిగింది. ఈ కారణంగా ప్రతి సంవత్సరం వైశాఖ మాసములో ఆరుద్రా నక్షత్రం రోజున ఈ రుద్రమూర్తికి ప్రత్యేక పూజాదికాలు జరిపించబడుతున్నాయి. కాగా ఈ రోజు ఉదయం జరిగిన పూజాదికాలలో ముందుగా లోక సంక్షేమాన్ని కాంక్షిస్తూ అర్చకస్వాములు సంకల్పాన్ని పఠించారు. ఈ సంకల్పంలో దేశం సుభిక్షంగా ఉండాలని, సకాలంలో తగినంత వర్షాలు కురిసి పంటలు బాగా పండాలని, ప్రకృతి వైపరీత్యాలు నివారించబడాలని, దేశంలో సుఖశాంతులు విలసిల్లాలని, అకాల మరణాలు సంభవించకుండా ఉండాలని, జనులందరికీ సుఖసంతోషాలు కలగాలని పేర్కొనబడింది. తరువాత రుద్ర మూర్తికి అభిషేకం నిర్వహించబడింది. అర్చకులు రుద్రమంత్రాలను పఠిస్తుండగా శాస్త్రోక్తంగా పంచామృతాలతోనూ, గంధోదకం, భస్మోదకం, పుష్పోదకం, బిల్వోదకం, సుగంధోదకా



లతోనూ,ఆ తరువాత జలంతోనూ ఈ అభిషేకం నిర్వర్తించ బడింది. అనంతరం రుద్రదేవునికి బిల్వార్చనను జరిపి పుష్పార్చన చేయబడింది. ఈ పుష్పార్చనలో వివిధ రకాల పుష్పాలు వినియోగించబడ్డాయి. రుద్రదేవుని చల్లని చూపులు ఎల్లప్పుడు కృష్ణానదిపై ప్రసరించడం వలన కృష్ణానదిలో నీరు సమృద్ధిగా ఉండి, పంటలు బాగా పండుతాయని, అదే విధంగా శ్రీశైలం ఆనకట్ట ఎల్లప్పుడూ పరిరక్షించబడుతూ ఉంటుందని పలువురు ఆధ్యాత్మికవేత్తలు సూచించడంతో



ఆలయ ఈశాన్యభాగంలో కృష్ణానదికి అభిముఖంగా (రుద్రుని దృష్టి కృష్ణానదిపై పడే విధంగా) ఈ రుద్రుని విగ్రహాన్ని దేవస్థానం నెలకొల్పింది. ఈ కార్యక్రమములో డిప్యూటీ కార్యనిర్వహణాధికారి ఆర్. రమణమ్మ, సహాయ కమీషనర్ ఇ. చంద్రశేఖరరెడ్డి, ఎగ్జిక్యూటీవ్ ఇంజనీరు ఎం. నరసింహారెడ్డి, అర్చకులు, సంబంధిత సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.